కృష్ణా, గోదావరిక్రింద పంట బాగా పండించే అవకాశం మనదగ్గర ఉందికాబట్టి, ఆంధ్రప్రాంతంలో అందుకు ఎక్కువ అవకాశాలు కల్పించాలని చెప్పారు. అప్పుడు పోచంపాడు అనే పేరుతో ప్రాజెక్టులేదు. కృష్ణాపూర్ డామ్ అనే పేరుతో ఉన్నది. ఈ కృష్ణాపూర్ ప్రాజెక్టుకు సర్వే జరిగి ఎస్టిమేట్సుకూడ తయారైనవి. దానికిగాను గోదావరి నీరు 227 టి. ఎం. సి. ఫీట్ వరకు వినియోగించవచ్చునని వ్రాశారు. కాని ఇప్పుడు ఆ ప్రాజెక్టుక్రింద 57 టి. ఎం. సి. ఫీట్ నీరు కావాలని అన్నా, ఇవ్వమని అనటం చాలా అన్యాయము. అప్పుడు ఆ ప్రాజెక్టుక్రింద 19 లక్షల 33 వేల ఎకరాల భూమి పాగవుతుందని అంచనా వేశారు. ఇప్పుడు పోచంపాడు ప్రాజెక్టుక్రింద 8 లక్షల ఎకరాల భూమి సాగుకావటానికికూడ కాంక్షన్ ఇవ్వము అంటున్నారు. జాగ్రఫికల్‌గాకాని, ఎకానమికల్‌గాకాని 1951 ఎగ్రిమెంట్ మార్చవలసిన అవసరం రాలేదు. భూసారాస్త్రాలు ఏర్పడిన ఫలితంగా ఏవైనా ఎడ్‌జస్టుమెంట్సు కొద్దిగా చేసుకొనవచ్చును. అంతేగాని 1951 ఎగ్రిమెంటును పూర్తిగా మార్చవలసిన అవసరంలేదు. ఈ రివర్ వాటర్ డిస్‌ప్యూటును పాలిటిక్స్ ఆఫ్ పైరసీక్రింద తీసుకురాకుండా—లొందరగా సెటిల్ చేయాలని కోరుతున్నాను. అప్పర్ సీలేరు ప్రాజెక్టు విషయంలో మనం చేసుకొన్న ఒప్పందం నష్టదాయకంగా ఉందని కొందరు పరిషత్తు సభ్యులు చెప్పారు. ఇప్పటికే మనం పవర్ షార్టేజ్‌తో ఎన్నో అవస్థలపాలౌతున్నాం. ఏదో

విధంగా సంధి కుదుర్చుకొని మనం ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి పెంచు చేసుకోకపోతే లాభంలేదనే ఉద్దేశ్యంతో ఆ నాడు మనం ఒరిస్సావారితో సంధి కుదుర్చుకొన్నాము. ఆనాడు మనం కుదుర్చుకొన్న సంధి బాగున్నదని అన్నిపార్టీలవారు, అన్ని పత్రికలు కూడ అంగీకరించటం జరిగింది. అక్కడ మనకు పవర్ ఉత్పత్తి అవుతుంది. కేంద్ర ప్రభుత్వం 1951 ఎగ్రిమెంటును భాషారాష్ట్రాల మూలముగా వచ్చిన ఆ బోర్డరు ఎడ్‌జస్టుమెంట్స్ తప్ప, వేరేవిధంగా మార్చకూడదు. కేంద్రప్రభుత్వం మన 1951 ఎగ్రిమెంటును (బార్డర్ ఎడ్‌జస్టుమెంట్సు తప్ప) వేరేవిధంగా మార్చి మన ప్రాజెక్టులను కుంటుపరచేవిధంగా నిర్ణయిస్తే మన లెజిస్లేటర్సు అందరూ రిజైన్ చేస్తే బాగుంటుందని ప్రభుత్వదృష్టికి తీసుకువస్తూ సెలవు తీసుకొంటున్నాను.

* శ్రీ డి. మురళీధర రెడ్డి (ఆలంపూర్) : అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రకృతిసిద్ధంగా చిన్ననీటివనరులు, వాగులు, వంకలు చాలా ఉన్నవి. ఉదాహరణకు పాలనగర్, గొల్లపల్లి, ఆదోనిపల్లెవాగు, ఉప్పుసెట్టివాగు, మంతన్‌గొడువాగు, గండాపూర్ వాగు మొదలైనవి అక్కడ ఉన్నవి. వాటి నీరు మనం వినియోగించుకోలేకుండా ఉన్నాము. ఆ జిల్లాలో చాలావరకు ఇసుక మరియు చెల్కాభూములు ఉన్నవి. ఆ భూములలో మెట్టపంటలు పండించటం లాభసాటికాదు. అందువల్ల రైతులయొక్క ఆర్థిక పరిస్థితి చాలా వెనుకబడిఉంది. ఇసక మరియు చలక భూములు మాగాణిసేద్యానికి చాల అనుకూలమైనవే గాని జిల్లాలో పెద్ద చెరువులు మరియు మధ్యరకపు ప్రాజెక్టులు ఏమి లేనందువల్ల రైతులు భూమిని సాగుచేసే స్థితిలోలేరు. ఈ మధ్య కోయిలసాగర్, సరళాసాగర్ రెండు మధ్యరకపు ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి, దానిక్రింద 18 వేల ఎకరాలకు నీరు లభించునట్లు ఏర్పాట్లు జరిగినవి. ఇంకా ఇలాంటి పథకములు కొన్ని సిద్ధంచేయబడ్డవి. ప్రభుత్వపు ఆమోదంకొరకు సిద్ధంగా ఉన్నట్లు, కొన్ని ఆమోదం పొందినట్లుకూడ తెలుస్తున్నది. కాని ఏ కారణం చేతనో ఈ పథకములు అమలు కావడములేదు. ఉదాహరణకు ఉక్కాశెట్టివాగు ప్రాజెక్టు అని ఉన్నది. దానికి 2, 3 సంవత్సరాల క్రితమే estimates అన్నీ సిద్ధం అయినాయి. ప్రభుత్వ ఆమోదంకూడ పొందిఉన్నదని మాకు తెలిసినది. కాని యింతవరకు దానిని implement చేయలేదు. అటువంటి వాటన్నిటికి సాధ్యమైనంత తొందరగా పని జరిపించడానికి ఏర్పాట్లు చేయడం కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను. జిల్లాలో మాగాణి సేద్యం బావులు మరియు చిన్న చిన్న చెరువులు మూలకంగా జరుగుతూ ఉన్నది. అధిక వర్షాలవల్ల అప్పుడప్పుడు చెరువులు తెగిపోతూ ఉంటే వాటికి తిరిగి మరమ్మత్ చేయకపోవడం చాల శోచ

నీయమైన విషయం. Departments చాల మందగమనంలో పనిచేయుచున్నవి. గద్వాల సంస్థానానికి చెందిన అలంపూర్ తాలూకా, మరియు గద్వాలతాలూకాలలో కొన్ని పాటి చెరువులున్నవి. ఆ చెరువులు చాలవరకు గండ్లుపడి ఎంతోకాలంగా శిథిలావస్థలో ఉన్నవి. వాటివల్ల రైతులు ఎలాటి లాభము పొందలేని స్థితిలో ఉన్నారు. అట్టి చెరువులను మరమ్మతు చేయవలెనని అక్కడి ప్రజలు, సభ్యులు ప్రభుత్వదృష్టికి తేవడం జరిగింది. కాని యింతవరకు వాటిని restore చేయడం జరగలేదు. దీనిలో భాగ మంతా పట్టాలకు యివ్వబడింది. ఆ పట్టాదారులు ప్రభుత్వానికి చెరువులు వేయడంలో ఆక్షేపణ తెలుపుతున్నట్లు తెలుస్తున్నది. తెలంగాణా అంతటా యిటువంటి పరిస్థితి ఉన్నది. కాబట్టి తెలంగాణాలో చెరువు అంగుళాలు ఎవరికైతే పట్టాలిచ్చారో అటువంటి పట్టాలను రద్దుపరచవలెనని పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వం ఆలోచన గలిగి ఉండినది. కాని దానిని శాసన రూపంలో ఏ కారణంచేతనో తేజాల లేదు. ఈ ప్రభుత్వం అయినా శాసనరూపంలో అటువంటి పట్టాలను రద్దుపరుస్తూ, వాళ్ళకు ఎదైన ప్రతిఫలం యిచ్చిగాని, లేక వేరే భూములు చూపించిగాని అటువంటి ఆటంకం లేకుండా చేయాలి. చెరువులలో సారవంతమైన ఒండ్రుమట్టి ఉంటుంది. ఆ ఒండ్రు మట్టిని పొలాలకు తోలుకొని మంచిపంటలు పండించగలుగుతారు. కాని ఈ పట్టా దారులు ఆటంకపెట్టి ఆ మట్టిని తీసుకోనివ్వడంలేదు. అటువంటి ఆటంకంకూడ పోవ డానికి యిది చాల దోహదకారి అవుతుంది, కాబట్టి ప్రభుత్వం వెంబడే ఒక శాసనం ద్వారా గాని లేక ప్రభుత్వ ఆర్డరుద్వారాగాని యిటువంటి పట్టాలను రద్దుచేసే ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మనసరిహద్దుపై నైనా దురాక్రమణ చేయటమువలన మనం అత్యవసరపరిస్థితిలో ఉన్నాము. ఈ స్థితిలో మనదేశంయొక్క రక్షణకొరకు సాయుధ బలాలను అభివృద్ధి పరచుకోవలెను. దానికై మనం చాలడబ్బు ఖర్చుపెట్టుకోవలసి వస్తున్నది. ఇటువంటి స్థితిలో పెద్ద పెద్ద irrigation projects చేపట్టడం చాల కాలయాపన. మరియు డబ్బు వ్యయ మగును. కనుక దాని స్థానంలో చిన్న చిన్న చెరువులు, మధ్యరకపు చెరువులు తెగిపోయి గండ్లుపడిన చెరువులను సాధ్యమైనంత త్వరగా repair చేయించడం, క్రొత్త చెరువులు ఏ ప్రాంతాలలోనయినా వీలుగా ఉంటే వెంబడే చేయించి రైతుకు సౌకర్యం కలిగించి దేశంలో పంట ఎక్కువ పండించడం కొరకు ప్రభుత్వం తోడ్పడ వలెనని ప్రార్థిస్తున్నాను. రాజోలిబండ ఆనకట్ట విషయం చాల చిక్కుగా ఉన్నది. సుంకేసుల ఆనకట్టనుండి K. C. canalకు తీసుకుంటున్న నీరుకు ప్రత్యామ్నాయంగా అప్పటి హైదరాబాద్ ప్రభుత్వం రాజోలిబండ ఆనకట్ట తలపెట్టి దానినుండి లక్ష ఎకరాలకు పైబడి భూమికి నీరు లభించాలని పని ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం 94 వేల ఎకరాలకు నీరు దొరుకుతూ ఉన్నది. కాని head works, ఆనకట్ట

ప్రాంతం అంతా మైసూరు రాష్ట్రంయొక్క ఆధీనంలో ఉన్నది. నీటిపారుదల అంతా ఆంధ్రరాష్ట్రపు ప్రాంతానికి చెంది అలంపూర్ గద్వాల్ తాలూకా భూములకు ఉన్నది. గత రెండు సంవత్సరములనుంచి వాళ్ళు సరైన శ్రద్ధ తీసుకొని timeకు నీరు వదలకపోవడంవల్ల, కాలవకు గండ్లుపడ్డా, లేక వరదలవల్ల కాలవకు ఏదైనా ప్రమాదం జరిగినా తగు శ్రద్ధవహించి తొందరగా వాటిని repair చేయనందువల్ల దాదాపు 10 నుంచి 15 వేల ఎకరాలలో ఉన్నవరిపంట అంతాఎండిపోవడం జరిగింది. ఇటువంటి ప్రమాదం ఇకముందు రాకుండా ఉండేటట్లు ప్రభుత్వం చూడాలి. ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ మంత్రిగారు గట్టిపట్టుదలతో ఆ head works మనరాష్ట్రానికి వచ్చేటట్లు ఏర్పాటు చేయాలి. దానికి ప్రత్యామ్నాయంగా వాళ్ళప్రాంతానికి ఆనుకొని ఉన్న, వాళ్ళ సంస్కృతితో కలిపి ఉన్న ఆంధ్రప్రాంతాన్ని ఏదైనాయిచ్చి ఆ ప్రాంతాన్ని తప్పనిసరిగా తీసుకోడానికి ప్రయత్నించాలి. ఇంతకుపూర్వమే దీనిని గురించి పెద్దలకు తెలుపుకోబడిందని, కొంతవరకు ఆ ప్రయత్నంలో ఉన్నట్లు తెలిపి నారు. అలంపూర్ గద్వాల తాలూకాలు రాయచూర్ జిల్లాలోఉండి ఎప్పుడూ క్షామ ప్రాంతాలుగా ఉండేవి. రాయచూర్ జిల్లాలో ఎప్పుడూ క్షామం తాండవిస్తూ ఉండేది. 1895 వ సంవత్సరం, నైజాం ప్రభుత్వ కాలములో గౌరవనీయులగు సర్ మిజార్ ఉమ్రాగారు రాయచూర్ జిల్లాలలో పర్యటించిన సందర్భంలో అక్కడ ఏర్పడుతున్న క్షామాన్ని దూరంచేయాలనే అభిప్రాయం కలిగి,అప్పటి ప్రభుత్వమును ఏదైన ఒకస్కీము తలపెట్టి, దానిని అమలులోకి తీసుకురావలెనని order వేశారు. అప్పుడు రాయచూరు జిల్లాలో గద్వాల, అలంపూర్ ఉండేవి. 1980 వ సంవత్సరంలో స్కీము తలపెట్టబడి 200 మైళ్ళ పొడవు కాలవ ఏర్పాటు చేయవలెనని సూచించ బడినది. చివరలో గద్వాల, అలంపూర్ తాలూకాలు ఇసక, చలక భూములు గలది కాబట్టి మాగాణి సేద్యానికి యోగ్యమైనదని, పూర్తిగా వరిపైరుకు అక్కడ ఏర్పాటు చేయవలెనని సూచించబడింది. 1984, మరియు 1947 సంవత్సరాలలో గోపాలన్ గారి రిపోర్టు మరియు జాఫర్ అలిగారి రిపోర్టులలో ఈ విషయం ప్రస్తావించబడింది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడిన అనంతరం తుంగభంద్రా ప్రాజెక్టుకుసంబంధించిన అన్ని files, records మైసూరు రాష్ట్రానికి తరలించబడినవి. ఈ విషయం క్రొత్తగా ఏర్పడిన ఆంధ్ర ప్రభుత్వంయొక్క దృష్టిలోకి రాలేదు. 1955లో T. B. P.కాలవలో నీరు వదలినప్పుడు ఆ నీరు రాయచూర్ వరకు మాత్రమే యివ్వబడగలదని గద్వాల అలంపూర్‌కు ఇవ్వడం జరగదని తెలిసినది. అప్పటినుంచి అలంపూర్‌కు గద్వాల ప్రజలు, ప్రతినిధులు ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తూనే ఉన్నారు.

శ్రీమతి బి. రుక్మిణీదేవి :-(మడకసిర);-అధ్యక్షా, సీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖల మంత్రివర్యులు ప్రవేశపెట్టిన ఈ పద్దులను బలపరుస్తూ తమద్వారా వారి దృష్టికి కొన్ని విషయాలు తీసుకవస్తున్నాను. ఏ దేశమైనను, ఏ రాష్ట్రమైనను, ఏ ప్రాంతమైనను వ్యవసాయికంగా, పారిశ్రామికంగా అభివృద్ధిచెందినప్పుడే ఆర్థికంగా కూడ అభివృద్ధిచెందగలదు. అప్పుడే నిరుద్యోగసమస్యకూడ తరగగలదు. మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం. కృష్ణా, గోదావరి జలాలవల్ల తృప్తికరముగా వ్యవసాయము సాగుచున్నను రాష్ట్రంలో ఎక్కువభాగము అనావృష్టిప్రాంతాలుగానే ఉంటూఉన్నవి. రాయలసీమ, తెలంగాణా, విశాఖ, శ్రీకాకుళం, జిల్లాలు, నెల్లూరు జిల్లాలలో మెట్టతాలూకాలు ఎప్పుడూకూడ అనావృష్టిగానే ఉంటూఉన్నవి. ఈ అనావృష్టి ప్రాంతములకన్నింటికి ఏ దేని ఒక పథకం రూపొందించి అమలుజరిపితే తప్ప ఇచ్చటి ప్రజల జీవన పరిస్థితులు దుర్భరముగా ఉండగలవు. ఈ పెద్ద మధ్యతరగతి ప్రాజెక్టులు ఎన్నోనిర్మించుకుంటూ ఉన్నాము. వాటి నిర్మాణము అంతయు పూర్తి అయి ఉపయోగమునకు రావలయునన్న కొన్ని సంవత్సరములుపట్టగలదు. అంతవరకు వ్యవసాయము చేయకుండా ఉత్పత్తి నిలుపుటవీలుకాదు. కాబట్టి **minor irrigation works**కు ఎక్కువప్రాధాన్యత యివ్వవలసి ఉంటుంది. అనావృష్టి ప్రాంతములైన రాయలసీమ మొదలగు ప్రాంతములలో తెగిపోయిన చెరువులు కుంటలు పాడుబడి ఉన్నవి. వాటన్నిటిని లెక్కతీసి మున్ముందుగా పాడుబడిన చెరువులను కుంటలను మరమ్మతు చేయించుట అవసరము. ఆ విధంగాచేయడంవలన వర్షం నీరు అయినా రెండుమాసాల వరకు అక్కడ నిలచి వ్యవసాయానికి ఉపయోగపడుతుంది. అంతేకాక, దానివలన బావులలోకూడ నీరు సమృద్ధిగా వుండడానికి వీలవుతుంది. బావుల క్రిందజరిగే సాగుకు దీనివలన ఎంతోఉపయోగం కలుగుతుంది. రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో పెద్ద, మధ్యతరగతి ప్రాజెక్టులేమీలేవు. పెన్నారు, చేరూరు, కుముద్వతి, హైరవానితిప్ప యివి చేరుకు మాత్రంవున్నాయి. వీటివలన ఉపయోగం చాలాతక్కువ. వర్షాలుపడినప్పటికి వాటిలో నీరువుండడంలేదు. చేరూరు ప్రాజెక్టుక్రింద గత ఆరేడు సంవత్సరాలుగా ఏమాత్రం నీరునిండలేదు. ఈ సంవత్సరం కొద్దిగానిండినది, మైసూరు సరిహద్దుకు అయిదుమైళ్ళ నుండి ఇది ప్రారంభం అవుతున్నది. పెన్నారునది మైసూరు రాష్ట్రమునుండి ప్రవహిస్తున్నది. దీనిపై నాగలిమడక అనే ప్రాంతములో ఒక ప్రాజెక్టు నిర్మించుటకు మైసూరు ప్రభుత్వం ఏర్పాట్లుపూర్తిచేసినట్లు తెలుస్తున్నది. ఈ ప్రాజెక్టుగనుక నిర్మించినట్లయితే పెన్నారు చేరూరుల క్రింద మన ప్రాంతములోని రైతులకు ఏమీ ఉపయోగంలేక చాలాకష్టములు సెదురొక్కవలసివస్తుంది. అంతేగాక ఏఉద్దేశ్యంతో

వీటిపైన మనం ప్రాజెక్టుల నిర్మాణం పూనవలయుననుకొంటున్నామో అ వుద్దేశమే నెర వేరకుండా పోయే ప్రమాదం ఏర్పడుతుంది. వీటిపై వృధాగా డబ్బుపోసినట్లు అవుతుంది. అంతేగాక, హిందూపూరుతాలూకా లోని పరిగి చెరువుకు నీరుసరఫరాచేసే జయమంగళనదిపై మైనూరు ప్రభుత్వంవారు ఒక చెరువుకట్టే నిమిత్తం ఇన్ వెస్టిగేషన్ జరిపి, ఎస్టిమేట్సు తయారుచేసే నిమిత్తం ప్రెలిమినరీ ఎక్సపెండిచర్ గా లక్షా పది వేలు ఖర్చుపెట్టినట్లుగా తెలుస్తున్నది. ఈ చెరువునిర్మాణం పూర్తిఅయితే సరిగా చెరువు క్రింద సాగుచేసుకుంటున్న రైతులు అనేకకష్టాలను ఎదుర్కొనవలసి వుంటుంది. మడకసిరి తాలూకాలో అదలిమడపూడి అనేగ్రామానికి సువర్ణముఖి అనే ఒకవంక నీరు సప్లయ్ చేయుచున్నది. ఈ వంకపై పదిలక్షలరూపాయలు ఖర్చుతో మైనూరు ప్రభుత్వంవారు ఒకచెరువు నిర్మాణం పూర్తిచేస్తున్నట్లుగా తెలుస్తున్నది. ఈ సువర్ణ ముఖి జీవనదికాదు. ఇది ఒక వంక. దీని మొత్తంనిడివి 86 మైళ్ళు వుంటుంది. మన రాష్ట్రంలో దీని నిడివి 5 మైళ్ళు మాత్రమే. ఇది సంవత్సరంపొడుగునా ప్రవహించే నదికాదు. దీని క్రింద ప్రభుత్వంవారు వెటర్ మెంటు టాక్సు విధిస్తున్నారు. మైనూరు ప్రభుత్వం తలపెట్టిన నిర్మాణాలవలన ఈ ప్రాంతాలు చాలా బాధపడుతున్నాయి. కాబట్టి ఇక్కడ ఈ టాక్సును నిలుపుదల చేయవలసిందిగా కోరుతున్నాను. 1951 సంవత్సరపు ఒడంబడిక తిరగతోడుతూ, నదీజలాలపంపిణీ ఒక సమస్యగా తయారు జేసి, మైనూరు ప్రభుత్వం అనంతపురం జిల్లాలోని ప్రాజెక్టులకు, చెరువులకు నీరు లేకుండా చేస్తూ అనేక ఆటంకముల కల్పిస్తున్నది. వీటిని చూస్తూఊరకుండడమేనా, లేక ప్రభుత్వం వీరు పెడుతున్న ఆటంకాలను అరికట్టడానికి ప్రయత్నాలు ఏమైనా చేస్తుందా? అని అడుగుతున్నాను. అవసరమైతే సి. ఐ. డి. లను పంపించి information తెప్పించి సరియైన చర్యలు తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక విద్యుచ్ఛక్తికి సంబంధించినంతవరకు మనరాష్ట్రంలో అసలు ఉత్పత్తియే చాల తక్కువగా వున్నది. మనం తలపెట్టిన శీలేరు, శ్రీశైలం, నాగార్జునసాగర్ జల విద్యుచ్ఛక్తి పథకములు పూర్తి అయినట్లయితే మన రాష్ట్రములో విద్యుచ్ఛక్తి కొరత తీరగలదు. వీటికిసంబంధించికూడా ఇతర ప్రభుత్వాలు ఎన్నో ఆటంకాలు కలుగ చేస్తున్నాయి. వాటిని ఎదుర్కొని, జాగ్రత్తగా తొలగించుకుని మనమీనిర్మాణమును పూర్తిచేసుకొనవలసియున్నది. తెలుగుపీడిత ప్రాంతములలోను, బావులక్రిందసాగు అయ్యే ప్రాంతంలోను సర్వేజరిపి, గ్రామీణ విద్యుచ్ఛక్తిసరఫరా పథకాలకు అక్కడ ప్రాధాన్యతయిచ్చి అమలుజరపవలసియున్నదని మనవిచేస్తున్నాను. రాయలసీమ ప్రాంతంలో రాయదుర్గం, కళ్యాణదుర్గం, హిందూపూరు మొదలైన తాలూకాలలో

కొంతవరకైనా విద్యుచ్ఛక్తి వుందిగాని, అనంతపురం తాలూకాలో ఏమీరాలేదు. మడకసిర, కళ్యాణదుర్గం తాలూకా కేంద్రాలలోకే విద్యుచ్ఛక్తి వచ్చింది గాని, అక్కడనుంచి రెవిన్యూగ్రామాలకు విస్తరింపలేదు. మడకసిర, రాళ్ళపల్లి ప్రాంతములో వ్యవసాయమే ప్రధానమైనవృత్తి. ఇది మైనూరుసరిహద్దును ఆనుకునివున్న తాలూకాలు. సరిహద్దు పొలాలను చూసినప్పుడు చాలా విషాదకరంగా వుంటుంది. ఒకప్రక్క విద్యుచ్ఛక్తి నిరుపయోగమని సాగుచేయడం వలన పొలాలు పచ్చటిపైర్లతో కలకలలాడుతూ వుంటాయి. మనప్రక్కన ఎండి పోయినట్లు పడిన పొలాలు కనపడుతుంటాయి. రైతులు దీనినిచూసి ఎంతబాధ పడుతూ వుంటారో గమనించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బావులక్రింద సాగు అయ్యేచోట విద్యుచ్ఛక్తి చాల అవసరం. వెంటనే ఆయాప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరాజేసే కార్యక్రమాన్ని, తీసుకొనవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మార్చిఫస్టునుండి హార్సుపవర్ మినిమమ్ ఛార్జెస్ 20 నుండి 45 రూపాయలవరకు పెంచుతున్నారు. రాయలసీమలో వర్షాలు చాలా తక్కువ అనేవిషయం తమకు తెలుసు. అయిదు హార్సుపవర్ ఇంజన్ వుపయోగించి రైతు 125 రూపాయలుకడుతూ 60, 70 రూపాయలవరకే వుపయోగించుకొంటున్నారు. వర్షాలులేకపోవడం వలన, బావులలోనీరు వూరకపోవడంవలన ఈ విధంగా జరుగుతున్నది. ఇప్పుడు దీనిని 45 రూపాయలకు పెంచినట్లయితే రైతు ఎంతోనష్టపడవలసి వస్తుంది. దీనికితోడు అతనిపై కిస్తుభారంకూడ వున్నదనే విషయం మరచిపోకూడదు. విద్యుచ్ఛక్తిశాఖా మాత్యులు అందజేసిననోట్సులో భవిష్యత్తులో మనకీస్కీమ్సుగూర్చి చెబుతూఎన్నో ఆశలుకల్పిస్తున్నారు. వర్తమానంలో మాత్రం ఈ విధంగా జరుగుతున్నది. పరిస్థితు లన్నింటిని దృష్టిలోకి తీసుకొని రైతాంగానికి ఏమినష్టంకలుగకుండా చేయవలసి నదిగా ప్రభుత్వాన్నికోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి కె. ఆనందాదేవి (మెదక్): అధ్యక్షా, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ డిమాండ్లపై ఇంతవరకూ చాలామంది స్యభులు మాట్లాడారు. ఈ డిమాండ్లను చూసినప్పుడు ఇందులో ఉత్పత్తిని పెంచే సూచనలు ఏమీలేనట్లుగా కనిపిస్తున్నది. మన దేశం స్వాతంత్ర్యం సంపాదించి పదిహేనేళ్ళయింది. కాని ఇంతవరకు మనం ఒక్క పెద్దప్రాజెక్టుకూడా సాధించలేకపోయినాము. కనీసం మినిమంసైజు ప్రాజెక్టులయినా ఈ ప్రణాళికలో ఏమీ చేర్చలేదు. మెదక్ జిల్లా హక్కింపేట స్కీము ఎస్టిమేట్స్ ఇదివరకే తయారైనవి. నల్లవాగుపై చిన్న హైడ్రోప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి సైజాం

ప్రభుత్వంలోనే ప్రారంభమైంది. హైదరాబాదు ప్రభుత్వం సర్వే జరిపింది. రెండు ప్రణాళికలు పూర్తి అయినవి. మూడవ ప్రణాళిక జరుగుతున్నది. ఇంతవరకు దానిని పట్టించుకోలేదు. ఈ విషయంలో మెదక్ జిల్లాకు ఘోరమైన అన్యాయం జరుగుతున్నది. మెదక్ జిల్లాలోని ఈ నిర్మాణవిషయమై శ్రద్ధతీసుకొనవలసిందిగా కోరుతున్నాను. మెదక్ జిల్లాలో చాలా చెరువులకు, కుంటలకు గండ్లుపడినవి. వీటికి మరమ్మతు లేక పోవడంవలన వర్షపాతం ఎక్కువగా వున్నప్పటికి నీరు నిలవడంలేదు. ప్రభుత్వం వీటివిషయంలో ఇప్పటికైనా శ్రద్ధ తీసుకొనవలసిఉన్నదని మనవిచేస్తున్నాను. దీనివలన వ్యవసాయం, ఉత్పత్తి దెబ్బతినుచున్నది. ఎన్నిసార్లు చెప్పినా పెడ చెవిని పెట్టుచున్నారు. వ్యవసాయం కుంటుపడకుండా ప్రభుత్వం వారికి వసతులు కలిగించవలెను. ప్రభుత్వం ఈ వైవిషయాలను సుదీర్ఘంగా ఆలోచించాలని మీద్వారా తెలుపుచున్నాను. విద్యుచ్ఛక్తి విషయంలో మెదక్ జిల్లా ఇతర జిల్లాలతో పోలిస్తే చాలా వెనుకబడివున్నది అనిచెప్పటకు విచారించుచున్నాను. ప్రభుత్వం విద్యుచ్ఛక్తి విషయంలో శ్రద్ధ చూపడంలేదు. విద్యుచ్ఛక్తి నిజాంసాగర్ నుంచి హైదరాబాదుకు మా జిల్లాద్వారా వచ్చుచున్నది. మెదక్ జిల్లాలో 9 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి ఇవ్వడం జరిగింది. చాలగ్రామాలకు ఇవ్వలేదు. మెదక్ జిల్లాకు విద్యుచ్ఛక్తి సరఫరాఉన్నది కాని అది వున్నా లేనిదానితో సమానమే. ఎందుకంటే– చాలావాడలకు విద్యుచ్ఛక్తి సరఫరాలేదు. వారానికి కనీసం రెండురోజులైనా కొన్ని గంటల తరబడి లేదా రోజులతరబడి కరెంటు ఆగిపోవుచున్నది. ప్రజలు ఎన్నిసార్లు దరఖాస్తులు పెట్టుకున్నా వినేవారు లేరు. చాల నిర్లక్ష్యం జరుగుతోంది. నర్సాపురం తాలూకాలో ఒక్క నర్సాపురంలో తప్ప ఇతరగ్రామాలకు విద్యుచ్ఛక్తిలేదు. అక్కడ విద్యుచ్ఛక్తి సరఫరా చేసినట్లయితే వ్యవసాయం అభివృద్ధిచెందగలదు. మెదక్ జిల్లాలో విద్యుచ్ఛక్తి అభివృద్ధిచేయుటకు ప్రభుత్వం గట్టిప్రయత్నం చేయాలని మీద్వారా కోరుతున్నాను. ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలర్పిస్తున్నాను.

శ్రీ డి. వి. రమణారెడ్డి (దర్శి) : అధ్యక్షా, ఇరిగేషను మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్సును బలపరుస్తూ వారిదృష్టికి కొన్ని విషయాలు తెస్తున్నాను. దేశం ఆహార విషయంలో స్వయంపోషకం కావాలంటే నీటిపారుదల వసతులు ఎక్కువ కావాలి. ప్రభుత్వంవారు పెద్ద ప్రాజెక్టులు కట్టుతున్నారు. అవి త్వరలో పూర్తయ్యేవి కావు. ఈ సమస్య వెంటనే తీరేదికాదు. చిన్న చిన్న ప్రాజెక్టులు, ఆనకట్టలు, చెరువులు మున్నగునవి ఏర్పాటుచేసినట్లయితే వాటివల్ల వచ్చే ఫలితం స్వల్ప వ్యవధిలోనే చాల ఉంటుంది. కనుక ప్రభుత్వం ఇందుకు ఎక్కువగా పూనుకోవాలని మీ ద్వారా కోరు

తున్నాను. నీరు లేకుండా చేసే సేద్యం ప్రయోజనం లేనిదిగానే కనబడుతున్నదని తమకుకూడా తెలుసు. ముఖ్యంగా మెట్టప్రాంతాలలో వర్షాధారంపైననే సేద్యం చేయవలసివుంటుంది. సేద్యం చేసి, అదునుకు వర్షాలు పడలేదని రైతులు ఆకాశం వంక చూస్తూవుంటారు. ఆ వర్షంకూడ తక్కువ అయినా ప్రయోజనంలేదు, ఎక్కువ అయినా ప్రయోజనంలేదు. రెండు మూడు సంవత్సరాలకొకసారి కరువుకాటకాలతో బాధలు పడుతుంటారు. చిన్నచిన్న వాగులు ప్రవహిస్తూవుంటాయి. వాటికి కొన్ని ఆనకట్టలు కట్టి వసతులు కలిగించడం చాల అవసరం. మాకు దర్శి తాలూకాలో ఏలాంటి నీటివసతిలేదు. కొచ్చర్లకోట అనేచోట నాగులచెరువు అని పూర్వం రాజులు వేసిన చెరువుఉంది. దానిక్రింద వేయి ఎకరాలు సాగవుతోంది. దానికి గుణకమ్మ సప్లయి ఛానలు వేయడానికి ప్లానులు, ఎస్టిమేట్లు వేసినారు. దానివల్ల ప్రభుత్వానికి కూడ పెద్దగా లాభం వుంటుందనికూడ డిపార్టుమెంటువారు తెలుసుకున్నారు. ఏకారణంచేత జాప్యం జరుగుతున్నదో తెలియదు. ఏ వసతులూ లేక కరువుతో బాధలు పడుతున్న ప్రాంతం కాబట్టి త్వరలో శాంక్షనుచేసి, ఆపని చేయిస్తారని ఆశిస్తున్నాను.

అక్కడ 3–4 వేల బావులున్నాయి. మోటల సేద్యం జరుగుచున్నది. గత పదిహేను సంవత్సరాలనుంచి ఒక్క ఊరికికూడ విద్యుచ్ఛక్తి ఇవ్వలేదంటే ఇది చాల శోచనీయమైన విషయం. బాగుగావున్న చోట్లలోనివారికే ఇంకా ఎక్కువ సౌకర్యాలు కలుగుతున్నాయి కాని మెట్టప్రాంతాలలోని బీదవారికి సౌకర్యాలు లేకపోగా పన్నుల బాధలు తప్పడంలేదు. అయితే, ప్రతివారు నాది బీదతాలూకా నాది బీద తాలూకా అని చెప్పవచ్చు. ప్రభుత్వం సర్వే చేయించి బాక్వర్డుగావున్న ప్రాంతాలకు ప్రయారిటీ ఇచ్చి పనులు చేయిస్తే కొంతవరకు బాగుపడుతుంది. అందుకు ప్రభుత్వం పూనుకొంటుందని కూడ ఆశిస్తున్నాను. మా తాలూకా వెంకటగిరి ఎస్టేటునుంచి వచ్చినటువంటిది. వారి హయాంలో రైతులను పీల్చి పిప్పి చేశారు. ప్రభుత్వం తీసుకున్నతరువాత కూడ ఎటువంటి సౌకర్యాలు కలుగలేదంటే చాల విచారంగావుంది. అటువంటి ప్రాంతాలను ప్రభుత్వం మనసులో వుంచుకొని బాగుపర్చడానికి పూనుకోవాలని నామనవి. మా తాలూకాలోని నాయుడుపాలెం అనే ఊరిలో ఒక పి.డబ్ల్యు.డి. చెరువుఉంది. 1954 సంవత్సరంలో ఫుడ్ ప్రొడక్షన్ అథారిటీవారు రిపేరు చేసి అంతకుముందు ఉత్తరతట్టువున్న సర్‌ప్లస్ ఎస్‌కేప్‌ను దక్షిణతట్టున పెట్టారు. అది క్లోజ్ చేసి లీడింగ్ ఛానల్ త్రవ్వనందువల్ల నీరువచ్చి మాగాణిమీద పడుతున్నది. నీరు ఊళ్ళోకికూడ వచ్చి ప్రజలు బాధపడుతున్నారు. రాళ్ళపాడు ఏక్జిక్యూటివ్ ఇంజనీరు దగ్గరకు వెళ్ళి చెప్పుకోగా వారు తనిఖీచేసి అక్కడ తీసివేసి వేరేమార్గం ఏర్పాటు చేస్తామన్నారు. మొన్న మంత్రిగారు రాజులపాలెం వచ్చినప్పుడుకూడ వారితో

చెప్పారు. 5–6 సంవత్సరాలనుంచి ప్లానులు ఎస్టిమేట్లు వేశామన్నారు. కాని, అది ఇంతవరకు జరగలేదు. ఈ పనిచేసి ఆ గ్రామస్థులకు బాధలు లేకుండా చేయాలని కోరుతున్నాను.

ఇరిగేషను మంత్రిగారు నెల్లూరు జిల్లా వాసులు. వారు మంత్రిగా లేనప్పుడు జిల్లాకు కావలసిన వసతులు వారే స్వయంగా చూచి సాధించారు. కాని, మంత్రిగా వచ్చినతరువాత నెల్లూరుజిల్లానే బొత్తిగా మరిచిపోయినట్లు వున్నది. ఏ విషయం చెప్పినా ఇతర జిల్లాలమీద చూపించిన చూపు నెల్లూరు జిల్లామీద చూపడంలేదు. ఇకమీద ఇతర జిల్లాలకంటె మమ్ములను ఎక్కువగా చూడకపోయినా, వారితో పాటైనా చూడవలసిందని ప్రార్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. వెంకటేశ్వర్లు (జగ్గయ్యపేట) : అధ్యక్షా, ఇరిగేషను మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. జగ్గయ్యపేట నియోజకవర్గంలో శనగపాడు, వెంగనాయకునిపాలెం, వెంకటాపురం గ్రామాలు దాదాపు 5 మైళ్ళ దూరంలోవున్న అనిగళ్ళపాడువద్ద కూబవాగుపై బంధంకట్టి 800 ఎకరాల పల్లం సాగుచేసుకుంటూ వున్నారు. ఆ బంధంపై గడ్డి చెక్కలతో దాదాపు అరగజం ఎత్తు కట్టితే ఆనీరు కాలవకు సప్లయిఅయి గ్రామాలకు అందే వీలుంటుంది వర్షానికి పడిపోయినా, వరదకు పడిపోయినా 20–25 మంది జనం వెళ్ళి కట్టితేనేగాని ఆ 800 ఎకరాల భూమికి నీరందక గ్రామాలు బాధపడుతున్నారు. పి. డబ్ల్యు. డి. ఆఫీసరులు వెళ్ళి అది పరిశీలించి తలుపులుపెట్టి, తూములు ఏర్పాటుచేసి నీరు వచ్చేటట్లు చేస్తే గ్రామాలకు సౌకర్యం కలుగుతుంది. అట్లా చేస్తే గ్రామాలు అధికపంటలు పండించి అభివృద్ధి చెందడానికి వీలుంటుంది. కాబట్టి, సత్వరమే చర్యలు తీసుకోగలందులకు ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

మోదుగచెర్ల గ్రామం దగ్గర ఆగ్రామం వాస్తవ్యులు వాగుపై ఆనకట్ట కట్టి దాదాపు 100 ఎకరాలు సాగుచేసుకుంటున్నారు. దానికి పది, పదిహేనువేల రూపాయలు పెట్టుబడిపెట్టి ఆనకట్టను పెంచితే దాదాపు 400 ఎకరాలు సాగు అవడానికి వీలున్నది. కాబట్టి దాని విషయమై శ్రద్ధవహించి చర్యలుతీసుకోవాలని కోరుతున్నాను. నందిగామవద్ద రాఘవపురానికి విద్యుచ్ఛక్తి ఉంది. మాగల్లు గ్రామానికి దగ్గరలో విద్యుచ్ఛక్తి ఇచ్చినట్లయితే ఆక్కడ గ్రామాలు, కూలీలు బావులనుండి నీరు తీసి పంటలు పండించడానికి వీలువుంటుంది. ఈ విషయమై శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. చెల్లకలు వద్ద విద్యుచ్ఛక్తి సబ్‌స్టేషన్ ఉంది, మూడు ఫర్లాంగులలో గ్రామం ఉన్నది. ఆక్కడనుంచి పదిమైళ్ళకు విద్యుచ్ఛక్తి వెడుతుంది. కాని చెల్లకలు గ్రామానికిమాత్రం

విద్యుచ్ఛక్తి లేదు. రైతులు నానా ఇబ్బందిపడుతున్నారు. చూచేవారికి వినేవారికి కూడా కష్టంగా ఉంది. ఆ గ్రామంలో విద్యుచ్ఛక్తి సబ్‌స్టేషన్ ఉంటూ మూడు ఫర్లాంగులదూరంలో ఉన్న ఊరికి విద్యుచ్ఛక్తి లేకపోవడం ఆశ్చర్యకరం, మొక్కజొన్నచేలకు కరెంటు ఉంది. చిట్యాల శింగవరానికి దాదాపు ఆరు ఫర్లాంగుల దూరంలో ఉంది. ఆ రెండు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాను. వత్సవాయినుంచి కరెంటు డబ్బావుపల్లి సప్లయి చేయాలని కోరుతున్నాను.

శ్రీ సి. కె. నారాయణ రెడ్డి (పీలేర్) :— అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలకు కరువువచ్చే ప్రాంతాలకు సంబంధించి ఒక పథకం తయారుచేసి కేంద్రప్రభుత్వానికి పంపారు. విద్యుచ్ఛక్తికి ఆవిధంగా కేటాయింపులేదు కాని విద్యుచ్ఛక్తి విస్తరణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. దానికి వ్యతిరేకంగా ఏ విధంగా పోతున్నది మాకు ఇచ్చినపుస్తకములో 16 వ పేజీలోని మూడు విషయాలు చూస్తే తెలుస్తుంది. దానిని తప్పనిసరిగా మార్చవలసి ఉంటుందనే దృష్టితో ఆ మూడు పాయింట్లు చదువుతాను.

(1) బోర్డువారు చేపట్టిన అన్ని విస్తరణ పథకాలకు అంటే బల్క్-లోడ్లు, గ్రామీణ విద్యుద్దీకరణ, మున్నగువాటికి డబ్బు సమకూర్చటానికి ఐచ్ఛికంగా అప్పుఇచ్చే పథకాన్ని గూడా బోర్డువారు ఆమోదించారు. ఈ పథకం క్రింద ఏదేని విస్తరణ పథకానికయ్యే మొత్తం ఖర్చుకుగాను ఐచ్ఛికంగా అప్పు ఇవ్వడానికి భావి వినియోగదారు, లేక వినియోగదార్లు ముందుకువచ్చిన సందర్భంలో యితర సాధారణ నియమాలను పాటించుటకు లోబడి ఆ పథకాన్ని ప్రాధాన్యతా ప్రాతిపదికపై ప్రారంభించడం జరుగుతుంది. 1963 – 64 లో బోర్డుకు ఐచ్ఛికంగా ఇవ్వబడే అప్పు రూ. 100 లక్షల మొత్తం ఉంటుందని అంచనా వేయబడింది.

(2) జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు విశాఖాల పద్ధతులపై నిర్వహిస్తున్న పనుల మాదిరిగ విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణకోసం పథకానికయ్యే మొత్తం ఖర్చులో మూడోవంతుపైకం విశాఖంగా చెల్లించినట్లయితే విద్యుచ్ఛక్తి కోసం దరఖాస్తు పెట్టుకొన్న గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే విషయములో ప్రాధాన్యత ఇచ్చే ఒక పథకాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వమువారు ఆలోచిస్తున్నారు.

(3) బడ్జెటును కొంతమేరకు సమపరచే ఉద్దేశముతో బోర్డువారు విద్యుచ్ఛక్తి సరఫరా విషయములో 1—3—63 తేదీనుండి సవరించిన టారీఫులను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు.

వెనుకబడిన ప్రాంతాలకు ఈ విధంగా కాని విస్తరణ లేకపోతే వారు ఏమీ ఆశించ నక్కరలేదని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. రైతాంగం ఇప్పుడే ఆర్థికబాధలతో వున్నారు. ప్రభుత్వ బకాయిలనుకూడా చెల్లించే స్థితిలోలేరు. అప్పులు ఇచ్చినవారికే ప్రాధాన్యత ఇస్తామనేది మొదటిది. 33 1/3% విరాళాలు ఇస్తే తీసుకుంటామని ఒకటి చెప్పారు. ఈ విధంగా పాలసీ ఉన్నపుడు ఏ విధంగా కరువుప్రాంతాలకు రాయలసీమ, తెలంగాణా, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలోని ప్రాంతాలకు ఏ విధంగా విద్యుచ్ఛక్తి జరుగుతుంది? ఇంతకంటే విస్తరణను నిలిపివేశామంటే బాగుంటుంది. ప్రాధాన్యత ఇస్తామని చెబుతూ ఈ రకంగా ప్రవేశపెట్టడం వలన చాలా అపాయకరంగా ఉన్నది. తప్పనిసరిగా దానిని మార్చవలసిన అవసరం ఉంది. మారుస్తారనే అనుకుంటున్నాము. టారిఫ్‌రేట్ల విషయంలో మొదటనే ఎంత వినియోగిస్తే అంతే charge చేయాలి కాని అంతకంటే ఎక్కువ charge చేయకూడదనే పెద్ద ఆందోళన పాకాల ఏరియాలో ఎక్కువగా ఉన్నది. దానిని తగ్గించే బదులు, రు. 20 ఉన్నదానిని రు. 45లు చేశారు. Connected load కు charge చేయకుండా contracted load కు charge చేయడంవల్ల రైతాంగం అప్పులపాలయే పరిస్థితి వస్తోంది. మంత్రిగారు తగ్గించేవిషయం ఆలోచిస్తామని అన్నారు. తగ్గించి వినియోగించినంతవరకే charge చేయాలని కోరుతున్నాము. మా ప్రాంతంలో గాజులేరు, కప్పలమడుగుకు సంబంధించి ప్రాజెక్టు అయిదు సంవత్సరాలనుంచి అనుకుంటున్నాము, ఇంతవరకూ స్వరూపమే లేదు. ఒకప్లాన్ ప్రకారం సర్వే చేయించి కరువు ప్రాంతాలకు వెనుకబడిన ప్రాంతాలకు అమలుచేయిస్తే మూడవప్రణాళికా కాలంలోనే ఆ ప్రాంతాలు ముందుకు రావడానికి అవకాశం ఉంటుంది. కరువుతో బాధపడుతున్న ప్రజలకు సౌకర్యం కలుగచేసినట్లు అవుతుంది. దీనిని కూడా ఆలోచించాలని కోరుతున్నాను. దామల చెరువుకు డైవర్షన్ కట్టి పాకాల చెరువును గురించి యోచించాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి విధానాలు చాలా పొరపాటుగా ఉన్నాయని వాటిని మార్చాలని కోరుతున్నాను. Question hour లో ఒక విషయం వచ్చింది. మహల్‌కు దగ్గరగా వుండే గ్రామాల విస్తరణ పథకాలు పూర్తి అయినా ఎస్టిమేట్లు పూర్తి అయినా ఎందుకు చేయలేదు అంటే డబ్బులేదు కాబట్టి చేయలేదు అన్నారు. డబ్బు ఎక్కడనుంచి వస్తుంది? కేంద్రప్రభుత్వం మనకు ఎన్నో విధాలుగా అన్యాయం చేస్తోంది. దీనివిషయంలోను fight చేయకపోతే రాదన్న మాట. రాష్ట్ర ప్రభుత్వమే ఇటువంటి స్కీములకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేసి వెనుకబడిన ప్రాంతాలను ముందుకు తేవాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ జి. రంగరాజు (ఉండి):— అధ్యక్షా, గౌరవనీయులైన ఇరిగేషన్ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొని సూచనలు చేస్తున్నాను. Flood

control విషయంలో మా నియోజకవర్గానికి సంబంధించి కొన్ని పొరపాట్లు లోగడ రెండు సంవత్సరాలుగా జరిగాయి. మంత్రిగారికి రెండు సూచనలు చేస్తున్నాను, నా నియోజకవర్గంలో కొల్లేటికి ఆనుకున్న గ్రామాలు ఇరవై ఉన్నాయి. కొల్లేరు, బుడమేరు వచ్చినపుడు 15 రోజులు దాటిన తరువాత రోజుకు 2 అంగుళాలు, 3 అంగుళాలు చొప్పున కొల్లేటిలో నీరు పెరుగుతూ కొంత నష్టాన్ని తెచ్చే పరిస్థితులు ఏర్పడినవి. దరిమిలా కట్టలు పెంచి డైరక్టుగా కొల్లేటికి డైవర్టు చేసినందువల్ల ఒకేసారి రెండుమూడు రోజులలోనే 2, 3 అడుగుల నీరు పెరిగిపోవడం, కొల్లేరు గ్రామాలపై బడి పైరులు మునిగిపోయే పరిస్థితులు ఏర్పడినవి. దానితో ఉప్పుటేరు వెడల్పుచేయాలనే దృష్టి ఆ స్కీములోనే ఉన్నది. అక్కడ కూడా కొన్ని పొరపాట్లు జరిగాయి. మురుగుకాలువలు ఎప్పుడయినా క్రింద సముద్రం దగ్గరనుంచి పైకి త్రవ్వవలసినది, పైనుంచి త్రవ్వారు. పంటకాలువను పైనుంచి త్రవ్వుతారు. మురుగుకాలువ క్రిందనుంచి పైకి త్రవ్వుతారు. అప్పుడే ఉపయోగం జరుగుతుంది. ఉప్పుటేరు త్రవ్వకంకు 15 లక్షలు ఖర్చుపెట్టి సముద్రంలోంచి ఎందుచేత త్రవ్వడం మానేశారు? రెండుసంవత్సరాల క్రితం పైనుంచి ప్రారంభించారు, దానివల్ల ఇంకాకొన్ని గ్రామాలు మునిగిపోవడం జరిగింది. దానివల్ల ఉపకారం కంటె అపకారం చాలావరకు జరిగింది. ఇప్పటికైనా మంత్రిగారు ఆ విషయాలను దృష్టిలో పెట్టుకుని సముద్రం దగ్గరనుంచి ఉప్పుటేరు వెడల్పుచేసే ఏర్పాటుచేస్తే భూములకు దానివల్ల సత్ఫలితాలు దొరుకుతాయి. 15 – 20 లక్షలు ఖర్చుపెట్టిన తరువాత కూడా 15 గ్రామాలు మునిగిపోవడం జరిగింది. అందుచేత తప్పక మురుగుకాలువను క్రిందనుంచి త్రవ్వే ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. లోకలైజేషను విషయంలో మంత్రిగారు చాల జాగ్రత్తగా ఆలోచించి అందరికీ న్యాయం కలగాలనే అభిప్రాయముతో కొన్ని సూచనలు చేశారు. అవి చాల న్యాయమైన సూచనలు. అందులో ఏ విధమైన అనుమానం లేదు. సదుద్దేశ్యముతో చేసిన సూచనలే గాని, practical గా మాకు అక్కడ ఉన్న అనుభవంలో చిన్న మార్పు కోరేది తప్ప ఆయన చేసిన సూచనలోఉండే సదుద్దేశ్యానికి మట్టుకు మా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. మంత్రిగారికి రైతుల కష్టసుఖాలు తెలుసును కాబట్టి అటువంటి సూచనలు చేయగలరని ఆనందిస్తాను. అయిదు సంవత్సరాలలో మూడు సంవత్సరాలు పోతేనే పెద్దమొత్తం జోనులో యివ్వాలనే ఉద్దేశ్యము దాదాపు మంచిదే. కాని ప్రాక్టికలుగా ఉప్పుటేరుకి ఆనుకొన్న భూములు saline lands. వాటి విషయంలో మాత్రం ప్రత్యేకంగా మా అనుభవాలు పూర్తిగా తీసుకుంటారనే నమ్మకం కూడాఉంది. అటువంటి అవకాశం మంత్రిగారు మాకు ఇచ్చారు. ఇంకోసారి అవకాశం యివ్వవలెనని కోరుతున్నాను. ఇక లోకలైజేషను అమలుపరచడానికి మూడు సంవత్సరాలక్రితం ఒక ప్రకటన చేశారు. ఇంజనీరు అక్కడవచ్చి నా నియోజకవర్గంలో 10 గ్రామాలలోని రైతులకు నోటీసులుకూడా అమలు

పరచారు. లోకలైజేషను ఆమలు జరుపుతున్నాము, దాని ప్రకారం సంవత్సరం విడచి సంవత్సరం దాళవా వస్తుంది. ఆక్షేపణ తెలుపమన్నారు. రైతులు చాల సంతోషించి ప్రభుత్వం, వారికి అటువంటి అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు అర్పించారు. కాని తీరాచూస్తే ఆ పది గ్రామాలకు నోటీసు ఉపసంహరించుకున్నారో ఏమో తెలుపకుండా ఆ గ్రామాలను bienenial లో చేర్చడం జరగలేదు. మంత్రిగారు పూర్తిగా ఆలోచిస్తారనే నమ్మకం ఉంది. కరెంటు విషయంలో చిన్నచిన్న లోట్లు మంత్రిగారి దృష్టిలో పెట్టడమే ఉద్దేశం. అవి వారి దృష్టికి రాగానే తప్పకుండా పూర్తి చేస్తారు. కరెంటు విషయంలో ఎండగొండి గ్రామానికి రూ. 1,10,000 ల స్కీము ఉన్నది. దానిలో 80,000 రూపాయలు ఖర్చు పెట్టి స్థంభాలు పూర్తిచేసి సంవత్సరమైనది. తరువాత పని ఆగిపోయింది. ఒక 15 లేక 20 వేలు రూపాయలు ఖర్చుపెట్టగలిగితే దానిమీద చాల ఆదాయము వచ్చేది. 1½ సంవత్సరాలనుంచి దిగబడి పోయింది. కొంత ఖర్చుపెడితే ప్రభుత్వానికి వచ్చేఆదాయం విషయంలో first preference యివ్వాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. గాపినీడు (కొవ్వూరు) : ప్రస్తుత పరిస్థితులలో దేశంలో జరుగుతున్నటువంటి నదీజలాల ఆందోళన గురించి మన రాష్ట్రంలోనే కాకుండా అన్ని రాష్ట్రాలలోను ఎక్కువగా ఆలోచన చేస్తున్నారు. గత రెండు మూడు సంవత్సరాలనుంచి మన రాష్ట్రంలోకూడా 1951 అగ్రిమెంటు గురించి అన్ని రంగాలలో ఆందోళన చేస్తున్నాం. గుల్షాతీ కమిషను రిపోర్టు వెలువడిన తరువాత మన రాష్ట్ర ప్రభుత్వంను ముఖ్యమంత్రి, నాయకులు శ్రీ సంజీవరెడ్డిగారు, రాష్ట్రానికి ఇరిగేషను మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి గారు ధైర్యశాలులే కాకుండా, రాజకీయవేత్తలే కాకుండా తెలిసిన విషయాలను సరిగా, సమగ్రంగా పరిష్కరిస్తారనే విశ్వాసం ప్రజలకు ఉంది. అందులోనూ రైతు కుటుంబంలోనుంచి వచ్చినవారు కనుక రైతుల క్షేమం చూస్తారని నా విశ్వాసం. అదే కాకుండా మనం ఒక రాష్ట్రం కోసమే చూడకుండా అత్యవసరపరిస్థితిలో క్లిష్టపరిస్థితిలో జాతి ఏమిచేయాలనే విషయం గుర్తించవలసిన అవసరముంది. ఈ నదులు మన రాష్ట్రంలోనే కాకుండా అన్ని రాష్ట్రాలనుంచి ప్రవహిస్తున్నాయి. 1951 వ సంవత్సరపు అగ్రిమెంటుగురించి అపోజిషను కేవలం ప్రాపగాండా కోసం చేసే ఆందోళన చాలా ఉంది. అందులో సందేహంలేదు. ఎస్టేట్సు తీసివేశాము. మొఖాసాలను తీసివేశాము. బంగారం కంట్రోలు పెట్టాము. అన్నీ రద్దు చేస్తున్నాము. క్రమంగా సోషలిస్టు సమాజం స్థాపించుకోదలచినప్పుడు 1951 అగ్రిమెంటు అని నుంచి అగ్రిమెంటు అనీ ఏదయినా దేశరక్షణకోసం రద్దుచేయవలసిన అవసరముంటే కేంద్రప్రభుత్వం చర్య తీసుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యంగ మన నాయకులను జాతీయ నాయకులను రాష్ట్రంకోసం 24 గంటలూ పాటుపడేవారిని విమర్శించే దౌర్భాగ్యస్థితి

రాష్ట్రంలో ఉండకూడదని మనవి చేస్తున్నాను. రాజగోపాలాచారిగారు వెనుక చెప్పినట్లు దేశానికి రెండవ శత్రువు ఇరిగేషను డిపార్టుమెంటు అన్నారు, దానిలో ఏ మాదిరిగా కరప్షను ఉందో ఏమాదిరిగా ఎస్టిమేటు లేకుండా వర్కు లేకుండా బిల్లు చేస్తున్న విషయం వేరే చెప్పనక్కరలేదు. అది శ్రీ సుబ్బారెడ్డిగారికి మిగత మంత్రులకు తెలుసును. గత సంవత్సరంనుంచి కూడా ప్రజలలోను అసెంబ్లీ మెంబర్లలోను తృప్తికరంగా ఉంది. శ్రీ సుబ్బారెడ్డిగారు తెలిసినచోట, ఆయన దృష్టికి వచ్చినచోట తప్పకుండా **action** తీసుకుంటారని, పక్షపాతం చూపించడం లేదనే విశ్వాసం ఉంది. గత సంవత్సరంనుంచి చాలాబాగా చేస్తున్నారు. చేస్తారనే విశ్వాసం ఉంది. రెండు సంవత్సరాలనుంచి ఉప్పు తేరు గురించి శ్రీ రంగరాజుగారు చెప్పారు. అసలు త్రవ్వకుండా బిల్లు ఎలాచేశారో గట్లు త్రవ్వుకొని పోసి బిల్లు చేసుకొన్న సంగతి అందరికీ తెలిసినదే. క్రిందనుంచి త్రవ్వవలసినది పైనుంచి త్రవ్వినందువల్ల 15 గ్రామాలు మునిగినవి. రోజుకి ఆడుగు రెండడుగుల చొప్పున తీసే కొల్లేరు రోజుకి అంగుళం రెండంగుళాలు లేస్తున్నది. అందువల్ల పైరుకి ఎంత నష్టం అవుతుందో చెప్పనక్కరలేదు. ఉప్పు తేరుగురించే కాకుండా ఎర్రకాలువ, కొవ్వాడ కాలువల గురించి ఆలోచించవలసిన అవసరముంది. కేవలం **flood relief** కాదు నోటికివచ్చినపంట పాడు చేస్తున్నది. ఎర్రకాలువ, ఉప్పుతేరువల్ల పోలవరం, కొవ్వూరు, తాడేపల్లిగూడెం, భీమవరం తాలూకాల్లో కొన్ని వేల ఎకరాలు నాశనం అవుతున్నవి. ఎర్రకాలువ ఉప్పు తేరుని సుబ్బారెడ్డిగారి సైములోనే పరిష్కారం చేస్తారని విశ్వాసం ఉన్నది. ఎర్రకాలువ స్కీము గురించి, 3, 4 పథకాలున్నవి. ముంపు వివారణకోసము కేంద్రమునుంచి ఎక్కువ డబ్బు తెచ్చి ఆ స్కీమును అమలులోపెడతారని విశ్వసిస్తున్నాను. నందమూరు దగ్గర అక్విడెక్టవుంది. 7, 8 సంవత్సరాలనుంచి, అది వెడల్పుచేయాలని ఆలోచన ఉంది. దానివి వెడల్పు చేసినట్లయితే ముంపు వుండకుండా నీరు క్రిందకు పోతుందని ఆలోచన. దానిని వెడల్పుచేయించాలని కోరుతున్నాను. కొవ్వాడకాల్వకు ఎన్నో స్కీమ్సు తయారయి ఉన్నవి. గత 2 సంవత్సరాలనుంచి చాలవాటికి **foundation stones** వేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయము వచ్చేవాటిని పూర్తి చేయాలని కోరుతున్నాను. **Electricity** విషయములో డబ్బు కొరత అని చెపుతున్నారు. నూతులద్వారా సాగుఅయ్యేచోట, 50% ఎక్కడయితే **deposit** చేస్తారో అటువంటిచోట, **Upland** ఏరియాలలోను ఇవ్వాలని మనవి చేస్తున్నాను. తక్కువ భూమితో ఎక్కువ ఉత్పత్తికి ఉపయోగపడే ప్రాజక్టులు వున్నవి. గూటాల పంపింగు స్కీము—ఈ స్కీముకు పట్టిసీమ పంపింగు స్కీము అని పేరు పెట్టమని అంటూవుంటాము. ఒక్కొక్క స్కీమువల్ల 6000 ఎకరాలు సాగుఅవుతుంది. ఫలవంతమైన భూములు గోదావరి ప్రక్కన వున్నవి. అటువంటిచోట్ల స్కీములను పూర్తిచేయాలని, **administration**లో జరుగుతున్న అన్యాయాలను అరికట్టవలసినదిగా మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

श्री रामचन्द्र राव देशपांडे (नारायणखेड) :—

अध्यक्ष महोदय। आज जल विद्युत् योजना की मांग के सम्बन्ध में दूसरे मेम्बर्स ने बड़े बड़े सिद्धान्तों को सभा के सामने रखा। लेकिन मैं केवल कुछ महत्वपूर्ण बातें सभा के सामने रखना आवश्यक समझता हूँ।

इसमें कोई दो मत नहीं है हमारे पास चाहे माइनर इरिगेशन हो या मीडियम इरिगेशन हो, बडे प्राजेक्ट्स हों या पावर प्राजेक्ट्स हों इन सबको बनाना जरूरी है और हमको विशेषतः इरिगेशन प्राजेक्ट्स पर ज्यादा से ज्यादा काम करना चाहिए ताकि हमारा उत्पादन ज्यादा से ज्यादा बढ़ सके। लेकिन यह बडे खेद की बात है कि चाहे कोई छोटा-सा इरिगेशन प्राजेक्ट हो या कोई पावर प्राजेक्ट हो कोई भी चीज जब तक गवर्नमेण्ट को रेफर की जाती है तो उसके लिए सेण्ट्रल वाटर पावर कमीशन का हवाला दिया जाता है और हर समय यह कह जाता है कि जब तक सेण्ट्रल वाटर पावर कमीशन का क्लियरेन्स न हो कोई चीज नहीं हो सकती। यह समझमें आनेवली बात नहीं है। साथ ही साथ यह बात भी विचार करने के योग्य है कि चाहे वह कोई छोटी ही योजना क्यों न हो जिसमें कोई अन्तर्राष्ट्रीय सम्बन्ध न भी आता हो तो इसमें भी उसका सम्बन्ध लाया जाता है। यह कोई समझ में आने वली बात नहीं है। मैं उदाहरणार्थ बतलाऊँगा और इस बात को चेरमेन जिला परिषद् मेदक ने भी कहा जो इस सभा के सदस्य हैं ओर अभी एक महिला सदस्य ने भी इस ओर इशारा किया कि नारायण-खेड का जो नल्लावागू प्राजेक्ट है उसके लिए सेकन्ड प्लेन में योजना रखी गई थी जिसके लिए कुछ रखम भी रखी गई थी। उसको फौरी तौर पर होना चाहिए था। लेकिन तीसरे प्लैन में भी उसके लिए कुछ नहीं किया गया। जब मैंने इस सम्बन्ध में मन्त्री महोदय से बातचीत करने की कोशिश की तो यह बतलाया जाता है कि चूँकि गुलहाटी कमीशन की रिपोर्ट आई है, इसमें गोदावरी और कृष्णा का सम्बन्ध आता है इसलिए जब तक वह रिपोर्ट फ्राइनलाइज न हो हम इस बारे में कुछ नहीं कर सकते। समझ में नहीं आता कि नल्लावागू जो नारायणखेड में है उसका कृष्णा और गोदावरी के वाटर से किस प्रकार का सम्बन्ध आता है। और इसको गुलहाटी कमीशन से क्या ताल्लुक है। और वह आने तक इसको रोकने की क्या आवश्यकता है। जब एक चीज को सेकण्ड फाइव इयर प्लान में भी रखा गया था तो समझ में नहीं आता कि उसको सेण्ट्रल वाटर कमीशन और गुलहाटी कमीशन से सम्बन्धित करके इस तरह रोकना कहां तक उचित होगा। ऐसा मालूम होता है कि यह गुलहाटी कमीशन गवर्नमेंट के लिए सर्वरोग निवारण या जिन्दातिलस्मात जैसी कोई चीज है जिसको हर सवाल के जवाब में पेश कर दिया जाता है। ऐसा न करते हुए इस समस्या को जिम्मे-दाराना तरीके पर हल किया जाना चाहिए। ताकि लोगों को सुविधा मिले और देश की

प्रगति हो एक और चीज में आपको बतलाना आवश्यक समझता हूँ। एक और बात जो समझ में नहीं आती वह यह है कि यह कहा जाता है कि नल्लावागू के लिए भी सेण्ट्रल वाटर पावर कमीशन का क्लियरेन्स आना है। आखिर वहाँ से आप किस चीज का क्लियरेन्स चाहते हैं। क्योंकि इसका इनवेस्टिगेशन भी हो चुका है। और इसके लिए सेकेण्ड प्लैन में एलाटमेंट भी हो चुका था। तमाम टेकनीकल चीजें हो चुकी हैं। और अब इस केवल तीन लाख रुपये की स्कीम के लिए इस तरह कई साल लगाये जाएँ तो यह कोई योग्य बात न होगी। और इस तरह से वहाँ की जनता की अधिक प्रगति में रुकावट होगी। इसलिए मैं मन्त्री महोदय से प्रार्थना करता हूँ कि वह जो चीजें खुद ही स्टेट लेवल पर कर सकते हैं उसके लिए सेण्ट्रल कमीशन की रुकावट न पैदा करते हुए उनको जल्द से जल्द पूरा करें।

एक और बात जो विचार करने योग्य है वह यह है कि हमारे पास हाइड्रो एलेक्ट्रिक प्राजेक्ट के सम्बन्ध में इनवेस्टिगेशन की स्कीम थी। लेकिन एक मजेदार बात यह है कि सेण्ट्रल वाटर पावर कमीशन से किन बातों में ओपीनियन लेने की आवश्यकता है इसको न समझते हुए हमारी स्टेट गवर्नमेंट ने प्लान्स बनाए। मैं आपको उदाहरण बतलाऊँ तुंगभद्रा हाइलेवल केनाल और कुनटाला हाइड्रो एलेक्ट्रिक स्कीम के इनवेस्टिगेशन की स्कीम ली गई थी। वह साढे तीन लाख रुपए की स्कीम थी। १९६१ में जब कि श्री जे. वी. नरसिंगराव मन्त्री थे उन्होंने इसके लिए एक डिवीजन भी कायम कर दिया था। दो सब-डिविजन भी बनाये थे। दो असिस्टेंट इंजीनियर और एक एगजिक्युटिव इंजीनियर भी इसके लिए रखे गए थे। जब यह योजना बनाई गई थी तो क्या उस समय गवर्नमेंट के सामने यह बात नहीं थी कि इसके लिए पेरोनियल सोर्स नहीं है, सीजनल सोर्स है...

Mr. DEPUTY SPEAKER : The hon. Minister may take the assistance of some Hindi-knowing Member.

Sri A. C. SUBBA REDDY : My Personal Assistant is taking notes and I will go through it later. He is a man that knows Hindi and he will translate it and as soon as I go home I will go through it.

Mr. DEPUTY SPEAKER : Any member who knows Hindi can assist you, because some of the observations that are being made may be answered by you tomorrow.

Sri A. C. SUBBA REDDY : Everything is being taken down. I am prepared to answer if there is any special point being raised by the hon. Member.

Sri VAVILALA GOPALAKRISHNAYYA : I do not know Hindi and the hon. Minister also does not know Hindi. We have thought of the matter and so are discussing.

Sri RAMACHANDRA RAO DESHPANDE : That would be a bad precedent.

Sri A C. SUBBA REDDY : The hon. Member knows English and he can speak in English.

Mr. DEPUTY SPEAKER : The hon. Minister can take the assistance of any Member also.

श्री रामचन्द्रराव देशपाण्डे : अध्यक्ष महोदय। यह साढे तीन लाख रुपये की योजना थी। और इस पर १९६१ मे फरवरी १९६३ तक काम किया गया। डेढ लाख रुपये की रखम भी इस पर खर्च की गई। और इस पर आज यह कहा जा रहा है कि सेण्ट्रल वाटर पावर कमीशन ने इस पर यह एतराज किया है कि इसके लिए कदम रिवर का पेरोनियल सोर्स नहीं है और इसका सीज़नल सोर्स है। लिहाज़ा इसको नहीं लिया जा सकता। मैं गवर्नमेंट से यह पूछना चाहता हूँ कि क्या अगर पेरोनियल सोर्स न हो तो इससे पावर जनरेशन नहीं होगा। और फिर यह तो बहुत पुरानी स्कीम है जिसे अली नवाज़ जग ने बनाया था। और उसमें यह भी बनाया गया था कि अगर फौरी तौर पर कदम रिवर की स्कीम को पूरा कर लिया जाए और उस पर रेजरवायर तैयार कर लिया जाए तो हमको पेरोनियल सोर्स मिल सकता है। और इस प्रकार हमको ज्यादा पावर मिल सकता है। समझ में नहीं आता कि जब सेण्ट्रल वाटर पावर कमीशन ने एक एतेराज़ कर दिया तो उस पर विचार न करते हुए उसका समाधान न देते हुए उनको सही पोजीशन न बतलाते हुए उनकी बात मान ली गई। और उस स्कीम को रोक दिया गया। हालांकी उस पर डेढ लाख रुपए भी खर्च किए गए। मैं समझता हूँ कि केवल कमीशन के एक एतेराज़ पर उसको मान लेते हुए खामोश बैठ जाना कोई अच्छी बात न होगी।

मझे अपने जिले और अपनी कांस्टीट्वेन्सी के ताल्लुक मे अधिक कहने की आवश्यकता नहीं है क्योंकि दूसरे सम्माननीय सदस्यों ने भी इस बारे में कहा है और एक महिला सदस्य ने भी कहा है। मैं सिर्फ यह बतलाना चाहता हूँ कि माइनर इरिगेशन के तहत कई ऐसे छोटे-छोटे तालाब हैं जिनका सरवे होकर एक ज़माना गज़र चुका है। उनकी लिस्ट बन चुकी है लेकिन उन पर अब तक कोई काम नहीं होता। इसमें बहुत से लूप-होल्स हैं और जैसा कि एक सम्माननीय सदस्य ने बताया इन स्कीम्स को फुट-बाल बना कर इधर से उधर और उधर से इधर फेंका जाता है। उनपर काम कुछ नहीं किया जाता। अगर ऐसा किया जाये तो यह कोई अच्छी बात न होगी। इस पर विचार किया जाना चाहिए।

इतना कहते हुए मैं इजाज़त लेता हूं।

శ్రీ కె. రాజమల్లు (చిన్నూరు): అధ్యక్షా, మినిస్టరుగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ రెండుమూడు విషయాలు వారి దృష్టికి తీసుకురాదలచాను. మనం ఏ లక్ష్యాలను సాధించాలనుకొన్నామో, ఏ సోషలిస్టు వ్యవస్థను స్థాపించాలని అనుకొన్నామో వాటిని సాధించటానికి ఏమార్గాలు, ఏ సూత్రాలమీద ఆధారపడి పని చేస్తున్నామో వాటికి సంబంధించిన విషయాల గురించి మనవిచేయాలనుకొంటున్నాను. దేశం అభివృద్ధిలోనికి రావాలంటే ఇండస్ట్రీస్‌తోపాటు మేజర్, మీడియమ్, మైనర్ ప్రాజెక్టులనుకూడ తీసుకోవాలి. పెద్దపెద్ద ప్రాజెక్టులకయితే ఎక్కువ డబ్బుకావాలి. ఎక్కువ కాలం కూడా పడుతుంది. వాటి రిజల్ట్సు పది, ఇరవై సంవత్సరములతరువాత గాని రావు. ఉదాహరణకు నాగార్జునసాగర్ ప్రాజెక్టును 1955–1956 వ సంవత్సరంలో ప్రారంభించాము. ఇప్పటివరకూ సుమారు 139 కోట్ల రూపాయలు ఖర్చయింది. అది పూర్తి అయ్యేసరికి 200 కోట్ల వరకూ కావచ్చు. 200 కోట్లు ఖర్చు పెట్టినా కూడా దాని ఫలితాలు 20 సంవత్సరాలవరకూ తెలియవు. అంతవరకూ వేచియుండే బదులు ఆ 200 కోట్లతో ప్రతి జిల్లాకు పది కోట్ల చొప్పున కేటాయించి ప్రతి జిల్లాలోను మైనర్ ఇరిగేషన్ను అభివృద్ధి చేస్తే ఈ పదిహేను సంవత్సరాలలో మంచి రిజల్ట్సు రావటానికి అవకాశాలు ఉంటాయి. అందువల్ల దేశంలో అందరికీ పనులు దొరికి, పంటలు అభివృద్ధి అయ్యే అవకాశాలు ఎక్కువగా వుంటాయి. కరువు కాటకాలు దూరంగా పోవటానికి అవకాశములు వుంటాయి. మన పాలసి పెద్దపెద్ద ఇండస్ట్రీస్‌ను, పెద్దపెద్ద ప్రాజెక్టులను ముందుకు తీసుకుపోవాలనేది ఏదోపాతకాలంలో మహారాజులు తలపెట్టిన కార్యాలుగా ఉంటాయి. అవి టూరిస్టు సెంటర్సుగా తయారయి చూసి సంతోషించటానికి పనికివచ్చేటట్లు ఉంటాయి. ఆ పాలసీని వదిలి మైనర్ ఇరిగేషనుకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నాను. దీనిలో మైనర్ ఇరిగేషనుకు 243 లక్షలు ఇచ్చారు. దానిని 4 కోట్లవరకూ పెంచుకోవచ్చునని మంత్రిగారే తమ స్పీచ్‌లలో చెప్పారు. వచ్చు'ను' అంటే ప్రతి తాలూకాకు లక్ష రూపాయలు రావచ్చు'ను'. ప్రతి చెరువుకు 60, 70 వేలు ఖర్చుకావచ్చు'ను' అను అన్నిటికి'ను' 'ను' అని అనుకొన్నంతమాత్రాన అభివృద్ధికాదు. అందుకు కనీసం వచ్చే బడ్జెటు సమయానికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మైనర్ ఇరిగేషనుకు ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలి.

ఇక, రివర్ వాటర్ డిస్‌ప్యూట్ మీద సభ్యులు అనేకరకాలుగా మాట్లాడుతున్నారు. కొందరు ఎమ్.ఎల్.ఎలు రాజీనామా చేయాలని ఎమోషనల్‌గా చెబుతున్నారు. కాని ఆమాట బాధ్యతాయుతంగా చెబుతున్నట్లు లేదు. మనం రాజీనామా చేస్తే మైనూరువారూ చేస్తారు. మహారాష్ట్రీవారూ రాజీనామా చేస్తారు. ఈ విషయాలు చూడటానికి పెద్దలు ఉన్నారు. వారు వీటిని సెటిల్ చేస్తారు. కొందరు సెహరూగారి నాన్ ఎలైన్‌మెంటు పాలసి గురించి చెప్పారు. నాన్ ఎలైనుమెంటు

పాలసీకి, రివర్ వాటర్ డిస్‌ప్యూట్‌కు సంబంధం ఏమిటో నాకు అర్థంకావటంలేదు. ఈ విధంగా కేంద్రానికి వ్యతిరేకమైన వాదం తయారుచేయటంలో ఉద్దేశం నాకు తెలియటంలేదు. నెహ్రూగారు ఉన్నంతకాలం ఎవరికీ పక్షపాతం జరగదు. జరపవలసిన అవసరం వారికిలేదు. మనం అనవసరంగా మన సమస్యను పాడుచేసుకొంటున్నామేమో ననిపిస్తున్నది. ఒక లెటర్ వారికి ఇస్తే వారేదో భయపడి ఏదో చేస్తారని అనుకోరాదు. దేశం అంతా ఒకటే. ఉన్న నీటిని పంచుకోటానికి అందరూ కలసి ఒక ఆలోచనకు రావాలి. మన లీడర్స్‌కు ఆవిషయాలు వదిలిపెడితే వారే సవ్యంగా పరిష్కరిస్తారు. అందువల్ల మనం లేనిపోని బెదిరింపులకు అవకాశం ఇవ్వక, మన నాయకులకు ఈ సమస్యను వదిలిపెడితే వారు మనకు న్యాయం జరిగేవిధంగా పరిష్కరిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. గణేశ్వరరావు (నగరం) : అధ్యక్షా, నీటి పారుదల, విద్యుత్ శాఖా మంత్రి ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ గోదావరి డెల్టాకు సంబంధించి కొన్ని విషయాలు మనవిచేయదలచుకొన్నాను. గోదావరి నదిమీద ధవళేశ్వరంవద్ద 100 సంవత్సరాలకు పూర్వం కాటన్ మహాశయుడు నిర్మించిన ఆనకట్ట తప్పితే ఇతరవిధముల అభివృద్ధికాని, ఆనకట్టలు కాని లేవు. 100 సంవత్సరములకు పూర్వం కట్టిన అది నేడు శిథిలావస్థయందు ఉన్నది. అందుకు రైతులు భయాందోళనలు చెందుతున్నారు. ఆ గోదావరి డెల్టాను అభివృద్ధిపరచాలంటే గోదావరి నదిమీద ధవళేశ్వరంవద్ద బ్యారేజ్ నిర్మాణం తప్ప వేరే గత్యంతరంలేదు. నాట్లు వేసుకొనటానికి నీరు రావటం ఆలస్యమైనా, లేక వరదలు వచ్చినా డెల్టా ప్రాంతం అంతా మునిగి 20 బస్తాలు పండే భూమి 10 బస్తాలు, 5 బస్తాలుకూడా పండటానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. రెండవ పంటకు మార్చి నెలాఖరువరకు నీరు అందటంలేదు. గోదావరి బేసిను మెరకపడటమో లేక నీరు అందకపోవటమో జరుగుతున్నది. ఆ విషయాలన్నీ నీటి పారుదల శాఖా మంత్రిగారు గ్రహించి బ్యారేజ్ నిర్మాణం తప్పక జరిపించితీరుతానని చెప్పినందుకు సంతోషం. కాని దానిని దృష్టిలో పెట్టుకొనైనా బడ్జెటులో నామమాత్రంగానైనా—టోకెన్ గ్రాంటు క్రింద అయినా ఏమీ డబ్బు కేటాయించకపోవటం రైతులకు ఆందోళనకరంగా ఉంది. అందువల్ల ఇప్పుడైనా టోకెన్ గ్రాంటుక్రింద ఏదైనా కేటాయించమని అభ్యర్థిస్తున్నాను. పూర్వం ఉన్న వనరులను మరమ్మతు చేయించి ఇంకా కొంత వరకు పూడిగిస్తే ఇంకా కొన్ని ప్రాంతాలు సాగవుతాయి.

ఉదాహరణకు చెపుతున్నాను. కేశనపల్లి, అంతర్వేది మొదలగు సముద్రపు ప్రాంతభూములు ఉన్నాయి. వాటికి నీటిని కాలవలద్వారా **supply** చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. తక్కువ ఖర్చుతో సుమారు 4 వేలు, 5 వేలు ఖర్చుతోనె, ఆ కాలవలు పూడిగించేపని చేయవచ్చు. ఆ విధముగా ఆ భూములు సాగులోకి

వచ్చి, రెండు మూడు సంవత్సరములలోనే ఎకరాకు 10 బస్తాలు, 20 బస్తాలు పండే అవకాశాలు ఉన్నాయి. వీటన్నింటి విషయంలో ప్రభుత్వము తగు శ్రద్ధ తీసుకొని చేసినట్లయితే, ఆ వెనుకబడిన ప్రాంతముకూడా సాగులోకివచ్చి అక్కడి రైతులు కూడా బాగుపడడానికి వీలవుతుంది. అక్కడ **assessed waste** బంజరుభూమి చాలా ఉన్నది. దానినికూడా సక్రమమైన మార్గాలలో అభివృద్ధిలోకి తీసుకురావలసిందని, వాటికి ఇదివరకే p'ans వేయబడి ఉన్నాయి గనుక వాటిని అమలుపరచవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత వ్యవసాయానికి నీటిపారుదల ఎంత అవసరమో, మురుగునీరు పోవడంకూడా అంత అవసరము. ఎంత నీరు **supply** చేసినప్పటికినీ, అధికవర్షాలవల్ల వచ్చిన మురుగు నీటి ముంపు లేకుండా చేయకపోయినట్లయితే ముంపువల్ల పండినపంట అంతా నష్టమైపోతుంది. కనుక అధికవర్షాలవల్ల వచ్చిన ముంపును సముద్రంలోకి పెట్టడానికి ఎక్కువ శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. లేకపోయినట్లయితే, ఆ నీరు ఇచ్చినటువంటి ప్రయోజనం లేకుండా పోతుంది. ఆ ముంపువల్ల భూములన్నీ **submerge** అయిపోయి చివరకు పండనిదై పోతుంది. అందువల్ల, ఈ విషయములో ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధవహించి ప్రత్యేకంగా మురుగు నీటి పథకాలను అమలుపరచవలసిందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా ప్రాంతములో వరద నివారణ పథకంక్రింద ఏటిగట్టులను ఎత్తుచేసే దానికోసము ఇంచుమించు 2, 3 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. చాలాసంతోషము. అక్కడ ప్రజలందరు చాలా సంతోషంగా ఉన్నారు. కాని, ఆ ఏటిగట్టులపైనుంచి వచ్చే మురుగుకాల్వలను గోదావరిలోకి పోయేటట్లు **outward sluices** కట్టలేదు. ఆవి కట్టనందువల్ల, ఆవరద నీరు అంతా ఆ చేలలోకి వచ్చేసి ముంపు యధారీతి ఎక్కువగా అయిపోయింది. పైగా దిగడానికి, ఒకటే ఓట దిగకపన్నందువలన ఎక్కువ ఇబ్బంది పడుతున్నారు. కనుక కేవలం కట్టను గట్టులను ఎత్తుచేసినంత మాత్రాన ప్రయోజనం లేకుండా ఉన్నది. కాబట్టి ఆ **outward sluices** కూడా కట్టడానికి ఏర్పాటు చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విషయం గురించి ఇదివరకే సోదరసభ్యులందరు చెప్పుతున్నప్పటికీ ప్రభుత్వము తగిన శ్రద్ధ వహించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయంలో తగిన శ్రద్ధ వహిస్తారని ఆశిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు అర్పిస్తూ విరమించుకుంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) : అధ్యక్షా, ఈ **Irrigation and Power Demand**ను ప్రతిపాదిస్తూ గౌరవనీయ మంత్రిగారు ఇచ్చినటువంటి ఉపన్యాసమును చదువుతూవుంటే, ఇది మూడవ పంచవర్ష ప్రణాళికలో అభివృద్ధిని సాధిస్తున్నామా లేక అదివరకు సాధించుకున్న అభివృద్ధిని ఇప్పుడు సర్దుబాటు చేసుకొని తిరిగి తిరోగమనం దారిపడుతున్నామా అనేదే ప్రతివారికి ఒక ప్రశ్నగా కనిపిస్తున్నది. **Major irrigation**కు సంబంధించినంతవరకు మంత్రిగారు స్పష్టంగా తెలిపిచ్చారు. ఈ **spill-**

over schemesను పూర్తి చేసుకోగలుగుతామా లేదా అనే సందేహం వారు ఇచ్చిన లెక్కలనుబట్టి, వారుచెప్పిన మాటలనుబట్టి స్పష్టమవుతున్నది. కొత్తది నడిపించుకోవడానికి ఏమీలేదు. అదేవిధంగా electricityలో కూడా తమరు పరిశీలిస్తే మూడవ పంచవర్ష ప్రణాళికా కాలం వచ్చినతరువాత మనం సాధించిన అభివృద్ధి ఏది అంటే, ఇదివరకు పది bulbs ఉన్నచోట, ఆరు bulbs తీసివేసి, నాలుగు bulbs తోనే కాలక్షేపం చేయమని ఇచ్చినటువంటి సందేశమే ఈ మూడవ పంచవర్ష ప్రణాళికలో మనము సాధించిన ప్రథమ ఫలితము. అందువలన, electricityలో చూచినా, irrigation schemesలో చూచినా, మనము పూర్తి చేయగలుగుతామని అనుకొన్నటువంటి స్కీములు పూర్తి చేయలేకపోవడమూ, పూర్తి చేయలేనివి పూర్తి చేసుకోడానికి ప్రయత్నిస్తూ ఉండడము, ఆ ప్రయత్నం కూడా సగము సగమే నడిపించుకొనే దౌర్భాగ్య పరిస్థితి మనకు ఏర్పడిందని స్పష్టంగా రుజువవుతున్నది. మంత్రిగారి ఉపన్యాసంవల్ల, చెప్పిన లెక్కలవల్ల, దీనినిబట్టి ఈనాడు ప్రణాళికా విధానం పూర్తిగా విఫలమైనది, నిష్ప్రయోజనమైనది అని రుజువు చేయడానికి ఇది ఒక ప్రబలమైన మరొక తార్కాణమని నేను మనవి చేస్తున్నాను. ఈ ప్రణాళికా బద్ధంగానే కేంద్రప్రభుత్వము శాశ్వతంగా ఈ నదీజలాలగురించి మీరు నిరంతరం తగువ్యవహారాలాడుతూ ఉండండి, మేము చూస్తూ ఉంటాము అని చెప్పడం ఇది ప్రణాళికబద్ధములో ఉన్నటువంటి అంతరార్థమో, గూఢార్థమో, పరమార్థమో అది మీరు పరిశీలించాలి. మొత్తంమీద 1951 సంవత్సరంలో చేసుకొన్నటువంటి agreement అసలేదు అన్న ప్రతిపాదనపై గుల్హాతీ కమీషన్‌ను వేయడము కేంద్రప్రభుత్వముయొక్క ఉద్దేశమేమో దురుహ్యంగా ఉంది. కొన్ని ప్రభుత్వాలు 1951లో చేసుకొన్నటువంటి agreement గురించి, 1961లో దానితో నిమిత్తంలేదని ఏదైనా ఒక పార్టీవారు, ఆ agreementకు సంబంధించినటువంటి భాగస్తులు అంటే, కేంద్రప్రభుత్వము దానిని ఈరోజుగుర్తించి, ఒక Commisionను వేసిందంటే ఈరోజు గుల్హాతీ కమీషన్ చేసిన రిపోర్టుగాని తద్వారా కేంద్రప్రభుత్వం ఇచ్చిన తీర్పో లేకపోతే అవసరానికో, ఆపదలకో లేకపోతే మరొక భయానికో లోబడి ఈనాడు ప్రభుత్వాలు ఏదైనా తీర్పు చేసుకోగలిగితే, 1951 agreementకు ఛిన్నముగా, దానిని పాటించవలసిన అవసరం ఆంధ్రప్రభుత్వానికి గాని రాబోయే ఆంధ్రప్రభుత్వాలకుగాని ప్రజలకుగాని ఉంటుందని చెప్పడానికి ఎవరికి, ఏవిధమైన హక్కులేదని ఉండవలసిన అవసరంలేదని నేను మనవిచేస్తున్నాను. 1951 లో చేసుకొన్న ఒప్పందాలకు 1961లో నిమిత్తం లేకపోవడము, 62లో, 63 లో చేసుకొన్న ఒప్పందాలకు 64 లో నిమిత్తం ఉండవలసిన అగత్యంలేదు, ఉండదనే సంగతి గుర్తించుకొని కేంద్రప్రభుత్వము వ్యవహరించవలసిన అవసరం ఉన్నదని మాత్రం నేను స్పష్టంగా మనవి చేస్తున్నాను. ఇది చాలా తప్పుడు పద్ధతి. ప్రజాస్వామ్యమైనటువంటి ధర్మాలకు, మరి రాజకీయంగా ప్రభుత్వాలు చేసుకొన్నటువంటి గౌరవప్రదమైన—మాజువాణిగాదు—వ్రాసుకొని సంతకాలు పెట్టినటువంటి agreementsకే ఈరోజు

తావు లేనప్పుడు, ఇక భవిష్యత్తు అది ప్రజాస్వామ్యమో, మరొకవర్గ ప్రజాళికో, చంద్ర మండల ప్రయాణమో అర్థంకాకుండా ఉన్నది. ఇది చాలా అభివృద్ధి నిరోధకమైన పద్ధతి అని మాత్రము నేను మనవిచేస్తున్నాను. దానిని గవర్నమెంటు పునరాలోచన చేయాలి. 1951లో చేసుకొన్న ఒప్పందాలలో ఏవైనా మార్పులో చేర్పులో చేసుకోవచ్చు. ఇదిగో ఈ రాష్ట్రీయములో ఇంతభాగము తీసివేయబడినది, ఫలానా రాష్ట్రీయములో ఇంతభాగము కలప బండింది కాబట్టి ఆ భాగానికి, ఆ ప్రాంత జనాభాకు సంబంధించినంతవరకు ఏదైనా ఎక్కువ తక్కువ చేసుకోవడం అనేది సబబైనటువంటి సాంప్రదాయము గాని అసలే 1951 ఒప్పందము లేదు, దానితో మాకు నిమిత్తం లేదని రాష్ట్రీపభుత్వాలు వాదిస్తూ ఉండడము. ఆ వాదనను గుర్తించుకొని తదనుసారముగా మన Central Water and Power Commission అయితేనేమి, Planning Commission అయితేనేమి, కేంద్రప్రభుత్వము అయితేనేమి నాటకం ఆడడం జరుగుతున్నది. ఇది ఒక నాటకముగా ఉన్నదని మాత్రం చెప్పవలసియున్నది. ఈ ప్రభుత్వాలయొక్క సలహాలనిగాని సాంప్రదాయాలనిగాని, చెప్పేదానికి వీలులేదు. ఇది చాలా ప్రధానమైన సమస్య, ఈ సమస్యపై ఈ సమావేశములోనే ఇటీవల ఒక ప్రశ్నకు సమాధానము చెప్పుతూ మన Irrigation మంత్రిగారు ఒకవేళ ఏదైనా ఒప్పందాన్ని చేసుకోవలసి వస్తే మేము ముందు శాసనసభకు చెప్పి చేస్తాము—అని ఒక ప్రకటనచేసారు. అది చాలా భయము కలిగిస్తున్నదని మాత్రం నేను మీకు మనవి చేయదలచుకొన్నాను. 1951 వ ఒప్పందానికి ఈ ప్రభుత్వము కట్టుబడి ఉంటుందని మన ఈ శాసనసభలోనే క్రిందటి మంత్రివర్గము అధికారికంగా ఒక తీర్మానం ఏకగ్రీవంగా చేసిఉన్నది. ఆతీర్మానాన్ని తిరగదోడడానికి ప్రయత్నం మళ్ళీ ఇప్పుడు ఉన్న మంత్రివర్గంలో ఉన్నదనే సూచనలు మొన్నటి వారి సమాధానములో కనపడుతున్నాయి. ఇది చాలా ప్రమాదకరమైన విషయము. ఏవైనా చేసుకోవలసివస్తే మళ్ళీ చెప్పుతాము అంటే కొన్ని మార్పులు మేము చేసుకోడానికి సిద్ధపడడము సుమా అని మళ్ళీ చెప్పడమా, ఇది మంత్రివర్గము అప్పుడే నిర్ణయించిందా లేదా అనేది సంశయాస్పదంగా ఉన్నది. ఇది చాలా తప్పుడు పద్ధతి. 1951వ తీర్మానానికి భిన్నంగా నడిచేదానికి ఈ ప్రభుత్వానికి హక్కులేదు అని నా మనవి. అయితే, వారి మొన్నటి సమాధానము చూస్తే, మా పార్టీకి majority ఉన్నది, discipline అనే పేరుతో మా ఇష్టంవచ్చిన తీర్మానాన్ని మేము చేసుకొన్నా, దానిని ఒప్పించుకొనే అవకాశం మాకు ఈ శాసనసభలో ఉన్నది, అది ఎవరు కాదంటే వాళ్ళే పోతారు అనేటటువంటి ధోరణి ఇప్పుడు మంత్రివర్గంలో ఉన్నదేమోనని సంశయించవలసిన అవకాశం మొన్న సమాధానంలో కన్పడుతున్నదని మనవి చేస్తున్నాను. అటువంటి సూచన జరిగితే చాలా ఆంధ్రప్రజానీకానికే కాగు;— అధ్యక్షా, మొన్న తమకు తెలుసును, బడ్జెటు general debateలో ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పుతూ "ఆంధ్రత్వం మాలో లేదని శంకించుకోవడం—" ఆంధ్రత్వం గాని, దేశభక్తి గాని ఎవరిలో గాని

ఈ వంశధార ప్రాజెక్టు కడతామని చెప్పే పరిస్థితిలోనే ఉన్నదిగాని, దానికి ఈరోజు వరకు ఒకరూపం రాలేదు. ఎప్పుడో— బ్రిటీష్ సామ్రాజ్యవాద కాలంలో— మేం అందరం పుట్టకపూర్వం— వందఏళ్ళ క్రిందట— ఏ శుహూర్తాన, ఏమహానుభావుడు ఈ పేర్లు ప్రకటించాడో గాని— ఈ రోజువరకు దీనికి అతీగతీలేదు. వందేళ్లు గడిచిపోయినాయి. ఇదివరకు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోగాని, ఆంధ్రరాష్ట్రంలోగాని; ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లోగాని— విశాఖజిల్లా వచ్చిన ప్రతి మంత్రికూడా "వంశధారప్రాజెక్టు తయారైపోతుంది; మీకు ఫరవాలేదు— ఆ ప్రాజెక్టు చేసిపెడతాము" అని అక్కడి ప్రజలకు చెబుతూనే వస్తున్నారు. కొంతకాలం పొరుగునవున్న ఒరిస్సావారి అబ్జక్షన్ వల్ల వంశధార విషయం వెనక్కు వెళ్ళింది- ఇప్పుడు మన రాష్ట్రంలోనే ఎవరో రైతులు అబ్జెక్షన్స్ పెట్టారు కాబట్టి మేము ఆపుచేశామని మొన్న ముఖ్యమంత్రిగారు మన శాసనసభలో సెలవిచ్చారు. ఆర్థికమంత్రిగారు "దానికి టెక్నికల్ శాంక్షన్ రాగానే కడతా"మంటున్నారు. ఈ "టెక్నికల్ శాంక్షన్ రాగానే" అనేమాట ఎన్ని పంచవర్ష ప్రణాళికలకాలం అయినతర్వాత చెప్పటానికి అవకాశం లేకుండా, పని ప్రారంభిస్తున్నామని చెప్పే అవకాశం కలుగుతుందో తెలియదు. ప్రథమ పంచ వర్ష ప్రణాళికాలంలోకూడా "టెక్నికల్ శాంక్షన్ రాగానే" చేస్తామన్నారు— 2 వ ప్రణాళికలో కూడా అదేమాట చెప్పారు- ఇప్పుడు మూడవ ప్రణాళికాలంలో కూడా అదేమాట చెబుతున్నారు- టెక్నికల్ శాంక్షన్‌కు ఎన్ని పంచవర్ష ప్రణాళికలు ఉండాలో అర్థంకావటంలేదు. ప్రతివిషయంలో అబ్జక్షన్స్ ఉంటాయి. దానివల్ల లాభం కలిగేవారు కావాలంటారు— నష్టం కలిగేవారు అబ్జక్షన్స్ పెడతారు; అన్నది అందరికీ తెలుసు. శ్రీకాకుళంజిల్లా నార్త్-ఈస్టు మూలలోపడిఉన్న జిల్లా. ఆజిల్లాలోని టెక్కలి తాలూకా యావత్తూ; నర్సన్నపేట తాలూకాలోని మెట్ట ప్రాంతాలు ఎప్పుడూ కరువు కాటకాలకు గురౌతున్న ప్రాంతాలు. వాటికొరకు పదిఏళ్ళక్రిందటనే ఆలోచించబడిన ప్రాజెక్టు— ఈ వంశధార ప్రాజెక్టు, మనకు స్వరాజ్యం వచ్చిన 15 సం॥ తర్వాతకూడా "టెక్నికల్ శాంక్షన్ వస్తే మేంచేస్తాము; ఆది పరిపాలనలో ఉంది" అంటే ఇది నిజంగా ప్రభుత్వానికి చేయాలనే ఉద్దేశం ఉందా ? లేక సెంట్రల్ వాటర్ పవర్ కమీషన్ వారియొక్క ఇష్టాఇష్టాలకు లోబడి మన ప్రభుత్వం నడవటమంటే— మన శాసనసభ్యులు ఈ శాసనసభలో ఈ సమస్యలు చర్చించుకోవటం దండుగ అని నేను మనవిచేస్తున్నాను. మనకు ఉన్నడబ్బు మనం వినియోగించటానికే అవకాశం ఉండాలి. ఇక్కడ ఉన్నటువంటి ఇరిజనీర్స్ టెక్నికల్ నాలెడ్జి లేనివారా ? వారికి మంచిచెడులు తెలియవా ? సెంట్రల్ వాటర్ పవర్ కమీషన్‌లో ఎపాయింట్ కాగానే ఆయన చందర్లోకంలోంచి దిగివచ్చినట్టువంటి ప్రత్యేకమైన స్పెషలిస్టు అవుతారా ? ఎందుకు ఈవిధంగా కావాలని, ఆవాంతరాలు అభ్యంతరాలు పెట్టి దేశంలో క్షోభ పుట్టిస్తారు ? ఆంధ్రదేశంలో మొత్తం భారత దేశమంతటికీ ఆహారం సప్లయి చేయగలిగిన అవకాశాలున్నాయని; ఆంధ్రదేశానికివచ్చే

ప్రతి కేంద్రమంత్రి బ్రహ్మాండమైన ఉపన్యాసాలు ఇస్తారు– పార్లమెంటులో చెబు తారు– కాని అందుకు అవసరమైన, కావలసిన, నీరుమాత్రం మీరు ఉపయోగించుకో టానికి వీలులేదని చెప్పటం– ఆ నీరు సముద్రంలో కలుపుతామనే ధోరణిలో వ్యవహ రించటం చాలా అన్యాయం. "మా దాహం తీర్చటానికి మంచినీరు 5 T.M.Cలు ఇవ్వటానికి మైసూరువారు ఒప్పుకున్నారు; మహారాష్ట్రవారు ఒప్పుకున్నారు; మీకేమి ఇబ్బంది ?" అని మద్రాసువారు అడిగితే "అయ్యో– దాహానికి కావాలంటే మేం తప్ప కుండా ఇస్తామని" సెలవిచ్చినట్లుగా మన ముఖ్యమంత్రిగారు మొన్న బడ్జెటుపై చర్చలో మాట్లాడుతూ తెలియజేశారు. అది మంత్రిమండలి అంతాకలిసి చర్చించుకొని చేసిన నిర్ణయమో, లేక "వారికి మంచినీళ్ళు ఇవ్వటానికి తప్పేముంది?" అని ఉదార హృద యం కలిగిన మన ముఖ్యమంత్రిగారికి పుట్టిన ఆలోచనో నాకు తెలియదు– తప్పకుండా దాహం కలవారి దాహం తీర్చటం అవసరమే– గోదావరిపై రామపాదసాగర్ ప్రాజెక్టు కట్టి దానిద్వారా వచ్చే నీళ్ళతో శ్రీకాకుళంజిల్లాను తేలిస్తాం అని ఇనివరకు బ్రహ్మాండ మైన ఉపన్యాసాలు చేశారు. అది ఈనాడు గాలికిపోయింది. వంశధారకే దిక్కు– లేకపోతే– గోదావరినుండి నీరుతెచ్చి శ్రీకాకుళం జిల్లావారికి ఇస్తారని ఎవరూ భావించ టంలేదు. మద్రాసుకు దాహానికి నీరు సప్లయి చేయాలనుకొన్నప్పుడు– కనీసం మన రాష్ట్రంలో మంచినీటి కొరత ఉన్నప్రాంతాలలో ఆకొరతి తీర్చాలనే కనీసధర్మం ఈ ప్రభుత్వం పాటిస్తుందా ? లేదా ? అన్నదే మా ఆతురత– మా ఆందోళన. అది దయచేసి స్పష్టపర్చాలని నేను మనవి చేస్తున్నాను.

మన కాలవ మద్రాసుకు తీసుకువెళ్లుతున్నప్పుడు దోవలోఉన్న తాలూకాలవారు, గ్రామాలవారు ఊరుకుంటారా ? వారు ఒక చేదెడు నీరు అయినా తీసుకోకుండా విడిచి పెడతారా, దానిని గురించి కంగారుపడనక్కరలేదు అన్నారు. మొన్ననే లక్ష్మణ స్వామి మొదలియార్ గారు, ప్రకటన చేశారు. మేము tubes ద్వారా నీళ్లు తీసుకు వెళ్ళడానికి plan వేస్తున్నాము అన్నారు. Tubes ద్వారా నీరు మద్రాసుకు తీసుకు పోతూ ఉంటే ఈ tubesకు ఎక్కడ కన్నంపెట్టాలో, ఎక్కడ sub tubes పెట్టాలో, దానికి ఏవిధమైన ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందో మేము ఆలో చించలేకపోతున్నాము. పశ్చిమ గోదావరి జిల్లాలో చింతలపూడి తాలూకా పరిశీ లించినా, కృష్ణాజిల్లా నందిగామతాలూకా పరిశీలించినా, గుంటూరుజిల్లాలో పల్నాడు వగైరా తాలూకాలు, నెల్లూరుజిల్లాలో మెట్టతాలూకాలు స్వరాజ్యంవచ్చి 15 సంవత్స రాలు అయినా, చేరెడు మంచినీళ్ళు లేకుండా అలాగే లక్ష్మణా అని ఏడుస్తున్నటువంటి గ్రామాలు వేలకొలది ఉన్నాయి. లక్షలమంది ప్రజలు అఘోరిస్తున్నారు. మద్రా సుకు దానిం చేయడంతో పాటు, మనరాష్ట్రంలో ఉన్న మెట్టప్రాంతాలలోని గ్రామాలకు కూడ మంచినీటి కటువు తీర్చడానికి ఒకప్రణాళిక కార్యక్రమం రూపకల్పన చేస్తే అది న్యాయం అవుతుంది. ఎవరో అడిగారు, మనకు లేకపోతే లేకపోయిందిలే, అడిగినవారికి, భిక్షకులకు మనం అన్నం పెడితే చాలు అని– భిక్షకులు అన్నమాట

క్ష్యించాలి. వేరే ఉద్దేశ్యముతో అన్నదికాదు. వారికి అవసరం ఉన్నది. వారు అడుగుతున్నారు. వారు అడగడం న్యాయమే. కాని మనమొక్క- అవసరాలను తీర్చుకొని ఇతరుల అవసరాలు గురించి కార్యక్రమం ఆలోచించడం మంచిది. 5 T.M.C. supply అనేది cabinet తీర్మానమా లేక ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఇప్పుడు ఆలోచిస్తున్న ఆలోచనా ? దయచేసి ఈ విషయమై సభకు విపులంగా తెలియజేయ వలసిందిగా మంత్రిగారిని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. వెంకటరెడ్డి (ఉదయగిరి) : అధ్యక్ష మహాశయా, నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ప్రవేశపెట్టిన Demandsను బలపరుస్తూ మీ ద్వారా వారికి కొన్ని విషయాలు విన్నవించదలచుకున్నాను. ఏదేశం అయినా అభివృద్ధి చెందాలంటే ముఖ్యమైన ఆధారాలు-వ్యవసాయము, పరిశ్రమలు అనే విషయం అందరికి తెలిసినదే. వ్యవసాయం అభివృద్ధిచెందాలంటే, అధికంగా పంటలు పండించాలంటే దానికి జీవనాడి నీటిపారుదల. ఆ నీటిపారుదలకూడ రెండువిధాలుగా లభ్యం అవుతుంది. మొదటిది పెద్దపెద్ద పాత్రిజెక్టులు కట్టుకొని ఆ పాత్రిజెక్టుల ద్వారా నీటిపారుదల చేసుకోవడం, రెండవది, విద్యుచ్ఛక్తి ద్వారా లోతు బావులనుండి uplandsకు నీళ్ళు తీసుకు పోయి, అక్కడనుంచి నీటిపారుదల చేసుకోవడం. మొదటిది కుడిచెయ్యి అయితే రెండవది ఎడమచెయ్యి అని చెప్పవచ్చు. ప్రతిరాష్ట్రంలో, ప్రతిజిల్లాలో అన్నిచోట్ల ప్రాజెక్టులు కట్టుకొనే అవకాశం ఉండదు. ప్రాజెక్టులు కట్టి ఇంతకముందునుంచి సాగుదల అవుతూ చాలచోట్ల అభివృద్ధికరంగా ఉండే ప్రాంతాలు ఉన్నాయి. ఇంకా కట్టేదానికి అవకాశాలు ఉన్నప్రాంతాలు కొన్ని ఉన్నాయి. కాబట్టి బొత్తిగా ప్రాజెక్టులు కట్టడానికి ఏమాత్రం అవకాశం లేనటువంటి ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వాలి. బావులనుంచి మోట వేసుకొనే పద్ధతి మాన్పించి విద్యుచ్ఛక్తి ద్వారా నీటి పారుదల సౌకర్యం కలిగించాలి. ఎక్కడైతే నీటిపారుదలకు అవకాశం ఉన్నదో, ఎక్కడైతే assessed projects ఉన్నాయో అక్కడనే electricity కూడ పూర్తిగా ఇస్తున్నారు. ప్రభుత్వానికి ఈదృక్పథం మారి ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు priority ఇచ్చి electricity supply చేయాలి అనే ఉద్దేశ్యానికి వస్తే తప్ప, లేకుంటే ఏనాటికి అవి బాగుపడవు అని మనవి చేస్తున్నాము. డెల్టా ప్రాంతంలో 9 మాసాలు నీళ్ళు వస్తాయి. తరువాత మూడుమాసాలకు electricity కావలసి వస్తుంది. అక్కడ వడ్లు విపరీతంగా పండుతున్నాయి కాబట్టి అక్కడ factory పెట్టుకోవడానికి electricity కావాలి అంటే, పలకాల వాడకం దగ్గరనుంచి అన్ని విషయాలలో అవసరాలు ఉండవచ్చు. కాని వేమాత్రం అవకాశం లేకుండా మొండి చేతులతో అల్లాడుతూ చచ్చేవానికి కనీసం ఎడమచెయ్యైనా ప్రసాదిస్తే తప్పు బాగుపడడానికి అవకాశం ఉండదు. నెల్లూరుజిల్లా అనగానే బాగా అభివృద్ధిచెందిన ప్రాంతం అని చాలమంది అభిప్రాయపడతారు. నిజంగా అటువంటి అభివృద్ధిచెందిన

ప్రాంతాలు ఏ రెండు మూడు తాలూకాలో ఉన్నాయి. మిగతా తాలూకాలన్నీ చాల వెనుకబడి తెలంగాణా ప్రాంతం మాదిరిగా చాల బీదప్రాంతాలుగా ఉన్నాయి. ఆ ప్రాంతాలలోకూడ కనిగిరి, ఉదయగిరి తాలూకాలు తీసుకుంటే చాల వెనుకబడి ఉండటమే కాకుండా కనిగిరి తాలూకాలో కొండలు గుట్టలతో upland గా ఉన్న ప్రాంతం, ఉదయగిరి తాలూకాలో అదేమాదిరిగా ఉండే ప్రాంతం రెండింటిని కలిపి నా నియోజకవర్గం ఏర్పరిచాను. ఆ నియోజకవర్గంలో పూజ్యులైన మంత్రిగారు, వాతు మంత్రి కాకముందు మారుమూల ప్రాంతాలన్నీ దర్శించారు. ఇవన్నీ బాగుపడాలంటే వేరేమార్గం ఏమీలేదు. పిటిపారుదలకు ఎటువంటి అవకాశంలేదు. Electricity ఇస్తే తప్ప బాగుపడే దానికి అవకాశం ఉండదు. ప్రభుత్వంలో పలుకుబడిని ఉపయోగించి అయినా సరే మీకు electricity వచ్చేదానికి ప్రయత్నం చేస్తానని వారు చెప్పి నందుకు ఎంతో కృతజ్ఞులై చాలమంది ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. కాని ఇప్పుడు నిరాశ వస్తున్నది. 1/8 వంతు contribution ఇస్తేతప్ప priority ఇవ్వము, ఆ ప్రాంతాలకు electricity ఇవ్వడానికి వీలులేదు అని చెపుతున్నారు. 1/8 వంతు contribution అనేది డెల్టా ప్రాంతంలో, అభివృద్ధిచెందిన ప్రాంతాలలో ఉండే వాళ్ళు ప్రతిపాదించారా అనే అనుమానంకూడ వస్తున్నది. ఇంతకుముందు ఇటువంటి contribution లేకుండా పొందివారు. ఈనాడు ఈ contribution వల్ల కేవలం అభివృద్ధి చెందిన ప్రాంతాలవారు మాత్రమే పొందడానికి అవకాశం ఉంటుంది. ఈ మాదిరిగా అయితే గవర్నమెంటుకు లాభసాటిగా ఉంటుంది కాబట్టి గవర్నమెంటు తప్పకుండా ఈ proposal ఒప్పుకొంటుందనే ఉద్దేశ్యంతో ఈ proposal చేశారు అనే అనుమానంకూడ వస్తున్నది. ఈ మాదిరిగా చేసేదానికంటే వెనుకబడినప్రాంతాలవారు నోచుకోలేదు. మీకు electricity ఇచ్చేదానికి వీలులేదు, మీరు పూర్వ జన్మలో పాపం చేసుకున్నారు అంటే అంతటితోనే తృప్తిపడవచ్చు గాని ఈమాదిరిగా 1/8 వంతు contribution చెల్లించుకోవాలంటే మాత్రం ఒక్క గ్రామానికికూడ వేసేదానికి వీలుకాదని మంత్రిగారికి వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను– వారు మంత్రివర్యులు అవడం నెల్లూరుజిల్లా వారందరికి చాల సంతోషదాయకము. అయితే electricityకి మంత్రి అయినందుకు నాబోటివాళ్ళకి కొంతమందికి బాధాకరంగా ఉన్నది. విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు కాకుండాపోయి ఉంటే ప్రభుత్వంలో ఆయన పలుకుబడిని ఉపయోగించి, తగవులాడి అయినాసరే వెనుకబడిన ప్రాంతాలకు electricity వచ్చే ఏర్పాటు చేసేవారు. ఇప్పుడు వారే ఆమంత్రి అయినారు. అందులో మా నియోజకవర్గం నెల్లూరులోనిది. అందువల్ల కొంత delicacy feel అయి ఇటువంటి సౌకర్యంకలుగజేయకుండా పోతున్నారనే భయం కలుగుతోంది. కేవలం స్వార్థంతో మా నియోజకవర్గానికి మేలు కలుగజేయాలని మాట్లాడడంలేదు.

రాష్ట్రంలో ఏ జిల్లాలో అయినా సరే, ఏ నియోజకవర్గంలో అయినాసరే, పూర్తిగా వెనుకబడి ఉంది. నీటిపారుదలకు ఎటువంటి అవకాశం లేకుండా ఉన్న ప్రాంతాలకు priority ఇచ్చి, వాళ్ళకు electricity ఇచ్చినతరువాత డెల్టా ప్రాంతాలకు ఇవ్వాలి. ప్రభుత్వం ఆ policyని మార్చి అయినాసరే, నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖమంత్రి, ముఖ్యమంత్రి మిగతా మంత్రులు చర్చించి ఈ విషయాన్ని నిర్ణయిస్తే తప్ప లేక పోతే బాగుపడడానికి అవకాశం ఉండదు. పోయిన డిశెంబరు నెలలో ముఖ్యమంత్రి గారు నా నియోజకవర్గంలో మారుమూల ప్రదేశం చూడకపోయినప్పటికి కొంత ప్రాంతం చూచి చాల వెనుకబడిన ప్రాంతం అని ఒప్పుకొని కొంత సహాయం చేస్తామని చెప్పినందుకు ఎంతో కృతజ్ఞులము. మోట బావులలో ఎంతో లోతునుంచి తోడుకుంటూ రు. 1000, 2000 లు పెట్టి జత ఎద్దులు కొని వ్యవసాయం చేస్తూఉంటే గిట్టుబాటుకాక దాదాపు 30% కంటె ఎక్కువే ఇతర రాష్ట్రాలకు, ఇతరజిల్లాలకు వలస పోయి బ్రతుకుతున్నారు. మా ప్రాంతంలో ఒకసామెత ఉన్నది. డబ్బు ఏవిధంగాను ఖర్చు కాకుండాపోతే వ్యవసాయం పెట్టమన్నారు. ఏమాత్రం economicగా లేకుండా వ్యవసాయంతో క్రుంగిపోయి చాల బీద కూలీలుగా ఇతరదేశాలకు వలస పోయే పరిస్థితి ఏర్పడుతున్నది. దీనిని నివారించాలంటే ఆప్రాంతానికి priority ఇచ్చి electricity supply చేస్తే తప్ప వేరే మార్గంలేదు. నీటిపారుదల సౌకర్యాలు చూసుకుంటే– కనీసం 4, 5 వందల ఎకరాలకు పారుదల గలిగిన చెరువు ఒక్కటి కూడ లేదు. అంతా minor irrigation క్రిందనే జరుగుతున్నది. చిన్న చిన్నవి 200 ఎకరాలు, 100 ఎకరాలకు పారుదల అయ్యే చెరువులే. అవికూడ కొద్దిగా ఉన్నాయి. 400 ఎకరాలకు పారుదల అయ్యే చెరువు ఒక్కటికూడ లేదు. ఒక్క పంజగొండ తప్ప, పంజగొండ reservoir తలుచుకుంటే చాల భయంకరంగా ఉన్నది. పాలేటి మీద కట్టారు. 1957–58లో పూర్తిచేశారు. పూర్తిగా finalise కాకముందే అది కొట్టుకుపోయింది. Experimental basis మీద చేశారట. Contractor నైపుణ్యం వల్లనో, ఇంజనీరింగ్ శాఖయొక్క supervision బాగా ఉండనందువల్లనో అది తరువాత కొట్టుకుపోయింది. ఆది కప్పిపెట్టేదానికోసం regulator కట్టారు. Regulator ద్వారా చెరువు నిండినప్పటికి ఒక నెలలోపలనే ఆనీళ్ళు అన్నీ కారిపోతున్నాయి. ఏదైన ప్రాజెక్టు కడితే క్రింద ఉండే పల్లెలన్నీ బాగుపడతాయి. ఈనాడు ఆ పల్లెలన్నీ నాశనమైనాయి. అభివృద్ధికోసం అంతో ఇంతో ఖర్చుపెట్టి భూములను మరమ్మతు చేశారు. నీళ్ళు ఏమాత్రం లేకపోవడంతో క్రుంగిపోయి ప్రజలంతా నాశనమైపోయినారు. పారుదల 500; 600 ఎకరాలకు ఉన్నదని చెపుతున్నారు. అయిదారు వందలు కాదు. 40 ఎకరాలు, 50 ఎకరాలకు మించిలేదు. మిగతా అయిదువందలు ఎక్కడిది అంటే– కంకణంపాడు అని పాత చెరువు ఒకటి

ఉన్నది. దాని supply channel క్రింద నీరు సరఫరా చేయవలసి ఉన్నది. నిజంగా దీనినుంచి నీరు సరఫరా కాకపోయినప్పటికి, వేరే source వల్ల నీళ్ళు వచ్చి పండుతూ ఉంటే దీనిక్రింద నే ఆయకట్టు చెపుతున్నారు. నిజానికి దీనిక్రింద 1100 ఎకరాలు dry ayacut ఉన్నది. ఏమాత్రం సాగుకావడంలేదు. ఊటనీళ్లక్రింద 50 ఎకరాలు పండుతూ ఉంటే వరివేయడానికి లేదు. మెట్టపంటలు వేయాలి అని force చేస్తున్నారు. ఆ పరిస్థితిలో ఆ ప్రాజెక్టు ఉన్నది. ఇరిగేషన్ శాఖ మంత్రి గారు, Chief Engineer కలిసివచ్చి, చూచి ఆ ప్రాజెక్టును పునర్నిర్మాణం చేస్తేతప్ప ఆ ప్రాంతం బాగుపడడానికి ఏమాత్రం అవకాశంలేదు. 100 సంవత్సరాలకు పైగా గండివల్లం ప్రాజెక్టుగురించి ఆందోళన చేస్తున్నారు. ఉదయగిరి నియోజకవర్గాలకు సంబంధించిన ప్రాజెక్టు కృష్ణదేవరాయలశకంలో కట్టినది. అది తెగిపోయింది. తెగిపోయినదానిని బాగుచేయడానికి estimates తయారైనాయి. Emergency కొత్తా medium projects అన్నీ post pone చేసినందువల్ల ఆది అని పోయినందుకు ప్రజలు బాధననుభవించాల్సినదే. Emergency అయిన తరువాతనైనా దయతో మంత్రిగారు దానిని పరిశీలించి. పూనుకోవలసిందని ప్రార్థిస్తున్నాను. మోటు కొండ reservoirకు emergency అడ్డంరాదు. Minor irrigation project అది. 8 lakhs estimate అని ఇటీవల అసెంబ్లీలో ప్రకటించారు. దానిని అయినా వెంటనే ప్రారంభించడానికి మంత్రిగారు చర్యతీసుకుంటారని ఆశిస్తున్నాను. చిన్న చిన్న minor irrigation schemes ఎన్నో ఉన్నాయి. అవన్నీ త్వరలో investigation చేయించాల్సిందని కోరుతున్నాను. Minor Irrigation పూర్తిగా సమితులకు ఇచ్చి అక్కడఉండే Supervisor, Overseerలకే ఈ పని అంతా entrust చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నట్లున్నది. నిజంగా అమాదిరిగా చేసేటట్లయితే అక్కడ పనులు జరగకుండా 6 నెలలైనా బిల్లు ఇవ్వడానికి అవకాశం లేకుండా పోయే పరిస్థితులు ఈనాడు ఉన్నాయి. కాబట్టి minor irrigation అభివృద్ధి చెందాలంటే, అక్కడ funds సరిగా utilise కావాలి అనుకుంటే minor irrigationకు గాను separateగా సమితికి ఒక overseerను ఇస్తే తప్ప అక్కడ పనులు జరిగేదానికి అవకాశంలేదు. అని మనవి చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదములు అర్పిస్తు విరమిస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు (నూరుటూరు): అధ్యక్షా, ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ప్రవేశపెట్టిన పద్దులను నేను బలపరుస్తూ ఈ సందర్భంలో కొన్ని సూచనలు చేయదలచుకున్నాను.1951 ఒడంబడికను మార్చవలయునని మన పొరుగు రాష్ట్రాలవారు చేస్తున్న ప్రయత్నాలను గూర్చి, కుతంత్రులనుగూర్చి వయుక్త

లనుగూర్చి ఇంతకుముందు చాలమంది మిత్రులు ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చారు. మన ఇరిగేషన్ శాఖామాత్యులు గాని, మన నాయకులు శ్రీ సంజీవరెడ్డిగారు గాని ఈ విషయాన్ని రాజకీయదృష్టితో అలోచించేవారుకాదు. ప్రజాక్షేమాన్నే ఎల్లప్పుడూ దృష్టియందుంచుకొని వారు వ్యవహారములను చేస్తారు. ఈ నదీజలాల సమస్యలోకూడ వారు మన ప్రజానీకానికి ఏవిధమైన అన్యాయం జరగకుండా చూస్తారనే విశ్వాసం నాకు ఉన్నది.

ఈ సందర్భంలో మరికొన్ని మన రాష్ట్రములోగల ప్రాజెక్టులను గూర్చి తెలియ జేస్తాను. గుంటూరుజిల్లాకు సంబంధించి పెదనందిపాడు హైలెవెల్ ఛానెల్ ఎన్నో సంవత్సరాలుగా పూర్తిగాకుండా ఉండిపోయినది. అక్కడి ప్రజానీకం మంచినీళ్ళకు కూడా నోచుకోని స్థితిలోఉన్నారు. 40, 50 అడుగుల లోతుకు త్రవ్వినా బావులలో నీళ్ళు పడని ప్రాంతం అది. ఆప్రాంతంలోని మంచినీటి కొరతను దృష్టిలోఉంచుకొని సానుభూతితో ఈవిషయాన్ని ఆలోచించి ఆ ప్రాంతానికి మంచినీళ్లు ఇచ్చే ఈప్రాజెక్టును అమలు జరుపవలసినదిగా ఇరిగేషన్ శాఖామంత్రిగారిని కోరుతున్నాను. నా నియోజకవర్గమునకు సంబంధించి 'శాశాస్కీము అని ఒకస్కీము ఉన్నది. ఈ స్కీముకు సంబంధించి కూడ ప్రపోజల్సు సిద్ధముగా నున్నవి. ఒకలక్షరూపాయల ఖర్చుతో అక్కడ 600 ఎకరాలకు నీళ్ళు అందుబాటులోకి వస్తాయి. ఈ స్కీమును కూడ వెంటనే అమలు జరపడానికి ప్రయత్నించవలసినదిగా కోరుతున్నాను. ఇక, నా నియోజకవర్గములో ఒక్క గ్రామానికికూడ పవర్ సప్లయిచేయలేదు. బ్లాకుహెడ్ క్వార్టర్సు అయిన సంతమాగులూరు, మార్టూరు మొదలైనచోట్లకూడ సప్లయి చేయలేదు. కనీసం బ్లాకుహెడ్ క్వార్టర్సు గ్రామాలతోనైనా ఈ సంవత్సరం సౌకర్యం కల్పించడానికి ప్రయత్నించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అవకాశాన్ని ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. కాంతయ్య (పాలేరు) : అధ్యక్షా, గౌరవనీయులైన విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ప్రవేశపెట్టిన పద్దులను హృదయపూర్వకంగా బలపరుస్తూ ఈ సందర్భంలో వారి దృష్టికి కొన్ని విషయాలు తీసుకరావలయుననుకుంటున్నాను.

ఖమ్మం జిల్లా చాలా వెనుకబడిన జిల్లా అని నేను ప్రత్యేకంగా మంత్రిగారికి చెప్పవలసిన అవసరంలేదు. ఆ జిల్లాలో కిన్నెరసాని, పెద్దవాడ, కళ్ళికోట, కట్టలేరు మొదలైన ప్రాంతాలలో ఒకకోటి ఎనభైలక్షల రూపాయల ఖర్చుతో ఒక నీటి పారుదల స్కీము అమలు జరిపేందుకు పూనుకున్నందుకు మా ప్రాంతమంతా ఎంతో సంతోషిస్తున్నారు. దానిని వెంటనే అమలుజరపవలసినదిగా కోరుతున్నాను. నా పాతేరు నియోజకవర్గములో కాల్వలకు సరియైన మరమ్మతులు లేక ఆ చుట్టు ప్రక్కల

గ్రామాలకు నీరు సక్రమంగా అందక రైతులు చాలా బాధపడుతున్నారు. పైనంపల్లి, ఆండ్రాసపల్లి, అడిగూడెం, మొదలైన గ్రామాలలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. నీరు సరిగా అందీయకుండా రైతులపై అదనపు శిస్తులు వేయడం వివిధంగా న్యాయమో నాకు అర్థంకావడంలేదు. తెలంగాణా ప్రాంతములోని 9 జిల్లాల బడ్జెటు 45 కోట్ల రూపాయలు. ఆ 45 కోట్ల రూపాయలలో 41 కోట్లుమాత్రమే తెలంగాణా అభివృద్ధి కార్యక్రమాల కొరకు ఖర్చు చూపుతున్నాను. మిగిలిన 4 కోట్లు జనరల్ ఫండులో చేరుస్తున్నారు. ఆవిధంగా చేరుస్తూ తెలంగాణా రిజియనల్ ఫండునుండి 50 లక్షల రూపాయలు అదనంగా తెలంగాణా ప్రాంతములోని పోచంపాడు ప్రాజెక్టు ఖర్చు నిమిత్తం అడుగుతున్నారు. ఎందుకు ఈవిధంగా అడుగుతున్నారో నాకు తెలియడంలేదు. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి గారు పరిపాలనాదక్షతగలవారు, త్యాగశీలురు. వారు ఈ విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించి తెలంగాణా అభివృద్ధికి తగువిధమైన కృషి చేస్తారని ఆశిస్తున్నాను. అంతే గాక, ఈసంవత్సరం ఖమ్మంజిల్లాలో 8 గ్రామాలలో విద్యుచ్ఛక్తి స్కీములను అమలు జరుపుతామన్నారు. కాని, ఇంతవరకూ చేపట్టలేదు. విద్యుచ్ఛక్తి త్వరగా ఇచ్చినట్లయితే అధికోత్పత్తికి రైతులు కృషిచేయడానికి వీలుంటుంది. ఈ సౌకర్యాన్ని వెంటనే కలుగజేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. పర్వతరెడ్డి (పెద్దపూర) : అధ్యక్షా, నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దుసందర్భంగా మీద్వారా ఈ సమయంలో ప్రభుత్వ దృష్టికి కొన్నివిషయాలు తీసుకురాదలచుకున్నాను. 140 కోట్లు ఖర్చుపెట్టిన నాగార్జున సాగర్ కడుతున్నామని మంత్రిగారు తమ ఉపన్యాసంలో చెప్పారు. నిజంగా, మన ఆంధ్రదేశాన్ని తీర్చిదిద్దే ప్రాజెక్టు ఇది. అక్కడ ఇతరదేశములనుండి వచ్చినవారు, మనప్రాంతములోని అనేకవేలమంది ఉద్యోగులు అక్కడ పనిచేస్తున్నారు. అయితే అక్కడ కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వాటిలో కొన్నింటిని గూర్చి నేనిక్కడ ప్రస్తావించదలచుకున్నాను. దాదాపుగా 7, 8 సంవత్సరాలనుండి అక్కడ పని జరుగుతున్నప్పటికి, ఇంతవరకు అక్కడ పారిశ్రామిక తగాదా చట్టాన్ని కర్తింపజేయలేదు. అక్కడి ఉద్యోగులకు ప్రాజెక్టు ఎలవెన్సు ఇవ్వడంలేదు. కొంతమంది పెద్దఉద్యోగులకు ఇస్తున్నారుతప్ప మేస్త్రీలు మొదలైన చిన్నఉద్యోగులకు ఇది ఇవ్వడంలేదు. అక్కడి ఉద్యోగుల పిల్లల ఆరోగ్య విద్యా సౌకర్యాలు కల్పించవలసి ఉన్నది. వారు ఏసౌకర్యములులేక అనేకబాధలకు గురిఅవుతున్నారు. ఈ విషయాలను దృష్టిలోఉంచుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అక్కడ ఫ్యాక్టరీలున్నాయి. సెంట్రల్ వర్క్‌షాప్, ఆర్.టి.సి. వర్క్‌షాప్ రెండూఉన్నాయి. అక్కడ ఈచట్టం వర్తింపజేసినట్లయితే అనేక సౌకర్యాలు కలిగేవి. ఇప్పుడైనా ఆ చట్టాన్ని అమలుచేయాలని కోరుతున్నాను. రాళ్లు కొట్టే కార్మికులు, గనులలోంచి రాళ్ళు మోసేవారు ఉంటారు. ప్రతిరోజు ఏవో యాక్సిడెంట్సు జరుగుతూఉంటాయి. కాలు విరిగిపోయినవారు కొంతమందిఉంటే కొంతమంది చనిపోవడం జరుగుతుంది. ఏండ్లతరబడి ఆ కేసులు పరిష్కారం కాకుండా ఉంటున్నాయి. ప్రశ్నల సందర్భంలో 700 కేసులు పరిష్కారం కాలేదని మంత్రిగారు చెప్పారు. ఇవి పరిష్కారం కాకపోవడంవల్ల వారి కుటుంబాలు చాలా బాధలు పడుతున్నారు. మంత్రిగారు బాధ్యత తీసుకొని పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న ప్రాంతం నా నియోజకవర్గం. అక్కడ పద్దెనిమిది గ్రామాలు నీట మునిగిపోయాయి. ఆ గ్రామాలలోని నాలుగువేలకుటుంబాలు వలసవెళ్ళిపోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దాదాపు 30 వేల జనాభా ఉంటుంది. వారికి కాంపెన్సేషను ఇవ్వడంలో చిక్కులేర్పడుతున్నాయి. భూములులేక, గుడిసెలలోఉన్నవారికి పదిరూపాయలు, 5 రూపాయలు ఇచ్చి వెళ్ళిపొమ్మంటే పుట్టకొకరు, చెట్టుకొకరు అయిపోతున్నారు. గ్రామాలకు గ్రామాలు ఏర్పాటుచేసి పునరావాసం కల్పించవలసిన బాధ్యతకూడ ప్రభుత్వానికున్నది. ప్రభుత్వం ఆ బాధ్యత తీసుకోవాలని మనవిచేస్తున్నాను. నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకా చాల వెనుకబడ్డ ప్రాంతము. అక్కడ నీటివనర్లు లేవు. చిన్నచిన్న నీటివనర్లు ఏర్పాటుచేసుకోడానికి కొన్ని అవకాశాలున్నాయి. 5-6 సంవత్సరాలనుంచి మంత్రులదృష్టికి వచ్చినా ఏలాంటి కార్యక్రమంకూడ తీసుకోవడంలేదు. ఇదివరకు మంత్రిగారు మేళ్ళమ్మ చెరువు విషయంలో 2 లక్షల 50 వేలు ఎస్టిమేటు సిద్ధం అయిందని, పని ప్రారంభిస్తామనికూడ చెప్పారు. కాని, ఈ బడ్జట్టులో ఆ కార్యక్రమంలేదు. 2 లక్షల 50 వేలు ఖర్చుచేస్తే మరుసటి సంవత్సరమే ప్రభుత్వానికి 30 లక్షల రూపాయలు ఆదాయం వచ్చే చిన్న వనరు అది. దానిని ఈనాటికీ చేయడంలేదు; ఇకనైనా మంత్రిగారు పూర్తిచేయిస్తారని ఆశిస్తున్నాను. డండీ ప్రాజెక్టు ఉన్నది, దానిక్రింద పదివేల ఎకరాలు నేద్యం అవుతోంది. దానికి షట్టర్సు వేస్తే మరొక 5 వేల ఎకరాలు సేద్యం అవుతుందని మంత్రిగారి దృష్టికి తెచ్చాము. ఎస్టిమేట్సు వేశారు. ఆస్కీమును అమలుపెట్టడం లేదు. ఈపని చేసినట్లయితే ప్రభుత్వానికి మరొక 50 వేల రూపాయల ఆదాయంకూడ వచ్చే అవకాశం ఉంటుంది. ఇటువంటి చిన్నచిన్న నీటివనర్లను ఏర్పాటు చేసినట్లయితే మరుసటి సంవత్సరమే ఆదాయం వస్తుంది కాబట్టి తప్పకుండా పూర్తిచేయాలని కోరుతున్నాను. ఇబ్రహీం పట్టణం తాలూకాలో ఖండేరాణి చెరువు ఉన్నది. అక్కడ ఆనకట్ట నిర్మిస్తే 5—6 వేల ఎకరాలకు నీరు వచ్చి ఆ ప్రాంతం సస్యశ్యామలమయ్యే

పరిస్థితిఉంది. మేళ్ళమ్మ చెరువుకు, ఖండేరాజు చెరువుకు తూములు ఆవీ సిద్ధం చేయ బడిఉన్నాయి. ఒక్క గండ్లు పూడ్చడం చేస్తే సరిపోతుంది. దీనికోసం పది సంవత్స రాలనుంచి మా తాలూకా జనం ఆందోళన చేస్తున్నారు. మంత్రిగారు ఈ రెండింటిని గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పని ఆరంభించి, పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను. మా తాలూకాలో 22 గ్రామాలుంటే ఒక్క గ్రామానికికూడ విద్యుచ్ఛక్తి లేదని మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. మహబూబ్‌నగర్ నుంచి దేవరకొండ పట్టణానికి పోవడానికి స్తంభాలు. తీగెలు వేశారు. కాని, ఇవ్వడంలేదు. ప్రజలు ఎప్పుడు ఇస్తారా అని ఆ తీగెలవంక చూస్తున్నారు. ఇబ్రహీంపట్టణంనుంచి చింతపల్లవరకు తెచ్చారు. అక్కడ నుంచి ఇవ్వడానికి అవకాశంఉంది. నాగార్జునసాగర్ ప్రాంతంలో స్తంభాలు పాతి, విద్యుచ్ఛక్తి ఇవ్వడానికి అమర్చారు. వాటిద్వారా కొన్నిగ్రామాలకు ఇవ్వడానికి అవకాశంవున్నది. దేవరకొండప్రాంతం కరువుప్రాంతమని మంత్రిగారికికూడ తెలుసు. హైదరాబాదు రోడ్డుమార్గాన గాని, మహబూబ్‌నగర్ నుంచిగాని లేదా బలగుత్తి కాంప్‌లోఉన్న విద్యుచ్ఛక్తినైనా ఎక్స్‌టెండ్ చేసి ఆయాగ్రామాలకు ఇవ్వడానికి ఏర్పాటు చేస్తారని ఆశిస్తూ ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలర్పిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. వాసుదేవరెడ్డి (హుజూర్‌నగర్) : అధ్యక్షా, మనదేశంలో, ఇతరరాష్ట్రాలతో పోలిస్తే మనరాష్ట్రం చాలా వెనుకబడినరాష్ట్రమని చెప్పడంలో అతిశయోక్తి లేదు; అందులో తెలంగాణాప్రాంతం చాల వెనుకబడినప్రాంతం. ఇరిగేటెడ్ ఏరియా పంజాబులో 82 పర్సంటువుంటే, ఉత్తరప్రదేశ్‌లో 27 పర్సంటువుంటే, తెలంగాణాలో పది పర్సంటుమాత్రమే ఉంది. తెలంగాణాలో 5 జిల్లాలను సస్యశ్యామలంచేసే ప్రాజెక్టు పోచంపాడు ప్రాజెక్టు అని ఆలీనవాజ్ జంగ్ గారి కాలంలో పథకం వేశారు. మొదటి పంచవర్ష ప్రణాళిక అయింది, అందులో జరగలేదు. రెండవ పంచవర్ష ప్రణాళికలో మీడియం ప్రాజెక్టుగా రూపొందించారు.

(Mr. Speaker in the Chair)

దేవనూరు ప్రాజెక్టు విత్‌డ్రా చేసుకొని, దానినుంచి 9 కోట్ల రూపాయలు దీనికి ఖర్చుచేసి రెండవ ప్రణాళికలో పూర్తి చేస్తామన్నారు. మూడవప్రణాళికలో రెండు సంవత్సరాలు గడిచినా దానికోసం 15 లక్షల రూపాయలు మాత్రమే ఉంది. ఇంత తక్కువ మొత్తాలు కేటాయిస్తుంటే ఇది ఎప్పుడు పూర్తిఅవుతుందో చెప్పడం కష్టం. ఏమోషనల్ ఇంటిగ్రేషనుకు భంగంగా పోతాలంటే ఏడిమాండ్సునుంచైనా తీసి ఈ పోచంపాడు ప్రాజెక్టు పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను. ఈ ప్రాజెక్టుకు రీజినలు కమిటీ

నుంచి 50 లక్షల రూపాయలు అడుగుతున్నట్లు మంత్రిగారు చెప్పారు. ఈ డబ్బు రీజినల్ కమిటీని అడగడంలో అర్థంలేదనుకుంటాను. తెలంగాణాలో వెనుకబడ్డ ప్రాంతమని గుర్తించికూడ ఈవిధంగా నెగ్లెక్టు చేయడం అర్థంకాని విషయం. పరకాల తాలూకాలో చలివాగు ప్రాజెక్టుఉంది. అది 25 లక్షల స్కీము. ఇప్పటికీ పూర్తి కాలేదు. గౌరవసభ్యులొకరు నెల్లూరుజిల్లాలో 57—58లో ఒక ప్రాజెక్టుకట్టబడింది, దురదృష్టవశాత్తు అప్పుడే కొట్టుకుపోయిందనికూడ చెప్పారు. దీనిపరిస్థితికూడ అదే విధంగా కనుపిస్తోంది. 25 లక్షలు ఖర్చుచేస్తే దానిక్రింద 2 వేల ఎకరాలు సాగవుతుంది. మనుగుతున్నది వేయి ఎకరాలు. ప్రభుత్వం ఇటువంటివాటిమీద ఖర్చుచేయక, పోనంపాడు ప్రాజెక్టును సత్వరమే పూర్తిచేస్తే తెలంగాణా ప్రజలు వాస్తవంగా కృతజ్ఞులవుతారని మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. బావులనుంచి విద్యుచ్ఛక్తి సహాయంతో- మోటారులుపయోగించేవాటికి మినిమం గ్యారంటీ 25 రూపాయలనివుంది. దీనిని 45 రూపాయలకు పెంచారు. బావులలో నీరు లేదు. కొత్తపద్ధతులలో వ్యవసాయం చేయడానికి ఎంకరేజ్ చేస్తున్నామంటున్నారు కాని డిస్కరేజ్ చేస్తున్నట్లుగా ప్రభుత్వ ధోరణినిబట్టి తెలుస్తోంది. ఇదివరకున్న రేటునే వుంచాలని కోరుతూ, అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ నేను ముగిస్తున్నాను.

శ్రీ ఆర్. ఏసుపాదం (చింతలపూడి) : అధ్యక్షా, విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్సుతో ఏకీభవిస్తూ, పూర్తిగా బలపరుస్తూ, నా నియోజకవర్గంలోని కొన్ని అవసరాలను వారిదృష్టికి తెస్తున్నాను. నా నియోజకవర్గమంతా కూడ మెట్టప్రాంతం. అట్లాఅని కాళ్ళు రప్పలులేవు. పంటకు లాయకీ అయిన పరిజేశమే. చక్కని పంటభూమి. కాని నీటివసర్లలో చాలలోపాలున్నాయి. పెద్ద పారిజెక్టులు ఒకటి రెండు పారంభించారు. పునాదిరాళ్ళు వేసినారు. కొంతలో ఆగిపోయాయి. ఈ సంవత్సరం మళ్ళా పారంభిస్తారని ఆశగావుంది. గత సంవత్సరం వారి దృష్టికి తెచ్చినప్పుడు వాటికంటె మైనరు ఇరిగేషను వర్క్సుగురించి డిమాండు చేసినట్లయితే సహకరిస్తామని వాగ్దానం చేశారు. అప్పుడు వారికుందు పెట్టాము. ఒకటి తుమ్మూరుప్రాజెక్టు, దానికిసంబంధించిన ప్రాసీజర్ సమాప్తమయి ప్రభుత్వం టేబిలుమీద ఉందని అనుకుంటాను. త్వరలోనే ప్రారంభోత్సవం చేస్తారని ఆశిస్తున్నాను. చిన్నవి కొన్ని ఉన్నాయి. చండవానిగండి 1961లోనే నోటిఫికేషన్ అయిపోయింది. అప్పటినుండి ఇప్పటివరకు work order వేయలేదు. కారణం తెలియదు. 57 వేల రూపాయలకు ఎస్టిమేటు చాలాచిన్నదిగా ప్రాంతంలో అయిదారు గ్రామాలలో పుష్కలంగా పంట పండడానికి వీలుంటుంది. అత్తలగండిని పునర్నిర్మించమని నేను సూచించాను. ఎర్రగుంటపల్లి ఫారెస్టుఏరియాలో పెద్ద ప్రవాహంవచ్చి ఆగిపోతోంది, రెండు కొండలుమధ్య పదిగజాల దూరంవుంది. అక్కడ గండి కొట్టి

నిలిపితే maximum ఒకలక్ష రూపాయలు అవుతుంది. చుట్టుప్రక్కల పదిగ్రామాలకు పుష్కలంగా పంట పండుతుంది. చాలాచిన్నపని. ఇంతవరకు ఇన్వెస్టిగేషన్ జరుగలేదు. మేముమాత్రం మొరపెట్టుకుంటున్నాము. అట్లాగే ఉండిపోయింది. ముఖ్యంగా మాకు కావలసింది కరెంటు, అందరికి చెప్పిన సమాధానమే మాకుచెప్పారు. మాకు కరెంటు ఇస్తే మిగతా మెట్టప్రాంతాలన్నింటికంటె ఎక్కువపంట పండిస్తామని ఆశిస్తున్నాము. సమీపంలోనికివచ్చింది. దగ్గరలో ఉంది. కృషిచేసి ఇప్పిస్తారని ఆశిస్తున్నాము. మాకున్న పెద్ద అపేక్ష నాగార్జునసాగర్ ఎడమకాలువగురించి. అది చింతలపూడిమీదుగా వెడుతుందని ఆశిస్తున్నాము. నిజపరిస్థితి తెలియదు. నిజంగా వెడితే డెల్టామాదిరిగా సస్యశ్యామలమై పుష్కలంగా పంటపండే scope ఉంటుంది. దీనిని మంత్రిగారు దృష్టిలోనుంచుకొని నేనునూచించినవి పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.

శ్రీ కె. సూర్యనారాయణ (అమలాపురం) : అధ్యక్షా, గుల్జారీ కమిషన్ నివేదికపై రాష్ట్రంలో చెలరేగిన అలజడిని ఆందోళననుగూర్చి పలువురు గౌరవసభ్యులు ఇదివరలో మాట్లాడిన విషయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. పొరుగు రాష్ట్రాల మొహమ్మాటాలకుకాని కేంద్రం వత్తిడికికాని లొంగి 1951 సంవత్సరపు ఒడంబడికకు భిన్నంగా వ్యవహరించితే ధాన్యాగారమని పేరుబడిన మన రాష్ట్రం శూన్యాగారం కాగలదని శూన్యాగారం చేశారనే అప్రతిష్ఠ సంపాదించుకోవద్దని ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను. ఈ అత్యవసరపరిస్థితులలో పంటలు బాగా పండించాలని రైతులను హెచ్చరించినంతమాత్రాన ప్రయోజనంలేదు. ఎక్కువ పంటలు పండించాలనిరైతులకు తెలుసు. రైతులకు కావలసిన సదుపాయాలను ప్రభుత్వంచేస్తే ప్రభుత్వం హెచ్చరించకుండానే రైతులు ఎక్కువగాపండిస్తారు. గోదావరిపై కట్టిన ఆనకట్ట పురాతనమైనదని శిథిలావస్థలో ఉన్నదని దాని షట్టర్లు ఎత్తుచేసి ఎక్కువ నీరు నిలువ ఉండేటట్లు చేసి నీరును సక్రమంగా సరఫరాచేస్తే లక్షలకొలది ఎకరాలలో రెండవ పంట పండించడానికి సాధ్యపడుతుందని పదేపదే విన్నపాలు జరిగాయి. మొదట షట్టర్లు ఎత్తును ఎక్కువచేస్తామని అన్నారు. తరువాత ఏవో technical objections వల్ల సాధ్యపడదు అన్నారు. గతంలో ఇరిగేషన్ మంత్రిగారు భవళేశ్వరం వచ్చినపుడు గోదావరిబారేజిసైనా కట్టించవలసిందనీ, కట్టిస్తే ప్రభుత్వంవద్ద డబ్బులేకపోతే రైతులే contribute చేస్తామని ముందుకువచ్చారు. చేస్తామని అన్నారు. ఇంతవరకు దానినిగురించి ఏవిధమైన ప్రయత్నం చేసినట్లు కొంచెం సూచన మాత్రంగానైనా బడ్జెటు ఉపన్యాసంలో లేదు. ప్రభుత్వానికి నిర్దుష్టమైన నిర్మాణాత్మకమైన ప్రణాళిక లేదేమో అని శంకించవలసివస్తోంది. గోదావరిలో నీరువస్తే ఆనకట్టకు ఎగువభాగంలో ఇసుకతిప్పలు వేసి నీరు ఎక్కువగా ఉండేటానికి వీలులేకుండా పోతున్నది. ఇదివరలో

కంచే తక్కువనీరు సప్లయి అవుతోంది. అందువల్ల పంటలు దెబ్బతింటున్నాయి. వరదకాలంలో ఏటిగట్లు ఎత్తుగాలేకపోవడంవల్ల వరదనీరు పొంగి పొరలి భూములలోని సస్యాలను నాశనంచేస్తోంది. అందువల్ల గోదావరిప్రాంతంలో కోట్లకొలది రూపాయలు నష్టం జరుగుతోంది. కొద్దికాలంనుంచి ఈ ఏటిగట్లను ఎత్తు చేయడానికి పథకం సిద్ధం చేశారు. కొంతవరకు అమలుచేశారు. త్వరలో అమలుచేస్తే కోట్లకొలది రూపాయలు సస్యాలను save చేసుకోటానికి సావకాశం ఉంటుంది. ఈ సంవత్సరమైనా పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను. రెండవపంటకు నీరు ఇచ్చే విషయంలో గతంలో లోకలైజేషన్ స్కీమును తయారుచేశారు. అందులో కాన్‌టూర్ లైన్సుకు consideration లోనికి తీసుకున్నట్లులేదు. ఇష్టమైనవారికి ఇవ్వడం, కష్టమైనవారికి మానివేయడం అనే పద్ధతిలో పలుకుబడిని పురస్కరించుకొని ఎవరైతే స్కీములో చేర్పించడానికి సమర్థులై ఉంటారో వారి భూములనే చేర్చడం జరిగింది. కాని నిర్దుష్టమైన పద్ధతిలో జరిగినట్లు కనపడదు. ఇపుడు మరల లోకలైజేషన్ స్కీము చేస్తాము అంటున్నారు కాబట్టి నిర్దుష్టమైన సిద్ధాంతంతో contourlines consideration లోనికి తీసుకుని చేయవలసిందని ఇపుడు తయారుచేసిన contourlines పునఃపరిశీలనకూడా చేయించవలసిందని ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను. అమలాపురం తాలూకాలో గన్నవరం ఆక్విడెట్ వద్ద బ్రిడ్జిపై traffic రాత్రి 7 గంటల లగాయతు ఉదయం 6 గంటలవరకు నిషేధించారు. ఇంతకుముందు allow చేశారు. ఏ కారణంచేత మరల ఇప్పుడు నిషేధించవలసివచ్చిందో నాకు అర్థంకావడంలేదు. బ్రిడ్జికి ఎలక్ట్రిసిటీ సప్లయికాలేదు కాబట్టి మేము పర్మిట్ చేయడంలేదని అదివచ్చినతరువాత చేస్తామని అంటున్నారు. అంతకుముందు నాలుగుసంవత్సరాలనుంచి ఎలక్ట్రిసిటి లేకపోయినా ఏవిూ accidents లేకపోయినా ఈనాడు accidents వస్తాయేమో అనేభయంతో trafficని permit చేయకపోవడంలో అర్థంలేదు. ఎలక్ట్రిసిటీ ఆయినా నాలుగైదువేలతో అవుతుంది. దీనికికూడా సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నా కించిత్తయినా లక్ష్యపెట్టకుండా ఎలక్ట్రిసిటీ సప్లయి చేయకపోవడం, traffic పర్మిట్ చేయకపోవడంవల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి వెనువెంటనే అక్కడ ఎలక్ట్రిసిటీ సప్లయికి పూనుకుని ట్రాఫిక్‌కు పర్మిషన్ ఇస్తారని ఆశిస్తున్నాను. ఆంధ్ర నావికాసంఘంవారు అమలాపురం కెనాలుపై ముక్తేశ్వరందగ్గర ఒకో సర్ ప్లస్ వైరు, పల్లంకుర్రుమధ్య ఒకలాకు కడితే చుట్టుప్రక్కల భూములకు నీరు సరిగా ఎక్కడానికి వీలుంటుందని రెండుమూడు పండలుగా ఉంటే పంటలు మరమ్మతులు చేసుకుని కాకినాడమంచి పల్లంకుర్రువరకు సముద్రం మీదుగా రాకపోకలసాగిస్తూంటోంది, ఆస్థలంలో అనేక ప్రమాదాలకు గురికావలసివస్తోందని అక్కడ ఒక సర్ ప్లస్ వైరు, లాకు కట్టివట్టయితే వీలుగా ఉంటుందని కోరారు. ఇంత వరకు ఎట్టి చర్య తీసుకోలేదు. ప్రతిసంవత్సరం పడవలవారు వేలు, లక్షలరూపా

యలు లైసెన్సులక్రింద కడుతున్నారు. వారికి కావలసిన సదుపాయాలు కలుగజేయడంలో ప్రభుత్వం ఇంత ఉపేక్షాభావం వహించడం ఆశ్చర్యంగాఉంది. ఇప్పుడైనా ప్రభుత్వంవారికి ఈ సదుపాయమైనా కనీసం చేయడానికి పూనుకుంటారని నేను ఆశిస్తున్నాను.

ఇక ఎలక్ట్రిసిటీ (ఆపరేషన్) విషయంలో బిల్లు, డిమాండు నోటీసులు అంద చేయకుండానే ప్రతినెల 14 వ తేదీలోగా బిల్లు కట్టకపోతే కరెంటు కనెక్షను తీసివేస్తామంటున్నారు. ఇది ఏమిసబబుగా ఉన్నదో అర్థంకావడంలేదు. డిమాండు నోటీసు అందజేసిన ఇన్నిరోజులకు డబ్బు కట్టకపోతే కరెంటు తీసివేస్తామని రూలు మారిస్తే బాగుంటుంది. ఆవిధంగా చేస్తారని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. రామస్వామిరెడ్డి (పెద్దకూరపాడు) : అధ్యక్షా మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్నివిషయాలు ప్రభుత్వం దృష్టికి తేదలచుకున్నాను. ఆంధ్రదేశం దురదృష్టం ఏమోకాని అడుగడుగునా అనేకరంగాలలో ఆటంకాలను ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడింది. పరిశ్రమలు లేకపోయినా ఆంధ్రదేశంలో భగవంతుడిచ్చిన నదీజలాలతో భూవసతిని అభివృద్ధి చేసుకోవాలసుకొని ఎంతో ఖర్చుచేసి ఒనరులను సమకూర్చుకొనే ప్రయత్నం చేసేసందర్భంలో అనేక విధాలుగా ఆటంకం ఏర్పడడం విచారకరం. భారతదేశంలోని అంతర్భాగం ఆంధ్ర ప్రదేశ్ అని తామునూడా అంతర్భాగాలేనని మరచిపోయి బాధ్యతలేకుండా మిగత రాష్ట్రాల ముఖ్యమంత్రులలో కొందరు ప్రకటనలు చేయడం మంచిదిగాలేదు. నదీజలాల సమస్యపై ఏర్పరచిన గుల్హాతీ కమీషను ప్రారంభంనుంచి ఆంధ్రప్రజానీకానికి అనుమానం కలిగేటట్లుగా ప్రవర్తించడంవల్ల ఆంధ్రప్రజానీకం, అఖిలపక్షాలు ఏకోన్ముఖంగా ఆందోళన వెలిబుచ్చడం జరిగింది. బాధ్యతారహితంగా ముఖ్యమంత్రిగారు గాని పబ్లికువర్క్సు శాఖామంత్రిగారు స్టేటుమెంట్లు ఇవ్వకుండా ఓర్పుతో ప్రవర్తిస్తున్నందుకు అభినందనలు అర్పిస్తున్నాను. పొరుగు రాష్ట్రాలతో సామరస్యపూర్వకంగా సమస్యను పరిష్కరించుకోవాలని వారి ఉద్దేశ్యము. అటువంటి సందర్భంలో ఆంధ్రులను పరాయివారిగా పొరుగురాష్ట్రాలవారు పాటించడం విచారకరం. భారతదేశానికి చైనా దురాక్రమణవలన అత్యవసరపరిస్థితి ఏర్పడినదో అదేవిధముగా మనం నదీజలాల వివాదం పరిష్కారం కానందువల్ల ప్రమాదంలో ఉన్నాం. ఈ సందర్భంలో మన రాష్ట్రప్రభుత్వం తరపున అఖిలపక్ష నాయకులు ప్రతిపక్షంవారితో సహా కేంద్రానికి పంపించి ప్రత్యేకంగా కృషి చేయకపోతే ప్రమాదంనుంచి బయటపడే అవకాశంలేదు. మహారాష్ట్ర మైసూరు ప్రభుత్వాలు తీవ్రమయిన ప్రయత్నాలు ఢిల్లీలో కేంద్రీకరించి చేస్తున్నాయి. అర్థంకాని పరిస్థితిలో చేస్తున్నారు. పండిత జవహర్లాలు నెహ్రూగారు

పూనుకుంటే ఇది పరిష్కారం కావడానికి అవకాశం ఉంది. మన శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు ఎవరిఖర్చులు వారు పెట్టుకొని ఢిల్లీవెళ్ళి కేంద్రం దృష్టికి తీసుకు రావలసిఉన్నది. శ్రీశైలం ప్రాజెక్టును స్థైర్యంగా తీసుకొని దేశాన్ని సుభిక్షంగా చేసే ప్రయత్నంలో ఎంతవరకు కొనసాగుతుందని కిలవరపాటుగా ఉన్నది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఉంది. అనుకొన్నపరిశారం కార్యక్రమం సాగుతున్నది. కృషి చేస్తున్నాం. మొట్టమొదట అనుకున్నప్రకారం రెండవ plan వరకు కార్యక్రమాలు నిర్ణయించుకున్నాం. మొదటిదశవరకే పూర్తిచెట్టు అగిపోయేటట్లుగా ఉంది. మొదటి దశ ప్రాజెక్టు కేవలం అభివృద్ధిచెందిన పాంతాలకు ఉపయోగంగా ఉంది. దూరంగా ఉన్న నెల్లూరుజిల్లా కావలితాలూకాకు కూడా సత్ఫలితాలు రావాలంటే రెండవదశ తప్పనిసరిగా సాధించుకోవలసిన అవసరముంది. తుంగభద్ర హైలెవెల్ కెనాల్, పోచంపాడు పూర్తిచెట్టు సాధించుకొని, రెండవదశ ఉన్నప్పుడు ఆశించినఫలితాలు కలుగుతాయి. అత్యవసరపరిస్థితిదృష్ట్యా మైనరు, మీడియంసైజు ఇరిగేషనుకు పూర్తిధాన్యం ఇచ్చి శ్రీ సుబ్బారెడ్డిగారు ఎవరడిగినప్పటికీ శ్రద్ధవహించినందులకు అభినందనలు తెలియజేస్తున్నాను. నా నియోజకవర్గం సంబంధించి వైకుంఠపురం పంపింగుస్కీమునకి ఏనాటినుండో ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు డిప్యూటి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే స్వయముగా చూసి ఇంజనీర్లచేత పరిశీలన చేయించినారు. మూడవప్రణాళికలోని రెండవసంవత్సరంలో చేస్తామని మంత్రిగారు అన్నారు, ఇప్పుడు ఏ స్థితిలో ఉన్నదో పరిశీలన చేయవలసినదిగా కోరుతున్నాను. తాడువాయి, ఎద్దువాగు లిప్టు ఇరిగేషను స్కీములు లాభదాయకమైనవి. ప్రత్యేక శ్రద్ధవహించవలసినదిగా కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి per capital consumptionతో అన్నిరాష్ట్రాలకంటె ఆంధ్రరాష్ట్రం వెనుకబడి ఉంది. అన్నిరాష్ట్రాలలో సమానస్థాయికి తీసుకొని వెళ్ళినప్పుడు పరిశ్రమలువస్తాయి. దానిని సాధించుకున్ననాడే పారిశ్రామికంగా వ్యాపారంగా అభివృద్ధికి అవకాశాలున్నాయి. వారు చేస్తున్న ప్రత్యేకకృషికి అభివందనలు తెలుపుతున్నాను. నేను కర్నూలులో శాసనసభ్యుడనుగా ఉన్నప్పటినుంచి అమరావతినుంచి అచ్చంపేటవరకు వ్యవసాయదారుల వినియోగంకొరకు విద్యుచ్ఛక్తి ఇవ్వవలసినదిగా చెప్పుకుంటూ వస్తున్నాను. శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డిగారికి దానికి సంబంధించిన మహజర్లూ ఇచ్చాను. వివరాలు తెప్పించి పరిశీలించి వీలుంటే చేస్తాం అన్నారు. ఈలోగా అత్యవసరపరిస్థితివచ్చింది. కొద్దిరోజులలోనైనా ప్రత్యేక శ్రద్ధవహించి అచ్చంపేటనుంచి అమరావతి వరకు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసినదిగా కోరుతున్నాను. వైకుంఠపురం, తాడువాయి, ఎద్దువాగు స్కీములను చూడడానికి శాసనసభ సమావేశాల అనంతరం వస్తానని అన్నందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతూ తమకు కృతజ్ఞత తెలుపుతూ ముగిస్తున్నాను.

شری صلاح الدین اویسی (پتھرگٹھی) - آج ہمارے سامنے وزیر برقی و آبپاشی کے ڈیمانڈس آئے ہیں - سب سے پہلے اگر آج ہم زراعت پیشہ لوگوں کے تعلق سے وہاں جو کچھ بھی ہو رہا ہے اس پر غور کریں تو میں یہ کہونگا کہ ان کی حالت انتہائی نازک ہو چکی ہے - خود حیدرآباد میں آندھرا پردیش کو میں سمجھتا ہوں زیادہ بہتر ہوگا اگر ہم « اندھیرا پردیش » کہیں - وزیر برقی میں سمجھتا ہوں کہ اندھیرے کے راجہ بنے ہوئے ہیں - حیدرآباد کی آج جو حالت ہے وہ دیکھنے کے قابل ہے - ہر جگہ اندھیرا ہی نظر آتا ہے - اس کے باوجود سنیما چل رہے ہیں - سنیما کو آپ لائٹ دے رہے ہیں - ان کے اسپشل شو ہو رہے ہیں - ان کو لائٹ دی جارہی ہے - اڈورٹائیز منٹ کے لئے روشنی دیجارہی ہے - لیکن افسوس کا مقام ہے کہ حیدرآباد میں نہایت ہی زیادہ اندھیرا ہوچکا ہے جس کا نتیجہ ہے کہ ٹکریں ہورہی ہیں اور آئے دن خرابیاں ہو رہی ہیں -

برقی کا بل جو عوام کے پاس بھیجا جاتا ہے - اس میں دو تین مہینے کا بقایا بتلایا جاتا ہے - اس کو درست کروایا جاتا ہے تو بھی پھر دوسرے مہینے میں وہی بقایا کا بل آتا ہے - اس طرح عوام کو پھرنا پڑتا ہے -

تلنگانہ میں باؤلیوں کے تعلق سے پانچ ہارس پاور کیلئے ۲۰ روپیے کا ٹیکس لگایا گیا تھا آج اس کے ۴۵ روپیے ہوگئے ہیں - یہ انتہائی افسوس کی بات ہے - ہماری حکومت خود بمبئی اور میسور سے لڑ رہی ہے کہ ۱۹۵۱ع کا جو معاہدہ ہے اس کو پورا کیا جائے - لیکن افسوس کی بات ہے کہ ہم نے عوام سے جو معاہدہ کیا کیا اس کو پورا کررہے ہیں - اگر ہم دیکھیں تو معلوم ہوگا کہ ہم وہ معاہدہ پورا نہیں کر رہے ہیں -

چار ریاستوں کا جو زون بنایا جا رہا ہے اس تعلق سے میں یہ کہونگا کہ جب تک اس تعلق سے اکسپرٹس رپورٹ نہ لیجائے اور اسپر اسمبلی میں بحث نہ ہو اس کو قبول نہ کیا جائے کیونکہ اس سے آندھرا کے کئی اضلاع کو خارج کردیا گیا ہے اس لئے میں یہ کہونگا کہ جب تک یہ چیز ہمارے سامنے نہ آئے اور اس پر ڈسکشن نہ کریں اس کو قبول نہ کیا جائے -

دوسری طرف جب بھی کوئی تالاب یا کسی اور چیز کی ضرورت پیش آتی ہے تو فوراً گلہاٹی رپورٹ کا حوالہ دیا جاتا ہے - یعنی ایسا معلوم ہوتا ہے کہ اگر ہم کوئی کام نہیں کرسکتے ہیں تو امرجنسی کا نام لیتے ہیں

اور جہاں آبپاشی کا تعلق آتا ہے تو فوراً گلہائی رپورٹ کی آڑ لیتے ہیں - اس طرح ہر چیز کو پس پشت ڈالنے کی جو کوشش کی جارہی ہے وہ میں سمجھتا ہوں کہ کوئی ٹھیک طریقہ نہیں ہے -

اس کے بعد میں برقی کے تعلق سے بلدیہ کا ایک واقعہ بیان کرونگا جس، کا تعلق خود شہر حیدرآباد سے ہے - بلدیہ کا چودہ ہزار روپیہ کا ڈسکونٹ ہے - وہاں سے یہ کہکر کہ یہ بل غلط ہے اس کو درست کیا جائے اور ڈسکونٹ دیا جائے تو اس وجہ سے کہ کئی برس گذر چکے ہیں - اس کو ڈسکونٹ نہیں دیا جارہا ہے اور کہا جارہا ہے کہ یہ ایک خانگی ادارہ ہے - اس طرح جو مراسلت بلدیہ سے کیگئی اور اس کے ساتھ جو سلوک کیا گیا وہ نہایت نا مناسب ہے -

حال حال میں شہر کی سڑکوں کو چوڑا کیا گیا ہے لیکن جو کھمبے پہلے سے سڑک پر تھے انہیں وہاں سے نہیں ہٹایا گیا جس سے ٹکریں ہونے کا ہر وقت اندیشہ لگا رہتا ہے - کئی بار اسپر توجہ دلائی گئی لیکن کوئی عمل نہیں کیا گیا - سنہ ۱۹۶۱ع میں بلدیہ نے کھمبوں کو نکلوانے کے لئے روپیہ بھی داخل کیا لیکن نہ وہ کھمبے نکلوائے گئے اور نہ کہیں نئے طور پر لائٹ لگلوائی گئی - میں کہونگا کہ اس پر زیادہ سے زیادہ توجہ دینے کی ضرورت ہے -

اس سلسلہ میں دوسری بات یہ ہے کہ چھوٹی صنعتوں کے لئے آپ پانچ بجے تک کنکشن دیتے ہیں اس کے بعد ان سے یہ کہا جاتا ہے کہ اگر دس بجے کے بعد لائٹ لینا چاہتے ہیں تو آپ کو دی جائیگی - آپ غور کیجئے تو پتہ چلے گا جہاں بنیادی ضرورت ہے وہاں اس کو نظر انداز کیا جارہا ہے - اس طرح آج نہایت ناگفتہ بہ حالت موجود ہے -

آخر میں میں اپنے حلقہ کے تعلق سے یہ کہونگا کہ میر عالم تالاب سے آبپاشی ہوتی تھی وہ اب بند کردی گئی ہے - میر محمود صاحب کی پہاڑی پر پانی کا انتظام ہے اور نہ برقی کا حالانکہ ٹکس برابر وصول کئے جارہے ہیں یہ ایسی باتیں ہیں جن پر وزیر برقی کو غور کرنا چاہئے جب آندھرا پردیش بنا ہے تو اس کا خیال رکھنا چاہئے کہ کہیں مورخ «آندھرا پردیش» کے بجائے اس کو «اندھیرا پردیش» کے نام سے موسوم نہ کریں - اتنا کہتے

(శ్రీ వి. వి. కృష్ణంరాజు బహద్దూర్ (తుని): అధ్యక్ష మహాశయా ప్రజాహిత కార్యకలాపాల అమాత్యశేఖరులు ప్రవేశ పెట్టినటి పాయదల విద్యుచ్ఛక్తి సరఫరా పద్దులను సంపూర్ణముగా బలపరుస్తూ, కొన్ని విషయాలు ప్రభుత్వదృష్టికి తీసుకొని వస్తున్నాను. ఏ దేశమయినా ఆర్థిక, సాంఘిక, పారిశ్రామిక వ్యవసాయిక రంగాలలో అభివృద్ధిని సాధించాలంటే ప్రధానము విద్యుచ్ఛక్తి, నీటిపాయదల పట్టు కొమ్మలని చెప్పనక్కరలేదు. మనరాష్ట్ర పురోభివృద్ధికి కృషి చేస్తున్న సందర్భములో పాయగునవున్న రాష్ట్రాలవల్ల కొన్ని ఆటంకాలు కలుగుతున్నవి అని అందరికి తెలుసు. కేంద్ర ప్రభుత్వముతో సంప్రతిస్తూ వీలు వెంబడిని ప్రక్క-రాష్ట్రాలతో అగ్రిమెంట్లు చేసుకొనడము జరుగుతున్నది. సీలేరు విషయములో ఒరిస్సా ముఖ్యమంత్రిగారు మన ముఖ్యమంత్రిగారు ఒక అగ్రిమెంటు చేసుకొనడము జరిగినది. 1951వ సంవత్స రపు అగ్రిమెంటు చెల్లదని పొరుగు రాష్ట్రాలు వాదించడమువల్ల గుల్హాతీ కమీషనును ఏర్పాటు చేయడము, విచారణ జరుగుతున్న సంగతి అందరికి తెలుసు. దేశమంతా ఏక కంఠముతో దీనిని నిరోధించడము అందరికి తెలుసు. కేంద్రము మన రాష్ట్రము పట్ల శీతకన్ను వేస్తున్నదని అందరికి తెలుసు. ఈ ఆటంకాలన్నీ దాటిన తరువాత దేశాభ్యుదయ కార్యకలాపాలు చేయడానికి అవకాశము వుంటుంది. దీని కోసము ప్రభుత్వమే కాకుండా శాసన సభ్యులు పార్లమెంటు సభ్యులు, ప్రజలు శ్రద్ధ వహించా లని అప్పుడే ఆటంకాలు తొలగి దేశాభ్యుదయము చేకూరుతుందని మనవి చేస్తున్నాను. మధ్యతరహా, చిన్న తరహా నీటి పాయదల స్కీములు విషయములో శ్రద్ధ వహిస్తు న్నారు కాని వరద నిరోధకాల గురించి సామ్యు వెచ్చించి ఎంతో కృషి చేస్తున్న సంగతి అందరికి తెలుసు. తూర్పుగోదావరి జిల్లాలో తాండవ, పంపా ఆను రెండు నదులు వున్నవి. తాండవనది వరదలవల్ల 1928 లో తుని కొట్లుకొనిపోయిన సంగతి అందరికి తెలుసు. పంపానది వరదలవల్ల చాలమంది ఉద్యోగులు చనిపోయినారు. 1941 లో వచ్చిన వరదలవల్ల ట్రంకురోడ్డు కొట్టుకొని పోవడము మరల నిర్మించడము; దానిని మన ముఖ్యమంత్రిగారు open చేయడము జరిగింది. ఈ రెండు నదుల వరద నిరోధక పథకాలు ఈబడ్జెటులో చేర్చకపోవడమువల్ల ఆ ప్రాంతములో వున్న గైతాం గము నిరుత్సాహ పరిస్థితులలో వున్నారని మనవి చేస్తున్నాను. ఈ వరద నిరోధక పథకాల ను investigate చేయించి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి సరఫరా విషయములో అన్ని రాష్ట్రాలకంటె మనము వెనుకపడివున్న మాట నిజమే. ప్రక్క రాష్ట్రాలు ఆటంకాలవల్లనే ఈ ఇబ్బంది కలుగుతున్నది. వెనుకపడిన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని కొంత సహాయము, ప్రోత్సాహము కల్గించ వలసినదిగా కోరుతున్నాను. కొన్ని కొన్ని ప్రాంతాలలో ఎక్కువగా

విద్యుచ్ఛక్తి సరఫరా అవుతోంది. ఆ జిల్లాలలో వెనుకపడిన ప్రాంతాలకు సరియైన కోటాదొరకడము లేదు. వెంకటరావుగారు మంత్రిగా వున్నపుడు, పళ్ళంరాజుగారు మంత్రిగావున్నా, పట్టాభిరామారావు గారుమంత్రిగావున్నా డెల్టాఏరియాలలోనేపుష్కలముగా విద్యుచ్ఛక్తి సరఫరా జరిగినది. మెట్టతాలూకాలను గురించి పదే పదే సభలో తమ ద్వారా చెప్పడము జరుగుతున్నది. ఈ విషయాన్ని మరొకసారి ఆలోచించాలని కోరుతున్నారు. తుని తాలూకాలో sugar factoryవుంది. వర్షాధారము. subsidised wells ఇచ్చిన కారణముచేత electricity వచ్చినట్లయితే motors పెట్టుకొని అధికముగా పంటను పండించడానికి రైతాంగము కృషి చేస్తారని మనవి చేస్తున్నాను. 2వ ప్రణాళికలో 2 స్కీములు sanction అయి అమలు చేయాలని orders వచ్చినవి తునితాలూకాలో రాయకంపాడు స్కీముకు 2 లక్షల 20 వేలు ఖర్చు పెడితే పూర్తి అవుతుంది. దానిని అమలు చేయలేదు. హార్సవరము స్కీము, కోటంగు స్కీము పూర్తిచేసినట్లయితే ఆ ప్రాంతములోని రైతాంగానికి ఉపయోగము ఉంటుంది. అత్యవసర పరిస్థితుల వల్ల వీటినన్నిటిని ఆపివేసినట్లు తెలుస్తున్నది వీటికి తగిన ప్రోత్సాహము ఇచ్చి ఆక్కడిప్రజలకు వెలుగును ప్రసాదించగలరని కోరుతున్నాను.

ఈ రోజు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా వర్తమాన ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అన్ని రంగాలలోను సహకరించడానికి ముందుకు వస్తున్నారన్న సంగతి మనందరకు తెలుసు. ఇట్టిపరిస్థితిలో కూడ మనలనందరనూ ఆందోళన పరుస్తున్న నదీజలాల సమస్యను గురించి ఈ సభావేదిక నుండి అనేకమంది గౌరవ సభ్యులు తెలిపిచ్చారు. మద్రాసుకు దాహానికి నీరు ఇవ్వవచ్చు. కాని ముందు ప్రాంతీయంగా మన అవసరాలు చూసుకోవాలి. ఇంట గెలిచి రచ్చ గెలువ మన్నట్లు మొట్టమొదట మన రాష్ట్రంలో వ్యవసాయానికి, అందరికీ త్రాగటానికి కల్గించి, మన రాష్ట్రంలో వున్న కొరతను ముందు తీర్చుకొని తరువాత పాటిరాష్ట్రాలకు ఇస్తే అభ్యంతరం వుండదు. మనకు రామపాద సాగర్ వస్తే విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలోని మెట్ట ప్రాంతాలలో వ్యవసాయానికే గాక ప్రజల దాహానికి, అంతే గాక రవాణా సౌకర్యాలకు కూడ ఉపయోగకరంగావుండేది. విద్యుచ్ఛక్తికికూడ అవకాశం వుండేది. తద్వారా పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవటానికి వీలుండేది. ఆటువంటి బ్రహ్మాండమైన స్కీమును వెనక్కుత్రోసి పోచంపాడును తీసుకోవాలని అనుకొంటున్నాము. కేంద్ర ప్రభుత్వం ప్రతిదానికి ఆడ్డుపెడుతున్నప్పుడు మన దేశానికి అభ్యుదయం ఎలా చేకూరుతుంది? అందువల్ల మనం అందరం కలిసి ఒక నిర్ణయం చేసుకొని కేంద్రంమీద వత్తిడితీసుకు వస్తేతప్ప లేకపోతే మన అభ్యుదయ

కార్యక్రమాలకు భంగం వస్తుంది. కనుక ప్రభుత్వం పట్టుదలతో ఘనిచేయాలని కోరుతున్నాను. ఆ విషయంలో ప్రభుత్వానికి సోదర సభ్యులేగాక యావత్ప్రజానీకం ముందుకు నిలబడి వుంటుందని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. వి. చౌదరి : (ధర్మవరం) అధ్యక్షా ! నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును హృదయపూర్వకంగా బలపరుస్తూ దేశానికి వెన్నెముక అయిన రైతుల ఇబ్బందులను, అవసరాలను తమద్వారామంత్రిగారి దృష్టికి తీసుకరాదలచాను.

మన పూజ్యబాపూజీ అడుగు జాడలలో అనేకమంది స్వాతంత్ర్య సమరంలో తమ సర్వస్వాన్ని బలిదానం చేసి స్వాతంత్ర్యాన్ని సంపాదించారు. తరువాత మహాత్ముడు ఆశించిన వాటిని నెరవేర్చటానికి మన ప్రియతమనాయకుడు జవహర్ లాల్ నెహ్రూ నిర్దుష్టమైన, ప్రణాళికా బద్ధమైన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న సమయంలో తలవని తలంపుగా దేశాన్ని అత్యవసర పరిస్థితి ఆవరించిన సంగతి అందరకూ తెలుసు. అయినా అత్యవసర పరిస్థితిలోకూడ మన జవహర్ పండితుడు మన కర్తవ్యం ఏమిటో ఒక సందేశం ఇస్తూ మనం ప్రణాళికను వదలు కొనడానికి వీలులేదు. మనం ముందుకు పోవలసిందే అనిఉద్ఘాటించారు. అడేవిధంగా అధికాహారోత్పత్తి కుంటు పడకుండా ఈ కార్యక్రమాలను ప్రణాళికాయుతంగా మన మందరం జరుపుకొంటున్నాము. అలాంటి పరిస్థితిలో కూడ మనం నీటివనరులకు ఎంత ప్రాముఖ్యతను ఇస్తున్నామో మనకు అందచేసిన note చూస్తే తెలుస్తుంది. నూటికి ఎనభైవంతులు గ్రామీణ ప్రాంతంలోవుండే ప్రకానీకానికి కావలసిన చిన్న నీటి వనరులకు కేటాయించినమొత్తం ఆశించినంతగా లేదని అనిపిస్తున్నది. పెద్ద ప్రాజెక్టులను నిలుపుదల చేయకపోయినా ముందు చిన్న చిన్న నీటి వనరులన్నిటికి వెంటనే ప్రతిఫలం ఇచ్చే అవకాశాలు కలుగ చేయాలి. మహాత్ముడు 'వీనాడు గ్రామసీమలు కలకలలాడుతాయో అనాడే భారతదేశం యావత్తూ కలకలలాడుతుంది. అందుకోసం గ్రామరాజ్యంను శ్రేయోరాజ్యంగా రూపొందించుకొనే కార్యక్రమంలో మనం నిమగ్నులం కావాలి' అని చెప్పేవాడు. ఈ వాడు మనకు 'ప్రజాసేవాశక్తి కార్యదీక్షాదక్షత కల్గినవారు నీటిపారుదల మంత్రిగా వున్నారు కనుక వారు ఈ కార్యక్రమాలను బాధ్యతాయుతంగా చేపడతారని ఆశిస్తున్నాను. వారు ఆలా కార్యక్రమాలను సాగించటం ప్రారంభిస్తే ప్రజలలో ఇంతకుముందున్న ఉత్సాహం కార్యరూపం దాల్చి వారు ఆశించిన ఆశలు నెరవేరటానికి అవకాశం వుందని మనవి చేస్తున్నాను. అనంతపురం జిల్లాలో నాలుగు సంవత్సరాలనుండి కరువు

వున్నదన్న సంగతి అందరకూ తెలుసు. అనంతపురంలో పెద్దప్రాజెక్టులనేవి లేక పోయినా అప్పర్ పెన్నార్, భైరవాని తిప్ప కుముద్వతి అనే మూడు ప్రాజెక్టులు వున్నాయి. ఆ ప్రాంతానికి ప్రక్కనే మైనూరు రాష్ట్రంవుంది. వారు ఎక్కడ వీలుంటే అక్కడల్లా చిన్న చిన్న ప్రాజెక్టులు కట్టుకోటానికి ప్రయత్నిస్తున్నారు. జనవరి మాసంలో ముఖ్యమంత్రిగారు, నీటిపారుదల శాఖామంత్రిగారు అనంతపురం జిల్లాకు పర్యటనకు వచ్చిన సందర్భంలో తెలియ చేశాము. 1½ లక్షలతో నిర్మించుకొన్న పేరూరు ప్రాజెక్టువద్ద నీటిమట్టం 65 అడుగుల వరకు వచ్చిన సందర్భంలో ఆ నీరువల్ల మైసూరు ప్రాంతంలో నాగుల మడుగు వరకు మునగటం జరుగుతుందని వారు అక్కడకు 4, 5 మైళ్ళ దూరంలో మరొక ప్రాజెక్టును నిర్మించుకోబోతున్నారన్న విషయాన్ని మంత్రుల దృష్టికి తీసుకవచ్చినపుడు విచారిస్తామని తెల్పారు. ఆ ప్రాంతంలోని ప్రజలు ఆశతో ఆకాశంవైపు చూస్తున్నారు. 6 సంవత్సరాలకు పూర్వం నిండింది మరల గత సంవత్సరమే నిండింది. అలాంటప్పుడు దానిపై భాగంలో మైనూరు ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మిస్తే అక్కడ వున్నప్రజల ఆశలు నిరాశ లౌతాయి. కనుక మన ప్రభుత్వం మైనూరు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఆ ప్రాంత ప్రజలకు ఆశాజనకంగా వుండేటట్లు కార్యక్రమం జరిగేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. మూడవ పంచవర్ష ప్రణాళికలో ఈ పద్దు క్రింద 65 కోట్లు కేటాయించినా అదనంగా 25 కోట్లు ఖర్చు పెట్టటానికి అవకాశం వుందని చెప్పినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

ఇక విద్యుచ్ఛక్తి విషయం చూస్తే వెనుకబడిన ప్రాంతాలలో ఎంతోకాలం నుండి విద్యుచ్ఛక్తి వస్తుందని ఎదురు చూస్తున్నారు. మంత్రిగారు చెబుతూవున్న గ్రామాలలోనే అవసరమైతే ఎక్కువ ఇవ్వటానికి అవకాశంవుందికాని లేని గ్రామాలలో అసలు ఇవ్వటానికి అవకాశం లేదని మంత్రిగారు చెప్పినప్పుడు విద్యుచ్ఛక్తి లేని ప్రాంతాలలోని ప్రజలు పెట్టుకొన్న ఆశలు నిరాశలయ్యాయని చెబుతున్నాను. అనంతపురంజిల్లాలో సంచరించిన కరువు కాటకాలవల్ల 68 ఫసలీలో ప్రభుత్వం 6 లక్షల పై చిల్లర భూమి శిస్తును వసూలుచేయక నిలుపుదల చేశారు. ఇప్పుడు దానితోపాటు హెచ్చింపుశిస్తు చట్టంప్రకారం ఆ మొత్తంకూడా చెల్లించవలసి వుంది. వీటితోపాటు 1—4 1965 నుండి ప్రతి హార్స్ పవర్‌కు 20 నుండి 45 రూపాయల వరకూ హెచ్చించారు. ఈ సందర్భంలో రైతుకు అవసరం లేక పోయినా అందుకు సంబంధించిన అధికారులు 3, 5 హార్స్ పవర్ అవసరం వున్నప్పటికీ అలాకాక అది రెమ్యునరేటివ్ కాదని చెప్పి హార్స్ పవర్ అని వ్రాయించుకొన్న సందర్భాలు కూడ లేకపోలేదు.

అలాంటి పరిస్థితులలో, వారు వ్రాసిఇచ్చినటువంటి అన్నింటికి 45 ప్రకారంగా చెల్లించాలంటే ఎంతబాధ పడవలసివస్తుందో అది ప్రభుత్వదృష్టికి తీసుకొనివస్తున్నాను. అయినా వారు గైతుబిడ్డ కాబట్టి గైతు ఇబ్బందులు కూడా వారికి తెలియనివి కాదు. కాబట్టి వీటిని పరిశీలించి ప్రత్యేకంగా మన ఆంధ్రరాష్ట్రానికంతటికి ఇది వర్తింపజేస్తే చాలా సంతోషము. లేకపోతే మా రాయలసీమ విషయమైనా ముఖ్యంగా గుర్తించాలి. పాత చరిత్ర చూచినట్లయితే, నాలుగు సంవత్సరాలు కొకతూరి కరువుకాటకాలతో నలిగిపోతున్నారు. అలాంటిపరిస్థితులనైనా దృష్టిలోపెట్టుకొని రాయలసీమ ప్రాంతానికి, ఆ గైతాంగానికి ఏదైనా కొంత ఆశాజనకంగా ఉండేటట్లు చేయవలెనని హృదయ పూర్వకంగా వారితో మనవి చేసుకొంటున్నాను. తరువాత ఈ స్కీము విషయంలో ఎవరైనా డబ్బు ఇచ్చినట్లయితే, contribution ఇచ్చినట్లయితే, అక్కడ వెంటనే ఆ schemes మొదలుపెట్టేటానికి అవకాశము కలిగిస్తామని అన్నారు. మనదిబీదదేశము. డబ్బు ఇచ్చేవారికి పనులు చేసేటట్లయితే, డబ్బులేనివారు పశ్చాత్తాపపడవలసి వస్తుంది. అందువల్ల, ఆ contribution పద్ధతిని కొంత సడలింపచేసి ప్రభుత్వము మరికొంత ఎక్కువగా తమ శాయశక్తులా, తమకు ఉన్నటువంటి పలుకుబడిని కేంద్రములో వినియోగించి మనకు మరికొన్ని అదనంగా grants తెప్పించి, ఏపద్దులోనుంచినైనా కొంత funds adjust చేసి ఈ విద్యుచ్ఛక్తి పద్దుక్రిందికి కొంత తరలించి, తరువాత దేశముయొక్క ఆర్థిక పరిస్థితులను ప్రస్తుతము ఉన్న అత్యవసర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా ఆహారపదార్థాలను పండించేదానికి అవకాశం కల్పించాలని నేను వారికి మనవిచేస్తున్నాను. అధికంగా వారు కార్యదీక్ష, పరిపాలనా దక్షత కలిగినటువంటివారని ఇదివరకే మనవిచేశాను. కర్నూలులో ప్రభుత్వము ఉన్నప్పుడు అభినవ భగీరథుడుగా మన సీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖకు చెందినటువంటి, నేటి ముఖ్య మంత్రిగారికి పేరు వచ్చినటువంటి విషయం అందరికి తెలిసినవిషయమే. నేడు ఆ శాఖకు మన సుబ్బారెడ్డిగారు మంత్రిగా ఉన్నారు. కాబట్టి, వారు అభినవ భగీరథుడుగా వేద ప్రజానీకం ఉన్నటువంటి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామళంచేసే ఆశలు అవినిరాశలు కాకుండా మునం కలలుగన్నటువంటి గ్రామరాజ్యంగా అంతటిని రూపొందించేవిధంగా కార్యక్రమాన్ని చేయాలని, అటువంటి అవకాశాన్ని సర్వశక్తివంతుడైన సర్వేశ్వరుడు వారికి కలిగించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. యల్. నరసింహారావు :– అధ్యక్షా, Irrigation Ministerగారు ఈ demandను move చేస్తూ ఒక note ఇచ్చారు. అది మన Administration Report ఉన్న మేరలోనైనా లేకపోవడం విచారకరం. అంతేకాకుండా, ఈవేళ ఆంధ్రప్రజానీకాన్ని, ఆబాలగోపాలాన్నీ ఆందోళనపరుస్తున్నది. కృష్ణా, గోదావరి

నదీజలాల సమస్య. గుల్జారీ కమీషన్ వారు అనుసరిస్తున్న విధానాన్ని గురించి దీంట్లో ఏమీ వారు పేర్కొనకపోవడం అనేది ఒకరకంగా చూస్తే, ఆబాధ్యత గవర్నమెంటు ఏమీ గుర్తించనట్లు, ఆ విషయాన్నిగురించి ఆలోచించవలసిన అవసరాన్నిగాని, ఆ విషయంలో ఈ Houseను confidence లోకి తీసుకోవలసిన అవసరాన్నిగాని ఏమాత్రము ప్రభుత్వము గుర్తించనట్లు కన్పడుతున్నది. ఇప్పుడు ఈ కృష్ణా గోదావరి జలాలకు సంబంధించి ఇరుగుపొరుగు రాష్ట్రాలయొక్క కోరికలను ఆధారంచేసుకొని గుల్జారీకమీషన్‌ను కేంద్రప్రభుత్వంవారు ఏర్పాటుచేయడం జరిగింది. అయితే, ఆంధ్రప్రదేశ్ issue వచ్చినప్పుడల్లా, కేంద్రప్రభుత్వము ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకంగానే సంచరిస్తూఉండడం అన్ని సందర్భాలలోను అనుభవంద్వారా చూస్తూ ఉన్నాము. ఈవిషయంలోమనము జాగరూకులై ఉండకుండా ఒకరకంగా మనలను మాయమరపుచేసి ఈ వేళ ఆంధ్రరాష్ట్రముయొక్క ఆర్థికపరిస్థితిని, సామాజిక పరిస్థితిని తారుమారు చేసేటటువంటి నిర్ణయాలు ఈగుల్జారీకమీషన్ తీసుకొంటుందని, దానికి కేంద్రప్రభుత్వము తమయొక్కముద్ర రుద్దబోతున్నదనేది మనము పత్రికలలో చూస్తూఉన్నాము. ఈవిషయంలో ఆంధ్రజాతిని మేల్కొలిపి వారికి ఉన్నవిషయాలన్నీ వివరంగా చెప్పి వారిని వెంట ఉంచుకొని, అంధ్రజాతికి ఏమాత్రం నష్టం రాకుండా సంచరించవలసిన అవసరం ఉన్న ఈతరుణంలో, మంత్రిగారు తమ రిపోర్టులో ఈవిషయం గురించి ఏమీ చెప్పకపోవడం ఏమాత్రం సబబుగాలేదని చెప్పదలచుకొన్నాను. ఇప్పుడు కృష్ణా, గోదావరి నదీజలాల విషయంలో మైసూరు పట్ల, మహారాష్ట్రపట్ల ఏరకంగా శ్రద్ధచూపుతున్నారో ఆరకంగా మనరాష్ట్ర అవసరాలను వారు ఏమాత్రం గుర్తించకుండా ఇతర రాష్ట్రాలకు అనుకూలమైన పద్ధతిలో సంచరిస్తున్నారని, ఒక్క ఆంధ్రరాష్ట్రానికే అక్రమ విధానాన్ని అనుసరిస్తు ఆవిధంగా తీర్పు చెప్పడంకొరకు, తమ విధానాన్ని సూచించడం కొరకు ప్రయత్నిస్తున్నట్లుగా మనకు తెలియవస్తున్నది. అంతేకాదు, గుల్జారీకమీషన్ వారు రిపోర్టు ఇచ్చారని అంటున్నారు. అదిచాలా secret document అంటున్నారు. అది ఎంత secret document అయినప్పటికి, దాంట్లో ఉన్న వివరాలు, మనము పత్రికలద్వారా అప్పుడప్పుడు వింటూనేఉన్నాము. ఇతర Chief Ministers వారికి అవసరమైన భాగాలను ఉచ్చరిస్తూనేఉన్నారు. కాని ఎందుకనో చాలా పెద్దమనిషి తరహాగా ఉండడం కొరకోఏమో మన Chief Minister గారు ఆవిషయంలో ఏమాత్రం పట్టించుకోకుండా, ఆవివరాలు మా కెవరికీ తెలుపకుండా రహస్యంగా ఉంచుకోవడం జరుగుతున్నది. ఇతరరాష్ట్రాలనుంచి information బయటికి వస్తూనే ఉన్నది. అటువంటప్పుడు వీరు ఇక్కడమాత్రం అది బయటికిరాకుండా చేయడంఅంటే దానిని ఇంకా కాస్త లోతుకుతీసుకుపోయే అవకాశాన్ని గుల్జారీకమీషన్ వారికి, కేంద్రప్రభుత్వానికి ఇస్తున్నారేమో అనే అనుమానం కలుగుతున్నది. ఇప్పుడు Planning

Commission, కేంద్రప్రభుత్వంయొక్క permission లేకుండా ఏప్రాజెక్టు కూడా కట్టకూడదనే ఒక నియమం పెట్టుకొన్నారు. కాని బొంబాయివారు క్వైనా ప్రాజెక్టును నిర్మించే సందర్భంలో అసలు ఈ నదీజలాల వాడకాన్ని, వాటియొక్క principleను ఏమాత్రము దృష్టిలోపెట్టుకోకుండా ఈ నదీజలాలను తీసుకపోయి అరేబియన్ సముద్రంలో పోసే పద్ధతిలో powerను produce చేసేదానికి ప్రయత్నం చేస్తున్నారు. వారు Planning Commissionకు విరుద్ధంగా ఆ second phase complete చేశారని వింటున్నాము. అందులో మన ప్రభుత్వం ఏమిచేసింది అనేది నాకు తెలియనివిషయము. నాకు తెలిసినంతవరకు, మన Chief Minister, మన ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్నిబట్టి క్వైనాప్రాజెక్టు విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఏదైతే second phaseను పూర్తిచేసిందో, దానిని చూస్తూకూడా కేంద్ర ప్రభుత్వము ఊరకుంటే, మన Chief Minister గారు అందుకు protest తెలిపి ఉంటారని వేను అనుకుంటున్నాను. ఆవిధంగా protest తెలిపిఉండనట్లయితే, ఆది ఒకరకంగా మన కర్తవ్యాన్ని పాటించడంలో feel అయినవాళ్లము అవుతాము. గుల్జారీలాల్ గారు ఒక విధానాన్ని సూచించారని, అది ఇప్పుడు గోదావరికి, కృష్ణకు link పెట్టి, ఆవిధంగా పరిష్కరించడానికి సూచించారని, అది ఆంధ్రజాతికి ఏవిధంగాను సప్రదాయకంకాదని వారు చిత్రించడానికి ప్రయత్నం చేస్తున్నారని వింటూఉన్నాము. ఈవేళ పత్రికలలో చూచినట్లయితే, నాగార్జునసాగర్ second phaseను ఆపివేయమన్నారని, అట్లానే పోచంపాడును ఆపివేయమన్నారని, కడంప్రాజెక్టు proceed కావద్దని చెప్పేటటువంటివార్తలు మనము చూస్తున్నాము. అసలు నాగార్జునసాగర్ అనేదానిలో phases ఉన్నాయా లేవా అనేదాన్నిగురించి మనము మొదటినుంచి చెపుతూనేఉన్నాము. మన ఆర్థిక ఆవసరాలదృష్ట్యా దానిని రెండు విభాగాలుగా విభజించుకొన్నాము. తప్పితే దానికి first phase అని, second phaseఅని technical sanction కొరకు, Commission యొక్క sanction కొరకు తిరిగితిరిగి ఆడగవలసిన అవసరంలేదని, అట్లాగే శ్రీశైలం ప్రాజెక్టు మన నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఒకభాగంగానే దానిని భావించాము, తప్పితే ఈవేళ దానికొరకు ప్రత్యేకంగా వారు సూచించిన విధానం ఏదైతే ఉన్నదో అది సరియైనదికాదని మనవిచేయదలచుకున్నాము. మహారాష్ట్ర, మైసూరువారు కొన్ని demands పెట్టినాడు. 1951 agreementను ఈవేళ తిరగదోడాలని ప్రయత్నము చేస్తున్నారు. ఈ నదీజలాల సందర్భంలో మనము ఆ agreementను మార్చడంకొరకు సుముఖతను చూపడం వారికి ఇంకా ఉత్సాహాన్ని కల్పించిందేమో అని అనుమానించవలసిన పరిస్థితి వస్తున్నది. Chief Minister గారు ఒకవిషయం చెప్పారు. చుట్టుప్రక్కల ఉన్న రాష్ట్రాలతో తగాదాపడడమేనామనపని, వారితో సామరస్యంగా పరిష్కారం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నామని

ఆట్లాగే ఒరిస్సా ప్రభుత్వముతో పరిష్కరించుకొందామని ప్రయత్నిస్తున్నాము, ఆ సీలేరు ప్రాజెక్టును సాధించుకోడానికి అవకాశం చిక్కింది. ఆట్లాగే మైసూరువారితోను మహారాష్ట్రవారితోను, నేను ఢిల్లీకి వెళ్ళినప్పుడు అక్కడ పార్లమెంటు సభ్యులద్వారా ఆసలువిషయాన్ని వారికి అర్థంచేయించే ఏర్పాటు చేసినాను అని చెప్పారు.

(Mr. Deputy Speaker in the Chair)

గోదావరినీరు కృష్ణలోకి తీసుకురావటంద్వారా ఈ సమస్య పరిష్కరించవచ్చునని గుల్జారీ అంటున్నట్లు వింటున్నాము. అసలు మైసూరువారు సూచించినప్రకారం ఈ ఎలాట్‌మెంట్ జరిగితే కృష్ణలో నీరు ఉంటుందా, ఇవాళ సేద్యమవుతున్న భూమి రేపు సక్రమంగా సేద్యం అవటానికి అవకాశం ఉంటుందా, అన్నది పరిశీలించాలి. నా దగ్గర ఉన్న ఇన్‌ఫర్మేషన్ బట్టి ఈ విధంగా తెలుస్తున్నది. Net dependable flow available at Mallapuram after making reservations for upstream projects 256.50 T. M. C. ft. చూపించారు. అందులో contribution to upstream projects 26.00; Evaporation losses 18.00 పోతే 212టి.ఎం.సి. అక్కడ ఉంటుందని చూపించబడింది మనం ఇదివరకు వాడుకొంటున్న పద్ధతినే చూసినట్లయితే Demand on the Right Bank: K. C. Canal 16.00; pre-Moghal channels 9.00, TBP-Low Level canal 43.00; TBP-High Level canal 50.00;- ఈరకంగా 118 టి. ఎం. సి. రైట్ ఛానల్‌లోను-లెఫ్టుఛానల్‌లో– Pre-Moghal channel 2.40; R.D S. 17.00; TBF-Left Bank canal 92.00- ఈరకంగా 111.40 టి.ఎం.సి– మొత్తం 229.40 టి.ఎం.సి ఇదివరకు మనం ఒప్పుకొన్నవాటినిబట్టే ఆవుతున్నది. ఈ పరిస్థితిలో వారిలెక్కప్రకారం వారికి నీరు వదలినట్లయితే– మనకు ఇప్పుడు సాగవుతున్న డెల్టాప్రాంతానికే 17 టి.ఎం.సి నీరు తక్కువయ్యే ప్రమాదం ఉన్నదని స్పష్టంగా కనబడుతున్నది. అంటే, మైసూరువారి ఆర్గ్యుమెంట్ మనం ఒప్పుకొంటే కృష్ణాడెల్టాను ఎండబెట్టవలసిన అవసరం ఏర్పడుతుంది. ఇప్పుడు సస్యశ్యామలంగా ఉన్న ఆ ప్రాంతం మనం ఎండబెట్టవలసిన అవసరం ఏర్పడుతుంది. దీనిని గుల్జారీగారుకూడ ఒకరకంగా అర్థంచేసుకొన్నారు. అర్థం చేసుకొనే– డొంకతిరుగుడుగా మనకు నీటికొరకు ఇంకోమార్గం చూపిస్తున్నారు. నాగార్జునసాగర్ నీరుతో పులిచింతలవరకు సాగుచేసుకోవచ్చును. పులిచింతలక్రిందకు కృష్ణనీరు ఒక బొట్టుకూడ రాదు. అందువల్ల గోదావరినీరు తీసుకువచ్చి ఈ పులిచింతల దగ్గర కృష్ణలో పడేయటంద్వారా కృష్ణా డెల్టాను బ్రతికించుకోండి అంటున్నారు. ఇప్పుడు సాగులో ఉన్న కృష్ణ డెల్టాకు నీటిని గోదావరినుండి తెచ్చుకోవాలిట. అందుకు మనం 286 మైళ్ళ పొడుగున కాలవ త్రవ్వవలసిన అవసరం ఉన్నదట. దానిలో

17, 18 మైళ్ళ పొడుగున టనల్ ఉంటుందిట. అది 40 కోట్లతో పూర్తవుతుందని వారు మనకు నచ్చజెపుతున్నారు. అది మనం ఎంతవరకు నమ్మవలెను? మనం కడుతున్న ప్రాజెక్టులలో డామ్‌కయ్యే ఖర్చుకన్నా, కెనాల్స్ త్రవ్వకానికే హెచ్చు ఖర్చవుతున్నట్లు మనకు స్పష్టమవుతున్నది. కాని, 40 కోట్ల రూపాయలతో 290 మైళ్ళ పొడుగు కాలవ, కొండలలో టనెల్స్ త్రవ్వకం పని పూర్తవుతుందని వారు మనలను నమ్మించటానికి ప్రయత్నంచేస్తున్నారు. మహారాష్ట్రవారు కోరినట్లు వారు ప్రాజెక్టులు కట్టుకొంటే, కృష్ణకు నీరు మళ్ళించటానికి గోదావరిలో ఏదైనా నీరు మిగులుతుందా లేదా అనేదాననికూడ మనం చూడవలసి ఉంది. గోదావరిడెల్టా ఏరియాలో 300 టి. ఎం. సి. ఫీట్ నీరు ఇప్పటికే వాడుకోబడుతున్నది. తెలంగాణాలో గోదావరి బేసిన్ ఏరియాలో రామప్ప, లక్నవరం, ఫతేసాగర్— ఇట్లాంటి చిన్న ప్రాజెక్టుల ద్వారా 72.7 టి. ఎం. సి. నీరు వాడుకొంటున్నాము. ఆ గోదావరి బేసిన్‌లో ఉన్న 17767 చెరువులకు కలిపి 80 టి. ఎం. సి నీరు వాడుకొంటున్నాము. గోదావరి కెనాల్స్‌ద్వారా 53 టి. ఎం. సి నీరు వాడుకొంటున్నాము. మొదటి, రెండు పంచవర్ష ప్రణాళికలలో చేర్చబడిన ఇతర మీడియమ్ మరియు మైనర్ ప్రాజెక్టులలో 16 టి. ఎం. సి నీరు వాడుకొంటున్నాము. ఈ రకంగా చూసినట్లయితే 521 టి. ఎం. సి నీరు ఇప్పటికే వాడుకోవటం జరుగుతున్నది. ఒరిస్సా, మైసూరు, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్‌కు మనం నీరు ఇచ్చినట్లయితే ఇప్పుడు మనకు ఉన్న ప్రాజెక్టులద్వారా వాడుకొంటున్నవాటికే 10.7 టి. ఎం. సి తక్కువ పడుతుంది. ఇప్పుడున్న ప్రాజెక్టులకు, ఇప్పుడున్న ఆయకట్టుకు నీరు తక్కువ అవుతున్నప్పుడు— "గోదావరినుండి దాదాపు 211 టి. ఎం. సి ఫీట్ నీరు కృష్ణలోకి తెచ్చుకోవటానికి మేము ప్లాను చూపిస్తున్నాము. ఈ ప్లాను అమలుజరపండి అనటం ఎంతవరకు భావ్యమో, ఋతంతవ్యమో ఆలోచించండి. ఇప్పుడు మనం అమలుజరుపుతున్న ప్రాజెక్టులను సకాలంలో నిర్మించటానికి డబ్బులేక, దశలవారీగా నిర్మించటానికి ప్రయత్నంచేస్తూ, వాటికి మనం అనుకొన్నవిధంగా డబ్బు ఖర్చుపెట్టలేకుండాఉంటూ, అనుకొన్నవైమ్‌కు నీరు వాటిమండి అందించలేకుండా ఉన్న ఈ పరిస్థితిలో గోదావరినుండి కృష్ణకు ఒకకాలవ త్రవ్వమని— ఆ బాధ్యతను మన పైన మోపవలసిన అవసరం ఏమివచ్చింది? అసలు గోదావరిలో నీరు ఉన్నదో లేదో తేల్చుకొనే పరిస్థితిలో లేమని వారే చెబుతున్నారు. పదేళ్ళు మనం పరిశీలిస్తే తప్ప, కృష్ణలో గోదావరిలో ఎంత నీరు మిగులుతుందో చెప్పటం కష్టమంటున్నారు. ఇది గుల్జా కమీషన్ వారు ఒకమేరకు అంగీకరించారని వింటున్నాము. అది అంగీకరిస్తూనే, మన కన్నీళ్లు తుడిచేవిధానాన్ని చూపించి మనలను అన్యాయం చేయటానికి తలపెట్టవలసిన అవసరం ఆయనకు ఏమివచ్చిందని అడుగుతున్నాను. అసలు కేంద్రప్రభుత్వం ఈ గుల్జా కమీషన్ వేసేముందు— ఈ గుల్జా అనే మనిషి ఎక్స్‌పర్ట్ అవునా, కాదా?

ఆయనకు ఈ చుట్టుప్రక్కల రాష్ట్రాలతో వ్యక్తిగతమైన సంబంధాలు ఏమైనావున్నవా, లేదా, ఆయన పక్షపాతరహితంగా వ్యవహరిస్తారా, లేదా; అన్నది పరిశీలించి కేంద్ర ప్రభుత్వం వేసిందా అని ఆడగదలచుకొన్నాను. అసలు ఈ నదీజలాల పంపిణి విషయంలో మనం గుల్షాతీగారిని అనవలసిన పనేమున్నదని కొందరంటున్నారు. ఇండస్ట్రీస్ విషయంలో, నదీజలాల విషయంలో– మన స్టేటుకు సంబంధించిన ఏ సమస్యలో అయినా కేంద్రప్రభుత్వమే పక్షపాతంగా వ్యవహరిస్తున్నప్పుడు– ఆ కేంద్ర ప్రభుత్వంయొక్క ఆసరాతోవచ్చిన గుల్షాతీగారు పక్షపాతం చూపించటంలో ఏమీ అన్యాయంలేదని కొంతమంది అంటున్నారు. వెనకబడిన తెలంగాణాప్రాంతం, ఆంధ్ర ప్రాంతాన్ని ఎండగట్టటానికి ఈ గుల్షాతీ చేస్తున్న ప్రయత్నాన్ని మనం ఎదుర్కొవలసిఉంటుంది. పాతప్రాజెక్టులు, కొత్త ప్రాజెక్టులు అని విడివిడిగా తీసుకువస్తున్నారు. పోచంపాడు ప్రాజెక్ట పాతదికాదని అనగలిగిన అధికారం సత్తా ఎవరికిఉంది?

హైదరాబాద్ గవర్నమెంట్ ఉన్నప్పుడు గోదావరినార్తు కెనాల్ ప్రాజెక్టఅనే పేరుతో ఒకస్కీము వేయటం, దానిలో ఒకభాగంగా ఉన్న కడం ప్రాజెక్టు తీసుకొని నిర్మించటం జరిగింది. గోదావరి నార్తుకెనాల్ ప్రాజెక్టులో ఒకభాగంగానే కడం ప్రాజెక్టు, పోచంపాడు ప్రాజెక్టు ఉన్నది. తెలంగాణా వెనకబడినతనాన్ని దూరం చేయటానికి ఆనాటి హైదరాబాద్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకు ప్లాను తయారుచేసింది. ఆనాడు ఆ ప్లానుకు వాటర్‌పవర్ కమీషన్ ప్లానింగ్ కమీషన్ ఒప్పుకోనట్లయితే, ఈ కడం ప్రాజెక్టు అమలులోకి వచ్చిఉండేదికాదు. ఆనాడు ప్లానింగ్ కమీషన్ ఒప్పుదలతో రాష్ట్రప్రభుత్వం కడం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించిందంటే మొత్తం గోదావరి నార్తుకెనాల్ స్కీమును ఆనాటి గవర్నమెంటు అంగీకరించిందన్నమాట. ఈరకంగా ఒకసారి అంగీకరించటం, మళ్ళీ దానిని తిరగదోడటం అన్నది మన కేంద్ర ప్రభుత్వానికి సాధారణంగా అలవాటైపోయింది. ఇప్పుడు దాదాపు ఐదు జిల్లాలలో 18 లక్షల ఎకరాలకు నీరు అందించగలుగుతూ, దాంతోపాటు కొంత పవర్‌నుకూడ ఉత్పత్తిచేయగలిగిన కడం ప్రాజెక్టును వెనక్కు నెట్టటానికి ప్రయత్నం చేయటం ఏమాత్రం సహించరాని విషయమని మనవిచేస్తున్నాను. అది తెలంగాణా ప్రజానీకానికి ఘోరమైన అపచారం చేయటమవుతుంది. అది తెలంగాణా ప్రజానీకం సహించరని నేను మనవిచేయదలచుకొన్నాను. రాయలసీమ అభివృద్ధికి తుంగభద్ర ప్రాజెక్టు కెనాల్స్ తప్ప, వేరే ప్రాజెక్టున్ అక్కడ నిర్మించగలిగిన అవకాశాలులేవు. రాయలసీమలో శాశ్వతంగా వస్తున్న కరువు దూరం చేయాలంటే– అక్కడ ఎక్కువగా ఎలక్ట్రిసిటీ సప్లయి చేయవలసిన అవసరం ఉంది. పోచంపాడు లేకుంటే, upper sileru లేకుంటే, కడం ప్రాజెక్టు లేకుంటే మనదేశానికి

అవసరమైన electricityని అందించడంగాని, అవసరమైన ఇతర industriesను పెంచడంగాని జరిగేవిషయంకాదు. ఎట్లాఅయితే వాళ్ళు పర్మిషన్‌కొరకు ఎదురుచూడకుండా కొయినాను take up చేసి పూర్తిచేసుకున్నారో అట్లాగే నాగార్జునసాగర్‌లో ఒకభాగంగా ఉంటున్న శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులను వెంటనే take up చేసి ఆ పనిని పూర్తిచేయడంకొరకు మనప్రభుత్వం ధైర్యంతో ముందుకు పోవలసిన అవసరం ఉన్నది. కేంద్రప్రభుత్వంయొక్క planning commission యొక్క permission కొరకు ఎదురుచూస్తూకూర్చుంటే మనకు ఎప్పుడూ జరిగేది తిరుత్తువరం మాత్రమేనని అర్థంఅవుతున్నది. అందుచేత దీనివిషయంలో మనం ఎదురు చూడవలసిన అవసరంలేదు అని నేను ప్రత్యేకంగా మనవిచేయదలచుకున్నాను. ఈ రకంగానే కేంద్రప్రభుత్వం సంచరించినట్లయితే మనం అందరము కలిసి ఏదో ఆలోచించవలసిన అవసరంఉన్నది. ఇది తెలంగాణా ప్రజానీకాన్ని ఆంధ్రప్రజానీకాన్ని పూర్తిగా దెబ్బకొట్టే సమస్యగా ఉన్నది. దీనిని ప్రజలే చేతిలోకి తీసుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. ఈ సమస్యను పరిష్కరించుకోవలసిన పరిస్థితి ఉంటుందనేది కేంద్రప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉన్నదని నేను మనవిచేయదలచుకున్నాను. అనేకసందర్భాలలో కేంద్రప్రభుత్వం, ఆంధ్రప్రజానీకానికి అన్యాయం తలపెట్టడం ప్రజలు తమ హక్కులను సాధించుకోవడం కొరకు నడిపీధులలోకి వచ్చి సాధించుకోవడం అనేది ఆంధ్ర రాష్ట్ర సాధన సందర్భంలోను నాగార్జున సాగర్ సాధన సందర్భంలోను heavy electricals సందర్భంలోను స్పష్టంగా బోధపడ్డది. ఇట్లా ఆంధ్ర ప్రజానీకంతో రగడ కొనుక్కోవడం న్యాయం కాదు అని, తాను, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నానని అన్ని states ను సమాన దృష్టితో చూస్తున్నానని బుజువు చేసుకోవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉన్నదని, ఒక వేళ అవసరమయితే, కేంద్ర ప్రభుత్వం తన నిజాయితీని బుజువు చేసుకోడానికి సిద్ధపడినట్లయితే మన రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో చాల శ్రద్ధ తీసుకోవలసి ఉంటుందని నేను మనవి చేయదలచుకున్నాను కొంతమంది కాంగ్రెసు మిత్రులు చెపుతున్నారు. ఒకరు రాజీనామాలు యిద్దాము అన్నారు. ఒకరు దీని విషయంలో ఉద్యమము ప్రారంభిద్దాము అన్నాను. ఇవన్నీ పిల్లగాళ్ళ ఆలోచనలు పిల్లగాళ్ళ చేష్టలు అనిపించుకుంటాయి. మొత్తం పెద్దలుగారికి వదలి పెడదాము అంటున్నారు. పెద్దలుగారు అంత తెలివితక్కువవారు కారు. వారికి అన్ని విషయాలు తెలుసు. ఈ సమస్యను పరిష్కరించడమే వారి ఉద్దేశ్యం అయినట్లయితే, ఎప్పుడైతే 1951 agreement కు విరుద్ధంగా మహారాష్ట్ర మైసూర్ రాష్ట్రాలు ఈ సమస్యను తీసుకవచ్చి వాయో, ఆ నాడే మూడు రాష్ట్రాలకు సంబంధించిన పెద్దలను పిలిచి సమస్యను పరిష్కారం చేస్తే వద్దనే వారు ఎవరూ లేరు.

ఇది కావాలని మనకు వ్యతిరేకంగా ఒక నాటకం అక్కడ చేయబడుతున్నదని ఈ మోసానికి ఆంధ్ర ప్రజలు ఎప్పుడూ గురి కారు అని, తమ హక్కులను సాధించుకోవడంలో ఆంధ్ర ప్రజలు సిద్ధహస్తులని మరచి పోవద్దుఅని నేను కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. ఇక మన P. W D యొక్క activitiesను కూడ కొంత పరిశీలించ వలసిన అవసరం ఉన్నది. పోచంపాడు ప్రాజెక్టు విషయం నేను ప్రత్యేకంగా చెప్పదలచుకున్నాను. అది 15 కోట్ల రూపాయల ప్రాజెక్టు. Third plan లో 4 కోట్లు రూపాయలు మాత్రమే పెట్టారు. ఇంతకొద్దిగా ఎందుకు పెట్టవలసి వచ్చింది అనేదానిని గురించి అనేక సందర్భాలలో వారు చెప్పారు. దానికి ఏ మాత్రం justification లేక పోయినప్పటికీ, వారు చెప్పినది ఆలాఉంచి, 4 కోట్ల రూపాయలలో నుంచి కూడ దానికి కేటాయించవలసి వచ్చినప్పుడు, ఏట్లా అయితే సవతితల్లి దృష్టి కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్రం ఎడల ఉన్నదో, అట్లాగే ఈ ప్రాజెక్టు అనే వరకు మన ప్రభుత్వం ఆశ్రద్ధ చూపిస్తున్నదని మనవి చేయక తప్పదు. మంత్రిగారు వారి ఉపన్యాసంలో "The Andhra Pradesh Regional Committee has been approached for providing funds to the extent of Rs. 50 lakhs for expenditure on the project during 1963—64." అన్నారు. వారు ఈ సంవత్సరం కేటాయించిన amount 15 లక్షల రూపాయలు. ఎందుకు 15 లక్షలు కేటాయించవలసి వచ్చినది? Budget session యింకా పూర్తికాలేదు. 50 లక్షల కొరకు regional committee దగ్గరకు పోవలసిన అవసరం ఏమి వచ్చిందో మాకు అర్థం కాని విషయం. దీని విషయం వచ్చినప్పుడు డబ్బు లేదు అని ఒక మాట అంటున్నారు. మేము ఎక్కువ మొదలు పెడితే, కేంద్ర ప్రభుత్వం ఏమి అంటుందోనని మేము పెట్టలేదు. దానిని ముందుకు తీసుకు పోవడం కొరకు ఆలోచిస్తున్నాము. దానికి planning commission యొక్క O.K. రాలేదు కాబట్టి మేము అవిధంగా పెట్టవలసి వచ్చినది అంటున్నారు. Planing commission యొక్క O.K. కొరకు ఏ ప్రాజెక్టుకు చూచినప్పటికీ అవి పూర్తి అయ్యేవికావు. మన దేశాన్ని యిట్లా ఎండకట్టడం ద్వారా వారు యితర రాష్ట్రాలను సస్యశ్యామలం చేయడం కొరకు యితర రాష్ట్రాలకు లాభం చేయడం కొరకు ప్రయత్నం చేస్తున్నారు అనేది ఈ నాటికైన స్పష్టంగా అర్థం చేసుకోవలసిన విషయం. తెలంగాణా ప్రాంతంలో ఉన్నది ఒక్క ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టుకు ఈ సంవత్సరం మేము పెట్టగలిగింది 65 లక్షలే అంటున్నారు. ఆ 65 లక్షలైనా దీనిలో పెట్టక పోవడానికి గల కారణం నాకు కనబడటం లేదు. ఈ విషయంలో ప్రభుత్వం తిరిగి ఆలోచించవలెనని కోరుతున్నాను. ఇప్పుడు budgetలో ఆదాయం తెలంగాణాది వేరుగాను, ఆంధ్రది వేరుగాను చూపిస్తున్నారు.

దానిని చూసినట్లయితే ఈ సంవత్సరం రాబోయే సంవత్సరం ఆదాయం తెలంగాణాలో రు.45,29,00,000 యలు ఉంటుంది. ఖర్చు రు.40,88,00,000లే ఉన్నది. అంటే ఒక రకంగా 4½ కోట్లు మిగులుతుంది. ఆ మిగులు భాగంలో నుంచి, దీనిని నిర్మించడానికి అవసరమైన 50 లక్షలు తీసుకొని ఖర్చు పెడితే బాగా ఉంటుంది. కాని అట్లా కాకుండా regional committee ని, plan కు అవతల ఉన్న Works కొరకు development కొరకు వెనుకబడ్డ ప్రాంతాలలో లేవని తొలగించడం కొరకు ఏవైతే ప్రయత్నాలు జరుగుతున్నాయో, ఆ ప్రయత్నాన్ని అరికట్టే పద్ధతిలో దీనికి 50 లక్షలు యివ్వమని అడగడం న్యాయం కాదు. తెలంగాణా ప్రాంతంలో అదనపు ఆదాయం రు 4,41,00,000యలు ఉన్నచో దానిని అటు divert చేయడం ద్వారా పోచంపాడు ప్రాజెక్టు పని ఏ మాత్రం కుంటుపడకుండా చూడమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రీజినల్ కమిటిని అడిగాము, వారు యివ్వలేదు కాబట్టి పని ఆగిపోయింది అనే argument భవిష్యత్‌లో రాకుండా చూడవలెనని నేను Minister గారిని ప్రార్థిస్తున్నాను. ఇతర projects విషయం వచ్చినప్పుడు కూడ, అన్నిటికి planing commission యొక్క sanction రాలేదు, planning commission యొక్క final sanction కొరకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకోవడం జరిగింది. గత సంవత్సరం లోను ఆపై సంవత్సరాలలోను physical targets ఏ మేరకు సాధించగలిగినామో, ఎంత అదనపు భూమికి నీరు యివ్వగలిగినామో వారి report లో ఎక్కడా లేదు. Administative report లో కూడ యివ్వబడలేదు. ఇకముందు ఈ reports యింకా వివరంగా యివ్వడానికి వాటి ప్రయత్నం చేయవలెను. అట్లా లేనప్పుడు కొన్ని యిబ్బందులకు సభ్యులు గురి కావలసి వస్తున్నది. ఈ విషయాలు చెప్పవలసివచ్చినప్పుడు నేను irrigation secretariat కు వెళ్లినాను. మాకు ఏమైన information యివ్వగలుగుతారా అంటే యివ్వలేము అన్నారు. Irrigation Secretariat యివ్వలేదు. P.W.D ని అడిగాము యివ్వలేదు: Revenue board లో పిలులేదు అన్నారు. అట్లాంటప్పుడు మేము ఎక్కడ నుంచి పంపాదించవలెను. కనీసం మినిస్టరుగారు అయినా మధ్యలో తెలుపకుండా వ్యవహారం చేయడం న్యాయం కాదు అని అనుకుంటున్నాను. Power విషయం వచ్చినప్పుడు మనది industrial గా వెనుకబడ్డ ప్రాంతం. Indesries కావాలి అంటే power కావాలి. Power కు అవసరమైన ఏర్పాట్లు చేసుకోకుండా industries రావడం అంటే సాధ్యమయ్యే విషయంకాదని మనవి స్పష్టంగా తెలుపు, ఏ industriesను approachd అయినప్పటికి వారు 'మీదగ్గర power లేదు మేము మీకడ industiies పెట్టడం ఎట్లా అని ఎవరితోనో అన్నారు అని అవసరమైన powerను మేముయిస్తామని, అన్నామని Chief Minister గారు చెప్పారు

Power యివ్వడం కొరకు ఏమి ప్రయత్నాలు జరుగుతున్నాయి ? Power project ను సాధించడం కొరకు ఏమి ప్రయత్నాలు జరుగుతున్నాయో మాకు తెలియజేయండా పోతున్నది. ఈ power projects అన్నిటికి that scheme is yet to be cleared by the commission అని చెపుతున్నారు. ఏ ప్రాజెక్టుకు అయినను yet to be cleared అనే చెపుతున్నారు. ఇది సరైనవిధానంకాదు. మనం industrie develop చేసుకోవాలి అన్నప్పటికి agricultureను develop చేసుకోవాలి అన్నప్పటికి సరైన పద్ధతులలో దానిని సాధించవలసిన అవసరం ఉన్నది Power porduction పెంచుకోవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. The activities of the Andhra Pradesh State electricity Board అనేది కూడ దీనిలో చేర్చియిచ్చారు. దానిలో 22 వ పేరాలో చూపినట్లయితే "The salient feature of the scheme is that where the prospective consumer or consumers offer loan contributions voluntarily to meet the full cost of an extension scheme that scheme shall be taken up, out of turn, on priority subject to other normal rules being observed." అని ఉన్నది.

మూడవవంతు పెట్టుకొనే వాళ్ళకొద్దిగా priority యిస్తామని చెప్పారు. జిల్లా పరిషత్‌లలో పంచాయతీ సమితులలో School buildings గాని, roads గాని ఏదైన పని యివ్వవలసి వచ్చినప్పుడు contribution ఎవరు యివ్వగలుగుతారో అక్కడనే పనులు జరుగుతూ ఉన్నాయనే వాదం దేశంలో వస్తున్నది. అది యదార్థమునుకూడ. Power సంబంధించికూడ అదే విధానాన్ని అనుసరించినట్లయితే భవిష్యత్తులో backward ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి అది ఏమాత్రం ఉపయోగపడదు. Power supplyకి contribution పద్ధతి పెట్టడం ఏమాత్రం న్యాయం కాదు. ఈ రకంగా backward area ను మరింత backward area గా అట్టి పెట్టడానికి, ఎక్కడైతే డబ్బులుయిచ్చి తమ అవసరాలను పూర్తి చేసుకోగలిగిన ప్రాంతాలు, వ్యక్తులు ఉంటారో వాళ్ళకు మాత్రమే తోడ్పడే విధానాన్ని ఈ electricity board తీసుకోవడం న్యాయం కాదని ఆ విధానాన్ని అరికట్టే పద్ధతిలో ప్రభుత్వం electircity boardకు ఆదేశించవలెనని నేను కోరుతున్నాను.

రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కొరకు డబ్బు కేటాయించుకుంటున్నప్పటికి సమయంలో పనులను సాధించుకోక పోవడం జరుగుతున్నది. తీసుకపోవలయునను వే

తీరా సమయం వచ్చేప్పటికి తీసుకొనడంలేదు. వారు నిర్ణయించే స్కీము ఒకటి తీసుకవేవి మరొకటిగావుంటున్నాయి. అంతేగాక. ఎలక్ట్రిసిటీబోర్డుకు ఎవరినో ఒక ఎక్సు యం. ఎల్. ఎ. గారిని చైర్మన్‌గా నియమించినట్లుగా తెలుస్తున్నది. అది నిజమో, అబద్ధమో తెలియదుగాని, నిజమేగనుక అయినట్లయితే అది సరియైన విధానంకాదని, ఇటువంటి సంస్థలలోకి రాజకీయాలు ప్రవేశపెట్టడం ఈ సంస్థను పాడుచేయటమే అవుతుంది తప్ప మెరుగుపరచడంకాదని మనవిచేస్తున్నాను. కనుక అటువంటి ప్రయత్నాలు చేయవద్దని మరొకసారి మీద్వారా వారికి తెలియజేస్తున్నాను. ఈ పనులను సాధించే విషయాలకు సంబంధించి ఇదివరకు శ్రీఅల్లూరి సత్యనారాయణరాజుగారు ఇలా అన్నారు. ఆంధ్రప్రాంతములో సాగుక్రింద ఉన్న భూమి సగటున, తలసరి 25 సెంట్లు ఉన్నది. తెలంగాణాలో 16 సెంట్లుఉన్నది మొత్తం కలిపి రాష్ట్రం మొత్తంమీదచూస్తే 22 సెంట్లు తలసరి అవుతుంది. సగటున 50 సెంట్లు, లేక అరఎకరం సాధించడం తమ లక్ష్యంగా చెబుతున్నారు. ఇది దాదాపు 40 సంవత్సరాలలో పడుతుందేమో అన్నారు. అంటే తలకు 50 సెంట్లు మాగాణి భూమిని సాధించడానికి దాదాపు 40 ఏళ్లు కావాలని చెబుతుంటే ఆచరణలో ఇంకా అనేక దశాబ్దాలు పడుతుందేమోనన్నే అనుమానం నాకు ఉన్నది. ప్రాజెక్టులక్రింద నీళ్ళు ఉండకపోవడంవలన ఉత్పత్తి ఎంతో దెబ్బతింటున్నది. కాల్వలకు, చెరువు మరమ్మతులు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంవలన ఈవిధంగా జరుగుతున్నది. ఈ విషయాలన్నింటిని దృష్టిలోవుంచుకొని ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణాలను కొనసాగించవలసివున్నది. ఒకప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టినప్పుడు, దానిక్రిందవుండే కాల్వలు, సక్రమంగా వున్నదీలేనిదీ, మరమ్మతులు సకాలంలో జరుగుతున్నదీ లేనిదీ, వాటివలన పొందవలసిన ఉపయోగం వస్తున్నదేమో చూడడం అతిముఖ్యం. ఈ పద్ధతిని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించవలసిందిగా మరొకసారి ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంక థర్మల్ స్టేషన్సులో పర్కొర్సును రిట్రెంచ్ చేసేవిధానాన్ని గురించి ప్రభుత్వదృష్టికి తీసుకవస్తాను. థర్మల్ స్టేషన్సు పనిచేయవలసినన్ని గంటలు పని చేయకుండా విజయవాడ, నెల్లూరు, మొదలైనచోట్ల 250 ముందికిపైగా వర్కొర్సును రిట్రెంచ్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లుగా తెలుస్తున్నది. ఇటువంటి రిట్రెంచ్‌మెంట్సు జరగకుండా చూడాలని, థర్మల్ స్టేషన్సు ఎక్కువ గంటలు పని చేసి మనకున్న పవర్ లోటును తీర్చడానికి ప్రయత్నించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విధమైన రిట్రెంచ్‌మెంట్సు జరిపి ఇంకా పవర్‌లోటును పెంచడం ఎంతమాత్రం సమంజసమైన విషయంకాదు. తుంగభద్ర ప్రాజెక్టుగాని, ఇతర ప్రాజె

క్టలనుండి మనం ప్రస్తుతం పొందుతున్న పవర్ మన అవసరాలకు ఎంతమాత్రం చాలదని తెలిసికూడా ఎందుకు ఈవిధంగా చేస్తున్నారో నాకు అర్థంకావడంలేదు. ఈ విషయాలు ప్రభుత్వం ఇచ్చిన లెక్కలద్వారాకూడా మనకు తెలుస్తాయి. మనం ఇంకా మన రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయవలయుననుకుంటున్నాం, బావులకు పవర్ సప్లయి చేసి అధికోత్పత్తి సాధించవలయుననుకుంటున్నాం. ఈ విధంగా ఒక ప్రక్కన అనుకుంటూ మరొక ప్రక్కన ఈ చర్యలు తీసుకోవడం ఏవిధంగా సమంజసమో తెలియడంలేదు. గత జులై నెలలో పిచ్చయ్యగారు కాల్ అటెన్షన్ మోషన్ క్రింద మంత్రిగారు సమాధానంఇస్తూ నెల్లిపాక చెరువు మరమ్మతులు ప్రారంభిస్తామన్నారు. కాని ఆపనిని అక్కడ నిలిపివేస్తున్నట్లు తెలియవస్తున్నది. ఎందుకీవిధంగా అసెంబ్లీ వేదికపై వాగ్దానాలు ఇచ్చి తిరిగి మరొకవిధంగా వ్యవహరిస్తారో అర్థం కావడంలేదు. వారు ఇచ్చే వాగ్దానాలకు వెనక్కుపోయే గతి పట్టకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. అలాగే, మా ప్రాంతంలో చేతంపూడి ప్రాజెక్టు ఉన్నది. దీనిని మూడవ ప్రణాళికలో చేర్చారు. మొదటి మూడు సంవత్సరాలలోనే పూర్తిచేస్తామన్నారు. కాని ఇంతవరకు దానికి శాంక్షన్ రాలేదు. చీఫ్ ఇంజినీయర్ గారి ఆఫీసులోనే సంవత్సరాలుగా అది పెండింగుగా ఉంటున్నది. ఇటువంటి ప్రణాళికలో చేర్చిన స్కీములైనా వెంటనే టెక్నికల్ శాంక్షన్ ఇచ్చి త్వరగా పూర్తిచేయవలసిందిగా కోరుతున్నాను. ఇటువంటి ఇంకా అనేక ప్రాజెక్టులున్నాయి. శాంక్షన్ కాలేదనో, సర్వ్వవ్యవహారాలు పూర్తికాలేదనో, చీఫ్ ఇంజనీయరుగారు రిక మెండేషన్సు కొరకు పెండింగులో ఉన్నవనో ఈరకంగా వాయిదా వేస్తూపోతున్నారు. వీటివలన మన అభివృద్ధి ఎంతో కుంటుపడుతున్నదనే విషయం మరచిపోకూడదు. వెంటనే వాటి నిర్మాణం పూర్తిఅయ్యేట్లు చూడవలసిందిగా కోరుతున్నాను.

గుల్హాతీకమిషన్ రిపోర్టు వ్యవహారమై ఏమాత్రం ఏమరుపాటు వహించకుండా ప్రభుత్వం పనిచేయాలి. దీనిని వెనక్కి నెట్టినట్లయితే ఆంధ్రప్రదేశానికి ఎంతో అన్యాయం చేసినవారవుతారని, మైసూరు, మహారాష్ట్రాలకు లాభం చేకూర్చిన వారవుతారని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో ఆంధ్రప్రదేశానికి ఏవిధమైననష్టం జరుగకుండా చూడవలసిందిగా మరొకసారి ఇరిగేషన్ మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారినీ ప్రధానంగా కోరుతూ ఇంతటితో ముగిస్తున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : తిరిగి రేపు ఉదయం 8-30 గంటలకు సమావేశమవుదాము.

(The House then adjourned to meet again at 8-30 a.m. tomorrow the 14th March, 1963.)